RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న"తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 5 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, ఏప్రిల్, 18, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## దుబాయి హతుల వారసులకు
# ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

### జపాన్ పర్యటన నుంచి స్పందించిన సీఎం

### మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించాలని అధికారులను ఆదేశించిన సీఎం



**హైదరాబాద్,ఏప్రిల్,17,తెలంగాణ పత్రిక:** ఇటీవల దుబాయిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ యువకుల కుటుంబ సభ్యులకు ఔట్ సోర్సింగ్ లో ఉద్యోగాలు ఇవ్వాలని జపాన్ పర్యటన నుంచి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి ఒక ప్రకట నలో తెలిపారు. నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్ తో పాటు, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేట కు చెందిన స్వర్గం శ్రీనివాస్‌లు దుబాయిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. దుబాయి నుంచి మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించడానికి చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దుబాయి లోని భారత రాయబార కార్యాలయానికి, ఢిల్లీ లోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖలు రాశారు.

## చారిత్రక కట్టడాలకు నష్టం
# వాటిల్లకుండా చూడాలి



- పురావస్తు శాఖ గుర్తించిన కట్టడాల వద్ద పనులు చేపట్టకూడదు: హైకోర్టు
- పాతబస్తీ మెట్రో పనులపై హైకోర్టు కీలక సూచనలు
- తదుపరి విచారణ ఈ నెల 22వ తేదీకి వాయిదా..

**హైదరాబాద్,ఏప్రిల్,17,తెలంగాణ పత్రిక:** పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణం కారణంగా చారిత్రక కట్టడాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని తెలంగాణ హైకోర్టు సూచించింది. ఈ ప్రాంతంలో మెట్రో నిర్మాణ పనులకు సంబంధించి యాక్ట్ ఫర్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ చేపట్టింది. మెట్రో నిర్మాణం వల్ల చారిత్రక కట్టడాలు దెబ్బతింటున్నాయని ఆ ఫౌండేషన్ పిటిషన్‌లో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ (ఏఏజీ) వాదనలు వినిపించారు. పురావస్తు శాఖ గుర్తించిన చారిత్రక కట్టడాలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటున్నామని కోర్టుకు తెలియజేశారు. చారిత్రక కట్టడాలను కూల్చివేయడం లేదని స్పష్టం చేశారు. నష్టపరిహారం చెల్లించిన తర్వాతే స్థలాలను సేకరించి నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. కౌంటర్ దాఖలు చేయడానికి ప్రభుత్వానికి సమయం కావాలని ఏఏజీ కోరారు. మెట్రో నిర్మాణ పనుల్లో భాగంగా చారిత్రక కట్టడాలకు ఎటువంటి నష్టం వాటిల్లకూడదని హైకోర్టు స్పష్టం చేసింది. పురావస్తు శాఖగుర్తించిన కట్టడాల వద్ద పనులు చేపట్టరాదని ఆదేశించింది. ఈ నెల 22వ తేదీలోగా కౌంటర్ దాఖలు చేయా లని ఆదేశిస్తూ, తదుపరి విచారణను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది.



### వక్ఫ్ చట్టం-2025ను సవాల్ చేస్తూ..
# 72 పిటిషన్లు...
### సుప్రీంకోర్టులో విచారణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్,17:** వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో 72 పిటిషన్లు దాఖలయ్యాయి. వక్ఫ్ బిల్లుపై సమాధానం చెప్పేందుకు కేంద్రం వారం రోజుల గడువు కోరడంతో న్యాయస్థానం అంగీకరించింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటిఫై చేయబోమని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

### ఆ వీడియోలను చూసి మోదీ...
# పొరబడ్డారు

### ఏఐ ఫేక్ వీడియోలు అని తెలిశాక కిషన్ రెడ్డి తొలగించారని వెల్లడి

### 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన లేదన్న టీపీసీసీ చీఫ్

### సుప్రీంకోర్టు వ్యాఖ్యలను కేటీఆర్ తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శ...



**హైదరాబాద్,ఏప్రిల్,17, తెలంగాణ పత్రిక:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవ హారంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) ఫేక్ వీడియోల ను చూసి ప్ర ధానమ ంత్రి నరేంద్ర మోదీ పొరపాటుపడ్డారని టీపీసీసీ అధ్య క్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. అవి నకిలీ వీడియోల ని వెల్లడైన తర్వాత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 'ఎక్స్'లో ఉంచిన వీడియోలను తొలగించారని తెలిపారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటీకరణ చేసే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేటీకరణ అవుతాయని భావించిన భూ ములను కాంగ్రెస్ ప్రభుత్వం పరిరక్షించిం దని అన్నారు. కంచ గచ్చిబౌలి భూ ముల విషయంలో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ తప్పు దోవ పట్టిస్తు న్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరా బాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయిం చిందని ఆరోపించారు. కేటీఆర్ తన అనుచరుల కు వేలాది ఎకరా లు కట్టబెట్టారని విమర్శించారు. ఎకరం రూ. 100 కోట్లు పలికే భూములను కూడా రూ. 30 లక్షలకే విక్ర యించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### హైదరాబాద్‌లో..
# ఘోరం....
### ఇద్దరు పిల్లల్ని నరికి చంపిన తల్లి..!



**హైదరాబాద్,ఏప్రిల్,17,తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ నగరంలోని జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలోని గాజులరామారంలో దారుణం జరిగింది. ఓ కసాయి తల్లి తన ఇద్దరు కొడుకులను వేట కొడవలి తో నరికి చంపింది. అనంతరం ఆమె భవనం పైనుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. హత్యకు గురైన పిల్లల వయసు 7,5ఏళ్లు ఉంటాయని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ముగ్గురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.


# 2029 తర్వాత మోదీ జైల్లోనే

- 'ఏయ్ మోదీ' అంటూ అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు
- బ్రిటిష్ వాళ్లకే భయపడని పార్టీ కాంగ్రెస్ అన్న అద్దంకి దయాకర్
- మోదీ, అమిత్ షా కేడీలు అంటూ ధ్వజం
- దేశంకోసం ప్రాణాలుఅర్పించిన కుటుంబం మీద కక్ష కట్టారు: అద్దంకి



**హైదరాబాద్,ఏప్రిల్,17,తెలంగాణ పత్రిక:** 2029తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జై లులోనే ఉంటారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నరేంద్ర మోదీ పదవీకాలం 2029 వరకేనని అన్నారు. ఆ తర్వాత ఆయనను తరిమికొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కోలేక కేంద్ర ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు పెడుతోందని దయాకర్ ఆరోపించారు. "ఏయ్ మోదీ,బీజేపీ మోదీ, బ్రిటిష్ వారికే భయపడని కాంగ్రెస్ ఇది. బీజేపీకి భయపడుతుందని ఎలా అనుకుంటున్నారు? మోదీ,అమిత్ షా కేడీలు. దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం మీద వీరు కక్ష కట్టారు" అని తీవ్రంగా విమర్శించారు. స్వతంత్ర్య సంగ్రామంలో బీజేపీ పాత్ర ఎక్కడ ఉందో చెప్పాలని నిలదీశారు. సెంటు భూమి, ఇల్లు కూడా లేని గాంధీ కుటుంబం మీద కేసులు పెట్టి బెదిరించాలని చూస్తున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక మోదీపై కేసు పెట్టి జైలుకు పంపలేమా? అని ప్రశ్నించారు. దొంగతనం చేసి రాహుల్ గాంధీ, సోనియా గాంధీపై కేసులు పెడతారా అని ధ్వజమెత్తారు. మోదీ వంటి నాయకుడిని ఆరెస్సెస్ దేశానికి ఇచ్చిందని విమర్శించారు. ఆరెస్సెస్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రేమను పంచుతుంటే, మోదీ ద్వేషం పంచుతున్నారని వ్యాఖ్యానించారు.

### గ్రూప్-1 నియామకాలపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు



*గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు*

ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దు: హైకోర్టు

సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను కొనసాగించవచ్చు

**హైదరాబాద్,ఏప్రిల్,17,తెలంగాణ పత్రిక:** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్-1నియామక ప్రక్రియపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రూప్-1 నియామక ప్రక్రియపై విచారణ పూర్తయ్యే వరకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను ఇవ్వవద్దని ఆదేశించింది. అయితే వారి సర్టిఫికెట్‌వెరిఫికేషన్ ప్రక్రియను మాత్రంకొనసాగించవచ్చని స్పష్టం చేసింది. గ్రూప్-1ఫలితాలు రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. రెండు సెంటర్లలోనే 74 మందికి ర్యాంకులు వచ్చాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. గ్రూప్-1 ఫలితాల్లో అవకతవకలు జరిగాయనడానికి ఇదే నిదర్శనమని అన్నారు.

### రూ.98,000 దాటిన బంగారం ధర

**హైదరాబాద్,ఏప్రిల్,17,తెలంగాణ పత్రిక:** బంగారం ధర సరికొత్త గరిష్ఠ స్థాయికి చేరుకుంది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.98 వేలు దాటింది. ఢిల్లీలో ఒక్కరోజులోనే రూ. 1,650 పెరిగి రూ.98,100 ను తాకింది. సాయంత్రం 4.30 గంటలకు హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి రూ.97,700 కు చేరుకుంది.

# ఇతర అధికారులు జాగ్రత్తగా ఉండాలి

- రేవంత్‌కు ప్రైవేట్ సైన్యంలా పోలీసులు
- ఊచలు లెక్కించాల్సి వస్తుంది: కేటీఆర్
- కొందరు పోలీసు అధికారులు ఇష్టానుసారం కేసులు పెడుతున్నారని మండిపాటు



**హైదరాబాద్,ఏప్రిల్,17,తెలంగాణ పత్రిక:** సీఎం రేవంత్ రెడ్డిపై బీఆ రఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించా రు. ముఖ్యమంత్రి కారణంగా చీఫ్ సెక్రటరీ, ఇతర అధికారులు బలవుతున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఐఏఎస్, అటవీశాఖ అధికారుల వంతు అయిపోయిం దని ఇతర అధికారులు కూడా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డికి సైన్యంలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఇష్టానుసారం కేసులు పెడుతున్నారని... అలాంటి అధికారులపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డికి ప్రైవేటు సైన్యంలా పని చేస్తున్న పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తుందని హెచ్చరించారు.

### ఇక్రిశాట్‌లో..
# చిక్కిన చిరుత



**సంగారెడ్డి,ఏప్రిల్,17,తెలంగాణ పత్రిక:** పటాన్ చేరు లోని ఇక్రిశాట్‌లో చిరుత చిక్కింది. చిరుత సంచారంతో ఇక్రిశాట్ కార్మికులు రెండు రోజులుగా భయంతో వుండిపోయారు. ఆటవీ శాఖ అధికారులు బోన్‌లు, సీసీ కెమెరాలు బిగించారు. చిరుత కోసం ఏర్పాటు చేసిన బోన్ ల వద్ద రెండు మేకలను ఏర్పాటు చేసారు. వాటిని వేటాడానికి వచ్చిన చిరుత బోనులో చిక్కింది. చిరుతను జూ పార్క్ కు తరలించారు.

### ప్రెస్ అకాడమీ చైర్మన్ చేతుల్లో
# తెలంగాణ పత్రిక...



రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఏప్రిల్17(తెలంగాణ పత్రిక) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇటీవల ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు సీనియర్ జర్నలిస్ట్ నాయకులు పర్యటించారు. ఈ క్రమంలో సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ పత్రిక ను ప్రత్యేకంగా ప్రెస్ క్లబ్ అకాడమీ చైర్మన్ పరిశీలించిన దృశ్యాలు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు తెలంగాణ పత్రిక ప్రత్యేకంగా పరిశీలిస్తూ కెమెరాకు చిక్కారు.

### కాంగ్రెస్ నేతల
# భాష దారుణం

### బండి సంజయ్ మండిపాటు

రాహుల్ గాంధీ రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదివారని ఆరోపణ

రాహుల్ గాంధీ, కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్



**హైదరాబాద్,ఏప్రిల్,17,తెలంగాణ పత్రిక:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలపై కాంగ్రెస్ నేతలు ఉపయోగించిన భాష అత్యంత దారుణమని, అది కేవలం అవమానక్రరంగానే కాకుండా ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పీవోకేపై పాకిస్థాన్‌కు
# భారత్ గట్టి కౌంటర్

### కశ్మీర్ తమ జీవనాడి: పాకిస్థాన్ ఆర్మీ చీఫ్

### పాక్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై ధీటుగా స్పందించిన భారత్

### విదేశీ భూభాగం పాకిస్థాన్‌కు జీవనాడి ఎలా అవుతుందని ప్రశ్న

**న్యూఢిల్లీ,ఏప్రిల్,17:** చట్టవిరుద్ధంగా ఆక్రమించుకున్న భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్‌తో పాకిస్థాన్‌కు ఉన్న ఏకైక సంబంధమని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. కశ్మీర్ తమకు జీవనాడి అంటూ పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత్ గట్టిగా స్పందించింది. విదేశీ భూభాగం పాకిస్థాన్‌కు జీవనాడి ఎలా అవుతుందని ప్రశ్నించింది. కశ్మీర్ భారత భూభాగమని తేల్చిచెప్పింది. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆదేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ, కశ్మీర్ విషయంలో తమ వైఖరి సరైనదేనని అన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామికం

మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 17, (తెలంగాణ పత్రిక)నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం అప్రజాస్వామిక మని మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవస్థలను శాసిస్తుందనీ, స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంట ఆ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చేర్చడం వారి రాజకీయ స్వార్థమేనని



స్పష్టమవుతుందన్నారు. రాజ్యాం గాన్ని, ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడిచే మోడీ ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఈడీ, సీబీఐ లాంటి సంస్థల ద్వారా కేసుల నమోదుతో ప్రతిపక్ష పార్టీ నేతలను బెదిరిస్తూ గొంతు నొక్కాలని చూస్తుంది. కాంగ్రెస్ పార్టీ సైనికులుగా, ప్రతి పౌరుడు ప్రజాస్వామ్యం కూని కాకుండా ప్రజాస్వామ్యవాదులుగా మనందరం మోడీ ప్రభుత్వ చర్యలపై పోరాటం చేయాలన్నారు.

## రోడ్డు పై బైఠాయించి నిరసన

# వ్యక్తం చేసిన ప్రభుత్వ విప్ అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17 నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడానికి నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,పెద్ద ఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..మోడీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారాని..త్యాగాల గాంధీ గారి కుటుంబంనికి చెందిన రాహుల్ గాంధీ,సోనియా గాంధీ కి దేశంలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక,రాహుల్ గాంధీ ప్రభంజనాన్ని తట్టుకోలేక, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని పార్లమెంట్లో పోరాటం చేస్తుంటే,అక్రమంగా ఈడి, దాడులు,కేసులు పెట్టడం త్యాగాల కుటుంబన్నీ రోడ్డు పాలు చేయడం



బాధాకరమన్నారు. మోడీ మతోన్మాద శక్తుల తోటి ప్రజాస్వామ్యాన్ని కూలి చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని రక్షించి, రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని,అందుకనే కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో పల్లెలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ముందుకెళ్తున్నారని అన్నారు. రాబోయే రోజులలో మోడీకి అమిత్ షాకు బుద్ధి చెపుతామని హెచ్చరించారు.

# యూసుఫ్ పూర్ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి విగ్రహా, శిఖర ప్రతిష్టాపన మహోత్సవాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబురావు ఏప్రిల్ 17 రాయికోడ్ మండల పరిధిలోని యూసుఫ్ పూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి నంది, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం మరియు శిఖర ప్రతిష్ట మహోత్సవం ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహాస్వామిజి సంస్థాన్ మఠాధిపతి బిచ్కుంద గురువు గారి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడు తుందని నిర్వాహకులు అన్నారు. 21వ తేదీ సోమవారం రోజున ఉదయం 8 గంటలకు ఆలయ ప్రవేశం ,అఖండ దీపారాధన ,గణపతి పూజ, అంకురార్పణం, మంటపారాధన, అగ్ని ప్రతిష్ట ,మంగళహారతి జరుగుతాయి. సాయంత్రం విగ్రహాల ఊరేగింపు, తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది .22వ తేదీ మంగళవారం 8 గంటలకు గణపతి పూజ, మండపారాధన, మంగళహారతి ఉంటుంది. సాయంత్రం మూలమంత్ర వాహనం ,హారతి, తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది. 23వ తేదీ బుధవారం రోజున ఉదయం 6 గంటలకు మండపారాధన శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహా స్వామీజీ గారి హస్తములచే యంత్ర ప్రతిష్ట ,ప్రాణ ప్రతిష్ట ,విగ్రహ ప్రతిష్ట, మంగళహారతి ఉంటుంది .ఇట్టి కార్యక్రమాన్ని నిర్వాహకులు మాలి పట్లోళ్ల భాస్కర్ రెడ్డి ,మాలిపట్లోళ్ల నరసింహారెడ్డి, మాలి పట్లోళ్ల సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో మరియు సమస్త గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది .కావున మండలంలోని వివిధ గ్రామాలలో గల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని గ్రామస్తులు పెద్దలు కోరడం జరిగింది.

# మేడేను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

చేర్యాల ఏప్రిల్ 17 తెలంగాణ పత్రిక:ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను మే 1వ తేదీన ఘనంగా జరుపుకోవాలని, కార్మికులు, కర్షకులు, శ్రామిక వర్గం ఈ ఉత్సవాలలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం రోజున చేర్యాలలో స్థానిక సిపిఎం కార్యాలయంలో బోయిని మల్లేశం అధ్యక్షతన చేర్యాల పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆముదాల మల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు, కర్షకులకు ప్రపంచవ్యాప్తంగా పనిగంటల రోజుకు ఎనిమిది గంటల పనిని చేయాలని అంతకంటే ఎక్కువ చేసే ఆస్కారం లేదని పోరాటం లో విజయం సాధించుకున్న రోజు ఎర్రజెండా పుట్టినరోజు మేడే ఉత్సవాలను



ఊరూరున ఘనంగా జరుపుకోవాలని ఈ ఉత్సవాల జయప్రదానికి కార్మికులు కర్షకులు సిపిఎం శ్రేణులు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, పట్టణ కమిటీ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పట్టణ కమిటీ సభ్యులు పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, ఇప్పకాయల శోభ, ఆముదాల రంజిత్ రెడ్డి, బియా సిద్దులు, కనుకయ్య, మల్లయ్య, నూర్ బి, కనకవ్వ, కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో ప్రతిభ చూపిన వారికి బెల్టుల ప్రధానం



కొండపాక, ఏప్రిల్ 17,(తెలంగాణ పత్రిక):కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో గురువారం దుద్దెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో కరాటే గ్రేడింగ్ టెస్టు లు నిర్వహించారు. కరాటే మాస్టర్ బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డాన్ తిరుపతి నర్సింలు ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రేడింగ్ టెస్ట్ లో ఎం.డి సోయల్, గౌరీ ప్రసాద్ లు బ్రౌన్ బెల్టు కైవసం చేసుకోగా, కరాటే లో శిక్షణ పొందే మరో 10 మంది ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, మెరూన్ బెల్టులను అందుకున్నారు. కరాటేలో నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకురాలు పచ్చిమడ్ల మానస గౌడ్ చేతుల మీదుగా బెల్టులను ప్రధానం చేశారు. మానస గౌడ్ మాట్లాడుతూ కరాటే మంచి ఆత్మ రక్షణ కళగా అనేక దశాబ్దాలుగా ప్రాచుర్యం పొందిందని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలకు, మహిళలకు ఈ కరాటే మానసిక ధైర్యాన్ని అందిస్తుందని అన్నారు. శత్రువుల నుంచి తమను తాము కాపాడుకోవడానికి కరాటేను సాధన చేయాలని సూచించారు. కరాటే సాధన వల్ల శారీరక సామర్థ్యం, మానసిక వికాసం చేకూరుతాయని అన్నారు. అనంతరం గ్రేడింగ్ టెస్టులో బెల్టులు పొందిన విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ బడులతోనే బంగారు భవిష్యత్తు -ప్రైవేట్ సంస్థలతో అత్యధిక ఫీజులతో మోసపోవద్దు

## ఎంపీడీవో గుండె బాబు

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఏప్రిల్17) హనుమకొండజిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంనకు సంబంధించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు, ఎంఈఓ శ్రీధర్, ఆవిష్కరించారు. తదనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ నాణ్యమైన విద్యా ప్రభుత్వ బడులలోనే సాధ్యమవుతుందని. ప్రభుత్వ బడులలో అనుభవజ్ఞులైన సుశిక్షులైన అత్యున్నత విద్యార్హత కలిగిన ఉపాధ్యాయులచే విద్యా బోధన జరుగుతుందని విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయటంలో వీరి పాత్ర గణనీయమని కొనియాడారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన అనేకమంది విద్యార్థులు రాష్ట్రం దేశంలోనే అత్యున్నత స్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ తల్లిదండ్రులు వివిధ



ప్రలోభాలకు గురికాకుండా నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ బడులలో చేర్పించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే అవకాశాన్ని ఉపయోగించుకోవాలని గుర్తు చేశారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ బడులలోకంప్యూటర్ ద్వారా విద్యా బోధన జరుగుతుందని తెలియజేశారు.

## వ్యవసాయ మార్కెట్లో

# ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో

చేర్యాల ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) చేర్యాల వ్యవసాయ మార్కెట్లో వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించా లని, రైతులు పడుతున్న ఇబ్బందులను అధికారులు అర్థం చేసుకొని కాంటాలను వెంటనే ప్రారంభించి ధాన్యాన్ని గోదాములకు తరలించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు. గురువారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ను సందర్శించి రైతులతో మాట్లాడిన సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ గత 15 రోజుల నుండి వ్యవసాయ మార్కెట్లో రైతులు తమ ధాన్యాన్ని మార్కెట్కు తెచ్చి ఆరబోసుకొని పడిగాపుల పడుతున్నారని, వెంటనే మార్కెట్ అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేపట్టాలి. వెంట వెంటనే రైస్ మిల్ గోదాములోకి ధాన్యాన్ని తరలిస్తే కొత్త రైతులు మార్కెట్లోకి వచ్చే ఆస్కారం ఉంటుందని పూర్తిస్థాయిలో మార్కెట్లో స్థలం లేకుండా ధాన్యం కుప్పలతో నిండి ఉందని మార్కెట్ అధికారులు ఇదేవిధంగా కాలయాపన చేస్తే అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్ద అయ్యే అవకాశం ఉందని ఆరుగాలం ఎండనకా వాననకా రైతులు తమ పంటలను సాగు చేసి వరి ధాన్యాన్ని మార్కెట్ కు తెస్తే అమ్మడానికి 15 రోజులు పడిగాపులు కాస్తూ ఎదురుచూస్తుండడం రైతులకు ఇబ్బందికరంగా



మారిందని వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, వరి కోతల సీజన్ ప్రారంభమై 20 రోజులు అయినప్పటికీ ఇంకా మార్కెట్లో రైతులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని వెంటనే తాలు తూర్పార పట్టే మిషన్లను సరిచేసి రైతులకు అందుబాటులో ఉంచాలని టార్పాలిన్ కొట్టాలను అవసరమైన అన్ని రైతులకు ఇవ్వాలని ఈ చర్యలన్నీ అధికారులు పర్యవేక్షించే విధంగా చూడాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి రైతులకు జరుగుతున్న అన్యాయంపై నిలదీసే విధంగా ఉద్యమిస్తామని ఈ ఉద్యమాలకు రైతులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బోయిన మల్లేశం, ముస్త్యాల ప్రభాకర్, మల్లయ్య, కనకయ్య, బుట్టి మల్లయ్య, నరసవ్వ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో లీడ్ ప్రోగ్రాం ప్రారంభం

## - లీడ్ ద్వారా ఆడియో వీడియో ద్వారా విద్యార్థులకు టీచింగ్ సులభతరం

## - శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి

నర్సంపేట ఏప్రిల్ 17 ,(తెలంగాణ పత్రిక):శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో లీడ్ ప్రోగ్రాం ని ప్రారంభించడం జరిగింది రవి మాట్లాడుతూ విద్యార్థినికి విద్యార్థులకు కాలానికి అనుగుణంగా విద్యను బోధించుటకు లీడ్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు విద్యార్థులకు ఓన్లీ పుస్తకంలోని విషయాలే కాకుండా కనులకు కట్టినట్టుగా విజువల్స్ రూపంలో చూపించడంలో లీడ్ ఉపయోగపడుతుందని తెలియజేశారు లీడ్ ద్వారా ఆడియో వీడియో ద్వారా విద్యార్థులకు టీచింగ్ సులబాంతరం అవుతుందని తెలియజేశారు విద్యార్థులకు ఊహాగానాలు లేకుండా కళ్ళకు కట్టినట్లుగా సోషల్ లో గ్రహాలు సైన్స్ లో బాడీపార్టీలు మొదలగునవి వివరించడంలో లీడ్ తేలికగా ఉంటుందని తెలియజేశారు

లీడ్ ద్వారా దేశ విదేశాలలో భాష మాట్లాడే విధానాలు లీడ్ ద్వారా సులభంత్రం అవుతుందని తెలియజే శారు లీడ్ ద్వారా ఐఐటి నీట్ ఫౌండేషన్ అనేది సులవాంతరంగా ఉంటుంది అని తెలియజేశారు ఈ పోటీ ప్రపంచంలో




లీడ్ ద్వారా ముందుకు వెళ్లొచ్చు అని తెలియజేశారు ఇలాంటి ప్రోగ్రాంని శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థలున విద్యార్థులకు అందించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారుఈ కార్యక్రమంలో డైరెక్టర్ కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ సుధాకర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# పంట నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల ఏప్రిల్ 18 (తెలంగాణ పత్రిక): అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంట, అలాగే పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు తడిసిన వరి ధాన్యాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతు లను అన్ని విధాలుగా ఆదుకుంటామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని, గ్రామాల్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను ఎప్పటికప్పుడు నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. హౌనష్టపోయిన రైతులు అధైర్య పడవద్దని, నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. అలాగే నడికూడ మండలం నరసక్కపల్లి గ్రామంలో గ్రామంలో ఉడుత లక్ష్మీ రాజయ్య ఇళ్ళు గాలి దుమారానికి ఇంటి పై కప్పు లేచిపోగా వారిని పరకాల ఎమ్మెల్యే పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు

# బిఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి ...

నర్సంపేట ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ 2 వ వార్డు అధ్యక్షులు పోతరాజు బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిలుగా హాజరైన పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి ...ఈ సందర్భంగా మాట్లాడుతూ....మాదన్నపేట చెరువులోకి గోదావరి జలాలు తీసుకువచ్చి నర్సంపేటను సస్యశ్యామలం చేసిన చరిత్ర పెద్ది సుదర్శన్ రెడ్డి ది,మాదన్నపేట చెరువును మినీ ట్యాంక్ బండ్ కు నిధులు తీసుకువచ్చి చెరువు అభివృద్ధికి కృషిచేశారు , పట్టణ ప్రజల తాగునీటి కోసం అర్బన్ మిషన్ భగీరథ తో ఇంటింటికి నల్లాల ద్వారా తాగునీరు సౌకర్యం కల్పించారు. వైద్య రంగంలో డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, మెడికల్ కళాశాల, టీ డయాగ్నొస్టిక్ సెంటర్ , నర్సంపేట కి తీసుకు వచ్చిన ఘనత పెద్ది సుదర్శ న్ రెడ్డి కి దక్కుతుంది. బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. ఈనెల 27 న జరిగే బిఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల రజతోత్సవ సభకు 2 వ వార్డు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు......ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె



యువరాజ్,మాజి కౌన్సిలర్లు బండి ప్రవీణ్, శివరాత్రి స్వామీ, బండి రమేష్, వాసం సాంబయ్య,పట్టణ యువజన విభాగం ఉపాధ్యక్షులు పైసా ప్రవీణ్, 2 వ బిఆర్ఎస్ వార్డు పార్టీ ముఖ్యనాయకులు ముత్తినేని వీరస్వామి, ముత్తినేని వీరన్న, ముత్తినేని శ్రీను, ముత్తినేని సోమేశ్, పోతురాజు అచ్చయ్య, పోతరాజు రాజు, వడిజర్ల శీను, పొన్నల ప్రభాకర్, ముస్కు శీను, జడల శీను, మల్లేష్ గూడెపు, యాకు భాష, గూడెప్ రాకేష్, ఆకుల చందు, ఆకుల వీరన్న, మిటబెల్లి శీను, చందు రాజు, మల్లూరు దేవన్న, హంస రవి, వంశీ, ఆకుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

## ఎస్సీ వర్గీకరణ తో మాదిగల

# హృదయాల్లో రేవంత్ రెడ్డి నిలిచిపోయారు

## - కొమ్ము విజయ్ కుమార్

కొండపాక, ఏప్రిల్ 17,(తెలంగాణ పత్రిక): షెడ్యూల్డ్ కులాల వర్గీకరణతో మాదిగల హృదయాల్లో సిఎం రేవంత్ రెడ్డి చిరకాలం నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సిఎం రేవంత్ రెడ్డి, మందకృష్ణ మాదిగ ల చిత్ర పటాలకు పాలభిషేకం చేసారు. ఈ నెల 14 నుంచి వర్గీకరణ ను అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటి రాష్ట్రంగా నిలవడం గర్వకారణమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షులు నగరి గారి ప్రీతం ల సేవలు మరువలేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ నరహరి , పుట్ల యేసు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, రాష్ట్ర నాయకులు మార్క సతీష్, దాస అంజయ్య, ఎస్సి సెల్ జిల్లా పుట్ల ప్రసాద్, పొన్నాల రాజేష్, బయ్యారం యాదగిరి, కనకయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మహనీయుల స్ఫూర్తితో కులవివక్షను తరిమికొడదాం

కుల వివక్ష ఇప్పుడు ఎక్కడ ఉంది? ఇప్పుడంతా మారిపోయింది. అందరూ కలిసి తింటున్నారు, కలిసి తిరుగుతున్నారు, హొటళ్లలో, జాతరల్లో, ఉత్సవాల్లో అన్నింట్లో కలిసే ఉంటున్నారు. ఇంకా వివక్ష ఎక్కడుంది? ఈ మధ్య కాలంలో ఇలాంటి వాదనలు, మాటలు తరచూ మనువాదుల నుండి వినిపిస్తున్నాయి. మోడీ పాలనలో దేశం చాలా మారిందంటున్నారు. వివక్ష లేనే లేదంటున్నారు. కానీ%ొ%నేటికీ నిచ్చెన మెట్ల కులజాఢ్యం అణగారిన ప్రజల్ని పట్టి పీడిస్తూనే ఉంది. మాల, మాదిగ పల్లెల్లో ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కనిపిస్తూనే ఉంది. అయితే గతంలో ఉన్నంత మొరటుగా ఇప్పుడు లేకపోవచ్చు కానీ, తీవ్రమైన కులవివక్ష రూపం మార్చుకుని మరో రూపంలో కొనసాగుతున్నది. శాస్త్ర, సాంకేతిక రంగం ఇంత అభివృద్ధి చెంది మంచి ఫలితాలు సాధిస్తుంటే ఇదేం కులవివక్ష అనుకోవచ్చు. స్వాతంత్ర్యం రాకముందు, వచ్చిన తర్వాత కొనసాగడానికి అగ్రవర్ణాల ఆధిపత్యంతో నడిచే పాలక వర్గ ప్రభుత్వాలే కారణం అని చెప్పవచ్చు. మన రాష్ట్రంలోనూ దళితులపై దుర్మార్గమైన దాడులు, దౌర్జన్యాలు, లైంగిక దాడులు, అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని జాతీయ నేర విభాగం నివేదికలు తెలుపుతున్నాయి. వివిధ సందర్భాల్లో కుల వివక్ష బయట పడుతుంటుంది. ప్రజాప్రతినిధులు కుల వివక్షను గుర్తించి దాన్ని రూపుమాపడానికి ప్రయత్నించాలని పున్నయ్య కమిషన్ పధానంగా సిఫారసు చేసింది. కానీ ఎక్కడా ఆ సిఫారసు అమలుకు నోచుకోవటం లేదు. 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రతి నెలా చివరి రోజు కులవివక్ష, అంటరానితనంపై చైతన్య సదస్సులు నిర్వహించాలని పేర్కొన్నది. కానీ దాన్ని కూడా ఎక్కడా అమలు జరపటం లేదు. దళితులపై దాడులు, దౌర్జన్యాలు జరిగిన సందర్భంలో ఏకైక రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పూర్తిగా నీరుగాస్తున్నది. 41 సి.ఆర్.పి.సి కింద స్టేషన్ బెయిలిస్తూ దాడులు మరింతగా పెంచడానికి ఊతమిచ్చే విధంగా వ్యవహరిస్తున్నది. ఆరెస్సెస్–బిజెపి మనువాద మతోన్మాద విధానాలు పల్లె వాతావరణాన్ని చెదరగొడుతున్నాయి. కులవివక్ష, అంటరానితనాన్ని మరింతగా పెంచి పోషిస్తున్నాయి. చిన్నజీయర్‌స్వామి లాంటి ఆధ్యాత్మికవేత్త 'కులం ఉండాల్సిందే, కులం పోకూడదు. ఒక మనిషి శరీరానికి కాళ్లు చేతులు ఎంత అవసరమో, దేశానికి కులాలు అంత అవసరం' అని ప్రబోధిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో గ్రామాల్లో నేటికీ రచ్చ బండల మీద కూర్చోనీయకపోవడం, రాయలసీమ ప్రాంతంలో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంటలపై వివక్ష పాటించడం, ఎక్కువ ప్రాంతాల్లో గుడిలోకి రానీయకపోవడం, హొటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి వంటి అనేక పలు ఇతర రూపాల్లో కులవివక్ష కొనసాగుతున్నది. చదువుకున్న ఉద్యోగులపైనా కులవివక్ష ప్రభావం కనిపిస్తున్నది. నగరాల్లో శాకాహారులకు మాత్రమే ఇళ్లు అద్దెకిస్తారు. ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనార్టీలకు అద్దెకు ఇవ్వరు. పైగా 'శాకాహారులకు మాత్రమే ఇల్లు అద్దెకు ఇవ్వబడును' అని తమ ఇంటి గోడలు, గేట్‌లకు బోర్డులు పెడుతున్నారు. నేటికీ జస్టిస్ పున్నయ్య సిఫారసులు అమలు కావడంలేదు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కె.వి.పి.ఎస్) ఉమ్మడి రాష్ట్రంలో వేలాది మంది కార్యకర్తలతో సుమారు మూడు వేల గ్రామాల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలుపై సర్వే చేసింది. వచ్చిన అనేక సామాజిక సమస్యలు, అంటరానితనం, కులవివక్ష, రెండు గ్లాసుల పద్ధతిపై అనేక పోరాటాలను గ్రామాల్లో ప్రత్యక్షంగా నిర్వహించింది. దీనికి తోడు అసెంబ్లీ లోపల ఎమ్మెల్యేలు పట్టుబట్టడం వల్ల నాటి చంద్రబాబు ప్రభుత్వం దిగొచ్చి హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ పున్నయ్యతో ఎస్సీ, ఎస్టీ ఏక సభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఇది కె.వి.పి.ఎస్ సాధించిన మొదటి విజయం. జస్టిస్ పున్నయ్య కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి 164 రకాల కులవివక్ష రూపాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. పరిష్కారం కోసం సూచనలు చేసింది. కమిషన్ ఏర్పాటు చేసిన పాలకులు ఆ సూచనలను చిత్తశుద్ధితో అమలు చేయాలి కదా! నేటికీ పున్నయ్య సిఫారసు చేసిన నలభై అంశాల్ని సర్కార్ పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఇప్పటికీ కులవివక్ష రూపాలు కొనసాగుతున్నాయి. వారంలో ఒకరోజు ప్రభుత్వ అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు కుల వివక్షను గుర్తించి దాన్ని రూపుమాపడానికి ప్రయత్నించాలని పున్నయ్య కమిషన్ పధానంగా సిఫారసు చేసింది. కానీ ఎక్కడా ఆ సిఫారసు అమలుకు నోచుకోవటం లేదు. 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రతి నెలా చివరి రోజు కులవివక్ష, అంటరానితనంపై చైతన్య సదస్సులు నిర్వహించాలని పేర్కొన్నది. కానీ దాన్ని కూడా ఎక్కడా అమలు జరపటం లేదు. దళితులపై దాడులు, దౌర్జన్యాలు జరిగిన సందర్భంలో ఏకైక రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పూర్తిగా నీరుగాస్తున్నది. 41 సి.ఆర్.పి.సి కింద స్టేషన్ బెయిలిస్తూ దాడులు మరింతగా పెంచడానికి ఊతమిచ్చే విధంగా వ్యవహరిస్తున్నది. ఆరెస్సెస్–బిజెపి మనువాద మతోన్మాద విధానాలు పల్లె వాతావరణాన్ని చెదరగొడుతున్నాయి. కులవివక్ష, అంటరానితనాన్ని మరింతగా పెంచి పోషిస్తున్నాయి. చిన్నజీయర్‌స్వామి లాంటి ఆధ్యాత్మికవేత్త 'కులం ఉండాల్సిందే, కులం పోకూడదు. ఒక మనిషి శరీరానికి కాళ్లు చేతులు ఎంత అవసరమో, దేశానికి కులాలు అంత అవసరం' అని ప్రబోధిస్తున్నారు. గ్రామ సీమల్లో దళితులు అంబేద్కర్ విగ్రహాలు నెలకొల్పడానికి ప్రయత్నిస్తే పోటీగా ఆరెస్సెస్ ఇతరులను రెచ్చగొట్టి, ఇతర నాయకుల విగ్రహాలను పెట్టి ప్రజల మధ్య ఘర్షణలను సృష్టించి కులాల కుంపటిని రగలించి రాజకీయాలు నడుపుతున్నది. 'కుల వివక్షత, అంటరానితనం, నేరం. చట్ట విరుద్ధం' అని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15 పేర్కొంటున్నాయి. కానీ ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై రాజ్యాంగంపై ప్రమాణం చేసినవారు కుల వివక్ష రూపుమాపడానికి ఎటువంటి ప్రయత్నం చేయకపోగా పరోక్షంగా దాన్ని బలపరుస్తున్నారు. మహనీయులైన పూలే, అంబేద్కర్ జయంతి, వర్ధంతుల సందర్భంగా దండలేసి దండాలు పెట్టి వారి ఆశయాలు నెరవేర్చినట్టు భావిస్తుంటారు కొందరు. కానీ పూలే, అంబేద్కర్‌లు తమ వ్యక్తిగత జీవితంలో అనుభవించిన కుల వివక్షను పారదోలటానికి ప్రత్యక్ష ప్రతిఘటనా ఉద్యమాలను నిర్మించారు. వారి అడుగుజాడల్లో పయనిస్తున్న కె.వి.పి.ఎస్%ొ%మన సమాజంలో నేటికీ కొనసాగుతున్న కుల వివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటనా ఉద్యమాలకు శ్రీకారం చుట్టింది. ఏప్రిల్ 11 నుండి 14వ తేదీ వరకు మహనీయులు పూలే, అంబేద్కర్‌ల స్ఫూర్తితో%ొ%క్షేత్ర స్థాయిలో కుల వివక్షపై సమగ్ర సర్వేలు చేయాలని నిర్ణయించింది. ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చింది. సమాజ హితం కోరుకునే వ్యక్తులు, శక్తులు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తూ ఈ ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కె.వి.పి.ఎస్ పిలుపునిస్తోంది. చాప కింద నీరులా సాగుతున్న మనువాద సంస్కృతి, కుల వివక్ష, అంటరానితనం పూర్తిగా రూపుమాపబడాలంటే ప్రజలు ఐక్యంగా పూనుకోవాలి. కులవివక్షను ప్రతిఘటించి పారదోలాలి.

# ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న బీజేపీ

**- ఈడీని అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తున్న మోదీ- నేషనల్ హేరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పై ఈడి చార్జిషీట్ అన్యాయం- ప్రజాక్షేత్రంలో బీజేపీ సంగతి తేలుస్తాం- కక్ష్యపూరిత రాజకీయాలకు తెర దించుతాం- మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు- హైదరాబాద్ ఈడి ఆఫీస్ ఎదురుగా టీపీసీసీ ఆధ్వర్యంలో ధర్నా- కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పాల్గొన్న నీలం మధు ముదిరాజ్**

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 17, (తెలంగాణ పత్రిక):సిబిఐ, ఈడి లాంటి దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రతిపక్షాల నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ఆరోపించారు. గురువారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఈడి కార్యాలయం ఎదుట చేపట్టిన భారీ నిరసన కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఈడిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై తప్పుడు కేసులు బనాయిస్తూ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతూ ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. అడ్డగోలుగా బ్యాంకుల్ని ముంచిన కార్పొరేట్ వ్యాపారస్తులకు మద్దతునిస్తూ వారిని దేశం దాటిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలను నిండా ముంచుతుందన్నారు. నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తూ సోనియా గాంధీ,



రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రతిపక్ష నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్ర నాయకులపై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించక పోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కక్షపూరిత రాజకీయలు చేస్తున్నా బీజేపీ

**- దేశం కోసం ప్రాణాలుఅర్పించిన చరిత్ర గాంధీ కుటుంబానిది..- కాంగ్రెస్ చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

చిన్నకోడూరు, ఏప్రిల్ 17,( తెలంగాణ పత్రిక):నేషనల్ హెరాల్డ్ సంస్థ విషయంలో కక్ష పూరితంగా ఒక తప్పుడు ఛార్జ్ షిట్ వేస్తూ ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లను చేర్చడాన్ని నిరసిస్తూ ఈ రోజు చిన్నకోడూరు మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి బీజేపీ కి వ్యతిరేకంగా నినాదలు చేస్తూ మోడి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పోరాడి దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబంలో పుట్టి చారిత్రత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గాంధీ కుటుంబ సభ్యులు అయినటువంటి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ల పై కాంగ్రెస్ పత్రిక అయినటువంటి నేషనల్ హెరాల్డ్ సంస్థ విషయంలో మని లండారింగ్ జరిగిందిఅని తప్పుడుగా చిత్రికరిస్తూ కాంగ్రెస్ ఆది నాయకులపై ఒక అక్రమ కేసు పెట్టి కాంగ్రెస్ పార్టీ నీ వంచన చేయాలనీ బీజేపీ పార్టీ కుట్ర చేస్తుందని మండిపడ్డారు. అంతేకాకుండా దేశ చరిత్రలో ఏ పార్టీ చేయని విధంగాఎస్సీ వర్గీకరణ మరియు బీసీలకు 42% రిజర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించడంతో పాటు ఇంతటి సాహసోపేతమైన నిర్ణయానికి దేశ మొత్తం ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని మరియు బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం మార్చాలని చేస్తున్న కుట్రను కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా తిప్పికొట్టినందుకు అందుకు వస్తున్న జనాధారణను జీర్ణించుకోలేని మోడీ అమిత్ షాలు కాంగ్రెస్ ను ఎలాగైనా వంచన చేసి దెబ్బకోట్టాలని కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడి నీ అడ్డుపెట్టుకొని రాజ్యాంగం సంస్థలను దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా మా కాంగ్రెస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయకపోతే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరిస్తూ దేశ వ్యాప్తంగా బీజేపీ అనుసరిస్తున్న



అధికార దుర్వినియోగఅక్రమ క్షకసాధింపు చర్యలనుగల్లీ నుండి ఢిల్లీ వరకు ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ కొరిమిరాజు,%ఎ%% సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉడుతా జయంత్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు నముండ్ల వినోద్,ఎస్సీ సెల్ జిల్లా మాజీ కార్యదర్శి మిట్టపల్లి కనకరాజ్, నాయకులు నక్క రాజు, మీసం రాకేష్, ఉడుత వేణు, తాళ్లపల్లి రాజు, ఎడ్లరాజ వర్ధన్ రెడ్డి, దూది ఎల్లారెడ్డి, లంకల భాస్కర్, అనుపటి విజయ్ కుమార్, హరిబాబు, మంద శ్రీకాంత్, మేడిపల్లి అనిల్, మందల తిరుపతిరెడ్డి, గుడిమళ్ల మల్లేశం, బాపురెడ్డి, ఎగుర్ల పెద్ద రాములు, చిన్న రాములు, పట్నం కనకయ్య, భాజావేణి శ్రీనివాస్, మహిళా నాయకురాలు సింగిరాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

# మంత్రి కొండా సురేఖ,ప్రభుత్వం స్పందించాలి!

**-లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం!-ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులు రోడ్డు ఎక్కడం సిగ్గుచేటు!-ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులపై రాజకీయమా?-ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్!-జర్నలిస్టుల నిరాహార దీక్షకు ప్రజా సంఘాల మద్దతు!**



వరంగల్ జిల్లా ఏప్రిల్ 17(తెలంగాణ పత్రిక): వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. గురువారం వరంగల్ జిల్లా పోచమ్మ మైదాన్ సెంటర్ లో జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ఆయనతో పాటు ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం దేశాయిపేటలో తూర్పు నియోజకవర్గ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించిందని వాటిని పంపిణీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టులను ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం రోడ్డు ఎక్కడం సిగ్గుచేటని విమర్శిస్తూ ప్రభుత్వం దిగివచ్చి వెంటనే జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలని,ఈ విషయంలో మంత్రి కొండా సురేఖ దృష్టి సారించాలని లేకపోతే వారి తరపున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కేడల ప్రసాద్,తెలంగాణ కొమురయ్య,ఐతం నగేష్, పెరుమాండ్ల లక్ష్మణ్,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:భూభారతి పోర్టల్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన వెంకటాపూర్ మండల కేంద్రం లో శుక్రవారం నిర్వహించే భూ భారతి రెవెన్యూ సదస్సు కు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరవుతున్నందున నేపథ్యంలో వెంకటాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పర్యవేక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రాతినిథ్యం వహిస్తున్న ములుగు నియోజకవర్గంలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయగా శుక్రవారం రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూ భారతి రెవిన్యూ సదస్సును మండల కేంద్రం లో ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ లో ఏర్పాట్ల ను కలెక్టర్ దగ్గరుండి



పరిశీలించారు. మంత్రులు పాల్గొనే భూభారతి సదస్సుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సదస్సుల ఇంచార్జీ ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డిఓ వెంకటేష్, ఎం పి డి ఓ రాజు, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐ జే యు ప్రింట్ మీడియా భువనగిరి పట్టణ సహాయ కార్యదర్శిగా ఎండీ జాకిర్ హుస్సేన్ ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17 తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా,అధ్యక్షులు యంబ నర్సింహా భువనగిరి పట్టణానికి చెందిన ఎండీ జాకీర్ హుస్సేన్ ను పట్టణ సహాయ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన,జిల్లా అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులకు,ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది. ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన జాకీర్ మాట్లాడుతూ..జర్నలిస్ట్ ల సమస్య ల కోసం తన వంతుసహాయ అందిస్తు పోరాటం చేస్తానని అన్నారు. అదే విధంగా జర్నలిస్ట్ ల సంక్షేమనికి తన వంతు పాత్ర పోషిస్తారని అన్నారు.

# వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 17,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద గురువారం అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని, కీర్తి శేషులు మర్యాల రాములు, శాంతమ్మ దంపతుల వర్థంతి సందర్భంగా వారి కుమారులు మర్యాల లింగం, శ్రీనివాస్, మురళి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ది బిక్షపతి, అయిత సత్యనారాయణ, తోట బిక్షపతి, జిల్లా రాములు, నాగరాజు, వెంకటేశ్, శ్రీహరి, బుద్ద శంకరయ్య, కాపర్తి వైకుంఠం, మహేందర్, సాయి కుమార్, గందే సంతోష్, మర్యాల లింగం, శ్రీనివాస్, మురళి తదితరులు పాల్గొన్నారు.


# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 17,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో గురువారం మెడిసిటీ హాస్పిటల్ ఘనాపూర్–మేడ్చల్ వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి హాజరయ్యారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన.....

నంగునూరు, ఏప్రిల్ 17(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం బీఆర్ఎస్ నాయకులు శంకుస్థాపన చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం నిధుల కింద గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు రూ.10 లక్షలు మంజూరు చేయించారని బీ ఆర్ ఎస్ పార్టీ మండల ఇంచార్జి గుండు భూపేశ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, నంగునూరు పీ ఏ సీ ఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్ తెలిపారు. గురువారం సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మయోజు చక్రపాణి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అచ్చిన మల్లయ్య, పార్టీ నాయకులు బట్ట బాలరత్నం, కదారి ప్రభాకర్ రెడ్డి, పలారపు శ్రీనివాస్ రెడ్డి, జాప రాములు, తాటికొండ రాజు, బట్ట యాదయ్య, పేర్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అగ్నిమాపక నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం



సదాశివపేట, ఏప్రిల్ 17,(తెలంగాణ పత్రిక ) ఈరోజు సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో ఆక్సిజెంటా మరియు ఎవరెస్టు ఆర్గానిక్ లిమిటెడ్ లో అగ్నిమాపక వార్షికోత్సవంలో భాగంగా అగ్నిమాపక నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ బిక్షపతి, ఏ ఎల్ ఎఫ్ సురేష్ రెడ్డి, రవికుమార్, రాజ్ కుమార్, శ్రీశైలం, మరియు పరిశ్రమల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అన్నదాన సత్ర నిర్మాణాన్ని అడ్డుకున్న ఇరిగేషన్ అధికారులు



చిన్నకోడూరు, ఏప్రిల్ 17,( తెలంగాణ పత్రిక):సిద్దిపేట నియోజకవర్గంలోని చిన్నకోడూరు మండలం పెద్దకోడూరు గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు ఆలయం ప్రక్కన అన్నదాన సత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఇరిగేషన్ అధికారులు అక్కడికి చేరుకొని ఆలయ అన్నదాన నిర్మాణ సత్రం పనులను అడ్డుకున్నారు. దీంతో విషయం తెలుసుకున్న ఆలయ కమిటీ, పెద్ద కోడూరు గ్రామ ప్రజలు, హిందూ వాహిని నాయకులు, బజరంగ్ దళ్ నాయకులు ఆలయం దగ్గరికి చేరుకొని పెద్ద ఎత్తున ర్యాలీగా ఇరిగేషన్ ఆఫీస్ వద్దకు చేరుకొని నిరసన వ్యక్తం చేశారు.

## షార్ట్ సర్క్యూట్ తో గిరిజనుడి ఇల్లు దగ్ధం



హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక)విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలో గల అక్కన్నపేట మండలం పంతులు తండాకు చెందిన భానోతు పకాలియా ఇళ్లు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోవడంతో ఇంట్లో దాచుకున్న లక్ష నగదుతో పాటు 4 లక్షలవిలువ గల నిత్యవసర సామాన్లు సరుకులు కాలి బుడిద అయిందిని గిరిజన దంపతులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు వీరిని స్థానిక గిరిజన నేతలు పరామర్శించి వెంటనే ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని వాళ్లు డిమాండ్ చేశారు రెవిన్యూ సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని ఆర్ ఐ యాదగిరి ఆధ్వర్యంలో నష్టపరిహారాన్ని అంచనా వేసి నివేదిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలోబిజెపి గిరిజన నాయకులు తిరుపతి నాయక్, లావుడ్య రైనా నాయక్ మాలోతు రాజు నాయక్ మోహన్ నాయక్ బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

## నేటి నుంచి సంగారెడ్డి భూభారతి అవగాహన సదస్సులు : జిల్లా కలెక్టర్

సంగారెడ్డి ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..నీటి నుంచి సంగారెడ్డి జిల్లాలో భూభారతి అవగాహన సదస్సులు జరుగుతున్నాయని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఈ యొక్క సంవత్సరపు అవగాహన కొరకు ఎమ్మార్వోలు ఎంపీడీవోలు ఆర్డీవోలు అందరు కలిసి అవగాహన సదస్సులు చేయాలని ఆమె సూచించారు.. ఇదివరకు ఉన్నటువంటి ధరణి పోర్టల్ ను తీసి భూభారతి పోర్టల్ ఇలా పనిచేస్తుందో చూడాలని వారికి విజ్ఞప్తి చేశారు. ప్రతి సంవత్సరం ఈ పోర్టల్ ను సరియైన పద్ధతిలో భద్రపరిచి రైతులకు మోసాలు జరగకుండా చూడవలసిన బాధ్యత ఉన్నత అధికారులపై ఉంటుందని ఆమె తెలిపారు.

## భారతదేశానికి రెండో రాష్ట్రపతిగా సేవలందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్

సంగారెడ్డి ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. నేడు ఏప్రిల్ 17 సర్వేపల్లి రాధాకృష్ణన్ 50వ వర్ధంతి గొప్ప ఉపాధ్యాయుడు రాజనీతి కలవాడు, తత్వవేత్త, పండితుడు, ఒక్క భారతీయ విద్యావ్యవస్థ. రాజకీయాలపై రాధాకృష్ణన్ తనదైన ముద్ర వేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1962 నుండి 1967 వరకు భారతదేశ నికి రెండవ రాష్ట్రపతిగా పనిచేశారు ఇప్పటికే ఆయన ఆలోచన నేటితనాన్ని ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. రాధాకృష్ణ 1975 ఏప్రిల్ 17న మరణించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 1952 నుంచి 62 వరకు భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా ఉన్నారు అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కోరిక మేరకు 1962 67 మధ్యకాలంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి రెండవ రాష్ట్రపతిగా విశిష్ట సేవలు అందించారు భారతదేశపు అత్యంత విస్తకాలమైన చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయంలో ప్రధాన లకు మార్గ నిర్దేశం చేశారు. అంతకుముందు పనుల నలభై తొమ్మిది నుండి 1952 వరకు సోవియట్ యూనియన్ లో భారతదేశానికి రెండో రాయబారిగా ఉన్నారు. ఆయన చేసిన సేవలు భారతదేశానికి చాలా ఉపయోగపడ్డాయని రాజనీతి శాస్త్రజ్ఞులు అందరూ తెలిపారు.



# గండిపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలి.!

### - రిజర్వాయర్లను కేవలం రాజకీయాలకే వాడుకుంటున్నారు.- మిగిలిన పనులు పూర్తి చేసి రైతులకు నీరందివ్వాలి- బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా.

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక):గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయాలని బిజెపి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది గురువారం అక్కన్నపేట మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో ఆఫీస్ లో వినతిపత్రం అందించడం జరిగిందని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాట్లాడుతూ గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేసి ఇక్కడి ప్రజల అవసరాల దృష్ట్యా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్రెడ్డి ముందుచూపుతో ఈ ప్రాంతం ఎత్తున ఉన్నందున ఇక్కడ ప్రాజెక్టును నిర్వహించాలని దురదృష్టం వారు స్థాపిస్తే ఇప్పటివరకు ప్రభుత్వాలు మారినే తప్ప ప్రాజెక్టు మాత్రం పూర్తి అసంతృప్తిలో కొట్టుమిట్టాడుతుందని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం నీతులు నియామకాల పేరుతో ప్రభుత్వం ఏర్పాటు చేసి అప్పటికి ఇలాంటి పూర్తి అసంతృప్తి ప్రాజెక్టుగా మిగిలిపోయింది తప్ప ఈ ప్రాంత రైతాంగ సమస్యలు దృష్టిలో పెట్టుకొని పూర్తి చేయలేదని గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హుస్నాబాద్ లో కుర్చీ వేసుకొని పూర్తి చేస్తానని హామీ ఇచ్చిన నేటి వరకు పూర్తికాలేదు హామీ అమలు చేయడంలో విఫలం అయ్యాడని తెలిపారు. ఇప్పుడు గెలిచిన స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ గెలిచిన నెల రోజులలోనే ప్రాజెక్టు పూర్తి చేసి రైతన్న ఆదుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు ఏమి చేసిందో ఈ ప్రాంత ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు దీనిని పూర్తిగా మంత్రి చొరవ తీసుకొని మిగతా ఆగిపోయిన పనులను వెంటనే పూర్తి చేసి ఇక్కడ రైతాంగానికి నీళ్లు అందివాలనిబిజెపి పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, జిల్లా కౌన్సిల్ నెంబర్ కర్ణకంటి నరేష్, మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, బిజెపి నాయకులు మోహన్ నాయక్, గుగులోతు తిరుపతి నాయక్, సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి మేడబోయిన సరూప, స్వప్న, కవిత, స్వప్న, సీనియర్ నాయకులు, తీగల శ్రీనివాస్ ఇరుగుదిండ్ల రాజకుమార్, మాజీ సర్పంచ్, సంధబోయిన కుమార్, లింగాల ఎల్లయ్య, మాలోత్ రాజు, మాజీ ఉపసర్పంచ్ వేముల ప్రసాద్, సాంక్రీ సంతోష్, కాశ బోయిన సుమన్, వంగపల్లి సాగర్ మేకల బాబురావు, భానోతూ అనిల్, చింతల లింగారెడ్డి, జన్నరపు కళ్యాణ్, మిట్టపల్లి కుమార్ ,ముక్కిస సమ్మిరెడ్డి, శ్రవణ్, లవుడ్య



రైనా, గాదే రాజిరెడ్డి, భూక్య తిరుపతి నాయక్, గంటల రాజశేఖర్, బొడిగ ప్రవీణ్, మహేష్, గుట్టెం సాయి, దారుణ రాజు, రాజ్ కుమార్, సంజీవరెడ్డి, బోన్క్రూరి రజినీకాంత్, అవుల కుమార్, జిల్లా కనకయ్య, ఎల్ యాదయ్య, సాగర్, సంతోష్, గుడిపల్లి సాయి, చెరుకు రమేష్, మార్క వెంకన్న, ఇజ్జగిరి రవీందర్, చందపోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం అందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం

### భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, భూములపై వచ్చిన దరఖాస్తులన్నింటినీ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలుపై పరిశీలించడానికి రాష్ట్రంలోని నాలుగు మండలాలను ఎంపిక చేయగా జిల్లాలోని వెంకటాపూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించడంతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ మహేందర్ జి తో కలిసి గురువారం మండలంలోని నర్సాపూర్ గ్రామంలో భూమిపై హక్కుల రికార్డుల చట్టం 2025 పై భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యంతరాలను తెలుసుకున్న అనంతరం కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గతంలో భూముల సమస్యలను పరిష్కరించడానికి ధరణి పోర్టల్ ఏర్పాటు చేయగా నేడు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందని అన్నారు. గత చట్టంలోని అంశాలే కాకుండా మరో 14 నూతన అంశాలను పొందుపర్చి క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించడానికి చట్టాన్ని రూపొందించడం జరిగిందని వివరించారు. 2014 సంవత్సరంలో సాదా బైనమా ద్వారా భూ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోగా 2020 సంవత్సరంలో భూముల సమస్యలపై అత్యధిక దరఖాస్తులు వచ్చాయని, భూములపై హక్కు పత్రాలు పొందడానికి భూ భారతి చట్టం దోహదపడుతుందని అన్నారు. రైతులు సమర్పించే ప్రతి దరఖాస్తును మండల స్థాయి అధికారులు పరిశీలించడమే కాకుండా కలెక్టర్ స్థాయిలో ప్రతి విషయాన్ని పరిశీలించి భూములకు హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, చట్టానికి సంబంధించిన వివరాలను తెలియజేయడానికి గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు దరఖాస్తు చేసుకున్న అనంతరం సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, దరఖాస్తు స్వీకరణ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించిన అనంతరం పూర్తిస్థాయిలో రికార్డులను ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, రెవెన్యూ సదస్సుల ఇన్చార్జి ఆఫీసర్ ఎస్. కిరణ్ ప్రకాష్, ఆర్డీవో వెంకటేష్, తహసిల్దార్ గిరిబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటిష్ వాళ్లనే ఎదిరించి తరిమిన గాంధీ కుటుంబం

### మోడీ అక్రమ కేసులకు భయపడదు-జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి. ప్రభాకర్



వరంగల్ జిల్లా ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాయిలి.ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల రాహుల్ గాంధీ పట్ల భారతదేశ వ్యాప్తంగా పెరుగుతున్న ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక ఈడీ పేరుతో దేశంలో ఉన్న అనేక పార్టీలను భయభ్రాంతులకు గురిచేసి బిజెపి పార్టీ పబ్బం గడుపుకునే పరిస్థితి ఉందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఉంటే నే ఈ దేశంలో రాజకీయంగా మనుగడ ఉండదనే విషయం తెలిసి సోనియా గాంధీ రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు పెట్టడం జరిగిందని మా నాయకుల జోలికి వస్తే వదిలే ప్రసక్తే లేదని అన్నారు2028తో బిజెపి పని ఖేల్ కతం 2029లో కేంద్రంలో ఏర్పడేది ము మ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఈ దేశానికి స్వతంత్రం తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని గాంధీ కుటుంబానికి ఉందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు మీరు చేసే నీచమైన పనులకు డ్రామాలకు భయపడే వాళ్ళం కాదని ఈ సందర్భంగా బిజెపి పార్టీని హెచ్చరించారు మోడీ మతోన్మాద శక్తుల తోటి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని అన్నారు రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యాన్ని రక్షించి రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని అందుకనే కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు గ్రామాలలో పల్లెలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమంతో ముందుకు వెళుతున్నామని అన్నారు రాబోయే రోజులలో మోడీకి అమిత్ షాకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు

# దేశంలో "బీజేపీ" కక్షపూరిత రాజకీయలు?

### - దేశ క్షేమంకోసం గాంధీ కుటుంబం ప్రాణాలు అర్పించింది- అక్రమ కేసులు ఎత్తివేయకుంటే గల్లీ నుంచి ఢిల్లీ వరకు బిజెపి కుట్రలను ఎండగడతాం.- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

చిన్నకోడూరు, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక):భారతదేశంలో ప్రజల సంక్షేమాన్ని మరిచిపోయి భారతీయ జనతా పార్టీ కక్షపూరితమైన రాజకీయాలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ చిన్నకోడూరు మండలం అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆరోపించారు. నేషనల్ హెరాల్డ్ సంస్థ విషయంలో కక్ష పూరితంగా తప్పుడు ఛార్జ్ షిట్ వేస్తూ ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల పేర్లను చేర్చడాన్ని నిరసిస్తూ గురువారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్థాలో మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బీజేపీ పార్టీ పాలనకు వ్యతిరేకంగా నినాదలు చేస్తూ ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పోరాడి దేశం కోసం... ప్రజల సంక్షేమం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబంలో పుట్టి చారిత్రత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గాంధీ కుటుంబ సభ్యులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కాంగ్రెస్ పత్రిక (నేషనల్ హెరాల్డ్ సంస్థ) విషయంలో మని లండారింగ్ జరిగిందని తప్పుడుగా చిత్రీకరిస్తూ కాంగ్రెస్ ఆది నాయకులపై ఒక అక్రమ కేసు పెట్టి కాంగ్రెస్ పార్టీనీ వంచన చేయాలనీ బీజేపీ కుట్ర చేస్తుందని మండిపడ్డారు. అంతేకాకుండా దేశ చరిత్రలో ఏ పార్టీ చేయని విధంగా ఎస్సీ వర్గీకరణతో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయానికి దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం మార్చాలని చేస్తున్న కుట్రను కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా తిప్పికొట్టడంతో పాటు వస్తున్న జనాధారణను జీర్ణించుకోలేని మోడీ, అమిత్ షా లు కాంగ్రెస్ పార్టీని వంచన చేసి దెబ్బకోట్టాలని కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడీనీ అడ్డుపెట్టుకొని రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా మా కాంగ్రెస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయకపోతే కాంగ్రెస్ కార్యకర్తలుగా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా



బీజేపీ అనుసరిస్తున్న అధికార దుర్వినియోగ, అక్రమ క్షకసాధింపు చర్యాలను గల్లీ నుండి ఢిల్లీ వరకు ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ కొరిమి రాజు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగిరాల రాజు, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉడుతా జయంత్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు నముండ్ల వినోద్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు, నాయకులు నక్క రాజు, మీసం రాకేష్, ఉడుత వేణు, తాళ్లపల్లి రాజు, రాజ వర్ధన్ రెడ్డి, దూది ఎల్లారెడ్డి, లంకల భాస్కర్, అనుపటి విజయ్ కుమార్, హరిబాబు, మంద శ్రీకాంత్, మేడిపల్లి అనిల్, మందల తిరుపతిరెడ్డి, గుడిమళ్ల మల్లేశం, బాపురెడ్డి, ఎగుర్ల పెద్ద రాములు, చిన్న రాములు, పట్నం కనకయ్య, భాజావేణి శ్రీనివాస్, మహిళా నాయకురాలు సింగిరాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత, సమయపాలన కు నిదర్శనం మామిండ్ల మురళి: ఏం ఈ ఓ. సారయ్య



నర్సంపేట ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణం లోని జడ్ పి స్ స్ మాడల్ పాఠశాల ఉపాధ్యాయ మామిండ్ల మురళి పదవి విరమణ కార్యక్రమానికి ఎంఈఓ. కొర్ర సారయ్య, మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ లు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శాంతకుమారి గారు అధ్యక్షత వహించగా వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు గుంటి రాంచందర్,ఈదునూరి రవీందర్ రెడ్డి, ఎస్.కె సర్దార్, నెల్లూట్ల భాస్కర్,రిటైడ్ ఎంఈఓ గండి లింగయ్య, సోమేశ్వర్,కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయ నందగోపాల్, శ్యామ ప్రసాద్,ఉపాధ్యాని ఉపాధ్యాయ లు పాల్గన్నారు.

## ఐకేపీ కేంద్రం ప్రారంభం



మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 17, (తెలంగాణ పత్రిక)మునగాల మండల కేంద్రం, మొద్దుల చెరువు స్టేజి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మునగాల తహసిల్దార్ వి.ఆంజనేయులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, ఏఈఓ లు రమ్య తేజ, భవాని నాగు, మాజీ వైస్ ఎంపీపీ కె బుచ్చి పాపయ్య, మండల పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు, వేనేపల్లి వీరబాబు, సుంకరి పిచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదరావ్, నారాయణ గూడెం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఐకెపి నిర్వాహకులు కిన్నెర సామ్రాజ్యం, నాగరాణి జయశ్రీ అశ్విని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సోనియా, రాహుల్ గాంధీ లను ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు చంపాలని చూస్తున్నారు జగ్గారెడ్డి

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..:సోనియా గాంధీ రాహుల్ గాంధీ లను ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు చంపడానికి కుట్రలు పన్నుతున్నారని సంగారెడ్డి ఏ ఎస్ సి సి అధికార ప్రతినిధి జగ్గారెడ్డి ఎన్నికల్లో దీటుగా ఎదుర్కోలేక అనేక విధ్వంస కార్యకలాపాలు చేస్తూ బిజెపి ప్రభుత్వం ఏం చేస్తుందని ఆయన డిమాండ్ చేశారు. అడ్డు వచ్చిన వాళ్లను అంతం చేయడమే బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యకర్తల నిజస్వరూపమని ఆయన చెప్పారు. ఇలాంటి అప్పుడు ప్రతి గ్రామంలో ప్రతి జిల్లాలో ప్రతి మండలాల్లో తిరిగి వారి యొక్క ఓటు బ్యాంకును తెచ్చుకోవాలి కానీ ఇలాంటి దుర్ఘటన పాల్పడడం నేరమని ఆయన తెలిపారు.. కుర్చీల మీద కూర్చుండి పాలన చేసి వారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని బిజెపి ప్రభుత్వం కుర్చీల మీద కూర్చుండి పాలన చేస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటిది కాదు, ఏ రాష్ట్రం వెళ్లిన ఈ జిల్లాకు వెళ్లిన ప్రతి ఒక్క ఎమ్మెల్యే గాని ప్రతి ఒక్క ఎంపిటిసి జడ్పిటిసి గాని విలీలలో తిరుగుతూ వారి యొక్క సంక్షేమ పథకాలను అందించడంలో ముందుగా ఉంటున్నారని ఆయన తెలిపారు. ఇలాంటి కుట్రలు పనడంలో బిజెపి ముందంజలో ఉంటుందని ఆయన తెలిపారు ఇలాంటి కుట్రలకు భయపడేది లేదని ఆయన సవాల్ విసిరారు.



# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 17, (తెలంగాణ పత్రిక)మునగాల మండల కేంద్రంలో గుర్తు తెలియని మృత దేహం గుర్తించినట్లు మునగాల ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గత నాలుగు రోజుల క్రితం వచ్చిన గాలి దుమ్ములకు మునగాలకు చెందిన తూముల వీరస్వామి పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ నుండి వచ్చిన ఎల్ టి వైర్లు తెగి కింద పడిపోయాయి. మరుసటి రోజు దానిని చూసి ట్రాన్స్ఫార్మర్ను ఆపు చేయించినారు. గురువారం సుమారు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో హార్వెస్టర్ తో పొలం కోపిస్తుండగా హార్వెస్టర్ డ్రైవర్ లంకెల రాకేష్ గుర్తు తెలియని మృతదేహం పొలంలో ఉందని అతని వయస్సు 30 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని కుళ్ళిపోయి దుర్వాసన వస్తుందని పొలం యజమాని తూముల వీరస్వామికి తెలియజేశారు. వీరస్వామి వెంటనే పొలంలో కరెంటు వైర్లు నాలుగు రోజుల క్రితం కరెంటు ఎల్టీ లైన్ తెగిపడి ఉన్నాయని అట్టి కరెంట్ తీగల షాక్కు గురై చనిపోయి ఉండవచ్చని పోలీసులకు సమాచారం ఇచ్చినారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతుడు జీన్స్ ప్యాంటు, టీ షర్టు ధరించి యున్నాడు. మృతుడికి సంబంధించిన ఏమైనా సమాచారం తెలిసినట్లు అయితే క్రింది నంబర్స్ కి సమాచారం ఇవ్వగలరు. మునగాల ఎస్ఐ 8712686048.సి ఐ మునగాల 8712686011

## భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం

# పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం తాడ్వాయి మండలం కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమము లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇంచార్జ్ సురేష్, , ఎంపిడిఓ సుమన వాణి, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జే.ఎం.జే పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే







యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17 యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో గురువారం నాడు యూకేజీ పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం జరిగింది. ఈ గ్రాడ్యుయేషన్ డే పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జయా భార్గవి అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మరియు ప్రత్యేక అతిథిగా కరస్పాండెంట్ సిస్టర్ అనీస్ లు హాజరై విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు అందరూ తమ పిల్లల పట్ల ఎంతో శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులు పిల్లలు పుట్టినప్పటి నుండి వారి కోసం ఎంతో శ్రమించి పాఠశాల వయస్సు రాగానే ఏ పాఠశాలలో చేర్పించాలని ఎంతగానో అన్వేషించి వారి బడ్జెట్ ను బట్టి ఆ యొక్క పాఠశాలను ఎంపిక చేర్పిస్తారని, కానీ అంతటితో మీ బాధ్యత పూర్తి కాలేదని ప్రతిరోజు పాఠశాలలో చెప్పే విషయాలని ఇంటికి రాగానే రాపించి చదువుపించాలని పాఠశాల యాజమాన్యం తల్లిదండ్రులు కలిసి విద్యార్థుల భావి భవిష్యత్తుకు పూల బాటలు వేయాలని తల్లిదండ్రులను కోరారు. అలాగే చిన్నారులు జే.ఎం.జే ఆకారంలో నిలబడి అందరిని ఆకట్టుకున్నారు. సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భువనగిరిలో జరుగు యువచైతన్య

# సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

### యండి. సలీం,డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17 :భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న యువచైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ ను స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద డివైఎఫ్ఐ భువనగిరి పట్టణ కమిటి ఆద్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, సైకిల్ యాత్ర కోఆర్టినేటర్ యండి. సలీం మాట్లాడుతూ..డ్రగ్స్,గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ పారదోలాలని, ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ,యువతను చైతన్యం చేస్తూ,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తూ,జిల్లా వ్యాప్తంగ సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుంది. ఈ సైకిల్ యాత్ర ఏప్రిల్ 14 వ తారీఖు నాడు నారయణపురం మండలం పుట్టపాక గ్రామంలో ప్రారంభమయి ప్రతి గ్రామాన్ని తిరుగుతు 18 వ తారీఖు నాడు భువనగిరి జిల్లా కేంద్రానికి రావడం జరుగుతుంది.ఈ సందర్భంగ ప్రిన్స్ కార్నర్ వద్ద జరుగు సభ నిర్వహించడం జరుగుతుంది.ఈ సభకు డి వై ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగం టి వెంకటేష్ హజరవుతున్నారని అన్నారు. వామపక్షవాదులు, ప్రజాసంఘాల నాయకులు అందరు హజ్రై యాత్రకు తమ మద్దతు తెలియజేయాలని కోరారు.డి వై ఎఫ్ ఐ జిల్లా నాయకులు షేక్ రియాజ్, సాయికుమార్, యండి.సోహేల్,యండి. సాజిద్,నేహాల్ పాల్గొన్నారు.

## వరంగల్ సభ విజయవంతం కోరుతూ

# నేడు రాజపేటలో టిఆర్ఎస్ సమావేశం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17 ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాంతాల అభివృద్ధి కొరకై ప్రతి ఒక్క టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పోరాటం చేయాలని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ కోరారు.గురువారం రాజపేటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.రాజాపేట లో 18వ, తేదీ శుక్రవారం బి.ఆర్.ఎస్.పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే రజతోత్సవ భారీ బహిరంగ కోసం రాజాపేట చెలిమెడి ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశం 18వ తేదీ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ కుటుంబ సభ్యులందరూ పెద్ద ఎత్తున సమావేశానికి హాజరు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సెక్రటరీ సంధిల భాస్కర్ గౌడ్, అంకతి సుదర్శన్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడద వీరేశం, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్,కర్ల కర్ణాకర్ రెడ్డి,గంధ మల్ల సురేష్, అంకతి నరసయ్యపాల్గొన్నారు.

# డిజె సాంప్రదాయానికి స్వస్తి చెప్పండి జిల్లా ఎస్పీ

### - సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలు నిర్వహించుకోవాలి:రావుల గిరిధర్ ఐపీఎస్



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లాలో శుభకార్యాలలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే నిషేధం. జిల్లాలోని డీజే యజమానులకు అవగాహన నిర్వహించిన ఎస్పీ, ప్రజలు డిజె సౌండ్ సిస్టమ్ సాంప్రదాయానికి స్వస్తి పలకాలని చిన్నపిల్లలు, వృద్ధులు, గుండె జబ్బు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ శబ్దాలతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధిస్తున్నామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశ భవనంలో జిల్లాలోని అన్ని మండలాల డీజే యజమానులు, నిర్వాహకులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అధిక శబ్ద తీవ్రత గల డిజె సౌండ్ సిస్టమ్ ను పెళ్ళిళ్ళు, శుభకార్యాలు, ర్యాలీలో ఉపయోగించడం వల్ల అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అందరికీ తెలుసనీ ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు ఈ డీజే సంపదాయానికి అలవాటు పడి తప్పతాగి విచ్చలవిడిగా చిందులు వేయడం ఒక ఫ్యాషన్ గా మారిందని ఆయన వివరించారు. సాంప్రదాయ బద్దంగా జరగాల్సిన పెళ్ళిళ్ళు శుభకార్యాలలో కూడా డీజే సౌండ్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా మారిందని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు, ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అంతే కాక సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై వనపర్తి జిల్లా పరిధిలో ఊరేగింపుల్లో డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్, బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ జిల్లా ఎస్పీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నిబంధనలు, ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘిస్తే (బిఎన్ఎస్ ) 223, 280, 292, 293, 324, %దీమీూ% 152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్ 15 కింద కేసులు నమోదు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. ఈ నిషేధిత ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్లు జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ, కృష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, ఎలక్ట్రానిక్ సౌండ్ సిస్టమ్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే ప్రతి ఒక్కరికి భూదార్ కార్డు

### -వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి




వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 తెలంగాణ పత్రిక: ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం ఖిల్లా గణపురం, పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు –2025 చట్టం గురించి, అందులోని ముఖ్యాంశాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను రైతులకు వివరించారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు, మేధావులు, నాయకులు సహా అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూ భారతి చట్టం 2025 ను రూపొందించి అమలులోకి తెచ్చిందని చెప్పారు. గతంలో అమల్లో ఉన్న ధరణి కారణంగా రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంతో అన్ని వివాదాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు. చట్టంలో ఉన్న నియమాలను అమలు చేయడంలో రెవెన్యూ అధికారులది కీలక పాత్ర అని, కాబట్టి వారు ఈ చట్టాన్ని అమలు చేయడంలో వారికి ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా ఉంటుందో, అదేవిధంగా ఈ భూభారతి చట్టం ద్వారా ప్రతి ఒక్క భూమికి భుదార్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇవే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందిస్తుందని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు సైతం కట్టించేందుకు వేగంగా అడుగులు ముందుకు వేస్తుందని అన్నారు. రాజీవ్ యువ వికాసంతో యువతకు స్వయం ఉపాధి బాటలు వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతేకాకుండా, మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించడం, మహిళా సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి ఆర్టీసీ లో పెట్టించి మహిళల్ని వాటికి యజమానులను చేస్తుందన్నారు. విద్యార్థుల చదువు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వానిది రాజకీయ కక్ష సాధింపు చర్య..!

### - బీజేపీ ఈడి, సీబీఐ ల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడుపుతుంది.- దేశ అభివృద్ధి కోసం కుటుంబాన్ని త్యాగం చేసింది గాంధీ కుటుంబం.- హుస్నాబాద్ లో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్




హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) దేశం కోసం ప్రాణాలు అర్పించి దేశంలో ప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించి ప్రాణాలు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అవినీతికి పాల్పడదల్చుకుంటే వారి చేతిలో ఉన్నటువంటి అధికారం ఎప్పుడో ఉపయోగపడేదని కానీ దేశ అభివృద్ధి కోసమే త్యాగం చేసిన కుటుంబం గాంధీ కుటుంబం అని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను గురువారం ఉదయం పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ పార్టీ బలపడుతుందో బీజేపీ బలహీన పడే సందర్భంలో పార్లమెంట్ లో బయట నరేంద్ర మోడీ జవాబు చెప్పలేక వ్యతిరేకత వస్తున్న సందర్భంలో కాంగ్రెస్ నాయకత్వాన్ని వేధింపులతో గురి చేస్తుందని ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగమేనని 80 సంవత్సరాలు ఉన్న సోనియా గాంధీ గారి పై ఇలాంటి వేధింపులు సరైంది కాదని నేషనల్ హెరాల్డ్ పత్రిక ఆరోజు స్వాతంత్రం కోసం పోరాడిందనిమంత్రి గుర్తు చేశారు బీజేపీ ఈడి , సీబీఐ ల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడుపుతుందని మిత్రపక్షాలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా ప్రత్యర్థులను కక్ష సాధింపు ధోరణి మంచిది కాదని రాజకీయంగా ఎలాంటి మచ్చలేని కుటుంబాన్ని దేశ స్వాతంత్రం కోసం పోరాడిన కుటుంబాన్ని ఇలా వేధించడం సరికాదు వారికి దేశం మొత్తం అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి , సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతితో సమస్యలు పరిష్కారం

## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



గరిడేపల్లి:ఏప్రిల్17(తెలంగాణ పత్రిక) భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. గురువారం హుజూర్ నగర్ డివిజన్ పరిధిలోని గరిడేపల్లి మండల కేంద్రంలోని రామకోటయ్య ఫంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని, రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని, ఇప్పుడు మండల స్థాయిలో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు 23 మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సు లు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్య కలెక్టర్ ద్వారా గానీ, కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని, సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించవచ్చు అని త్వరలో గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి (జి పి ఓ) నియమించబోతున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ఏప్రియల్ 14 న ప్రారంభించి నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుతుందని, ప్రతి జిల్లాలో ఒక్క మండలంలో అమలు చేస్తారని అక్కడ ఏమైనా సమస్యలు పరిస్కారం కాకపోతే భూ భారతి చట్టంలో మార్పులు తెచ్చి భూ సమస్యలు తీర్చుతారని, జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టం అమలు జరుగుతుందని తెలిపారు. భూమిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తారని చాలా మందికి బ్రతకడానికి భూమినే ఆధారం ఆ భూమి తమదని నిరూపించుకునేందుకు పట్టాదారు పాస్ బుక్ ఉండాలని భూ భారతి చట్టం ద్వారా 13 (బి) లకు పాస్ బుక్ నందు అలాగే 2020 అక్టోబర్ లో ధరఖాస్తు చేసుకున్న సాధాబైనమా ధరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తమని ఈ అవకాశం ధరణిలో లేదు అని తెలిపారు. గరిడేపల్లి మండలంలో సాగర్ ఎడమ కాల్వల ద్వారా నీరు పారించి అత్యధికంగా వరి పడించి నాణ్యమైన బియ్యం తయారు అవుతుందని చాలా మంది చదువుకొని ఉన్నత స్థితిలో ఉన్నారని మొదటి సదస్సు గరిడేపల్లి మండలంలో ప్రారంభించటం చాలా సంతోషగా ఉందని, రైతులు కూడా చాలా ఎక్కువ మంది రావటంతో సదస్సు విజయవంతం అయిందని తెలిపారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా వారసత్వం /పౌతి అమలు చేసేటప్పుడు గ్రామం లో నోటీసులు ఇచ్చి వారం గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చు అని ఈ అవకాశం ధరణిలో లేదని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో ప్రతి రైతు కి 1 బి అందజేస్తామని ఏమైనా తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. భూమిలకు ఆధార్ వల్లే భూధార్ అనే యూనిక్యూ నెంబర్ ఇచ్చి ప్రతి భూమికి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్డేట్ చేస్తామని తదుపరి ప్రజలు పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. రాబోయే రోజులలో భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ అధికారులు కృషి చేస్తారని తెలిపారు. సెక్షన్ ల వారీగా భూ భారతి చట్టం పై పిపిటి ద్వారా ప్రజలకి కలెక్టర్ వివరించారు. సదస్సుకు వచ్చిన రైతులు నూతన చట్టం పట్ల చప్పట్లలతో తమ హర్షం వ్యక్తం చేశారు. తమ భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయనె నమ్మకం కలుగుతుందన్నారు. ధరణిలో చాలా సమస్యలు ఉన్నాయని ప్రజలు కలెక్టర్ కార్యాలయ చుట్టూ తిరిగారని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూ భారతి చట్టం ఏప్రియల్ 14 నాడు ప్రారంభం జరిగిందని సాధాబైనామా ధరఖాస్తులు ధరణిలో పరిస్కారం కాలేదని భూ భారతిలో సాధాబైనామ అమలు, విస్తీర్ణం లో మార్పులు చేర్పులు, సర్వే నెంబర్ మార్పులు లాంటివి అమలు చేయవచ్చు అని తెలిపారు. రెవిన్యూ ప్రక్షాళన లో భాగంగా జిల్లాలో 279 మంది గ్రామ పరిపాలన అధికారులు రాబోతున్నారని వారితో పలు సమస్యలు గ్రామ స్థాయిలో పరిస్కారం అవుతాయని తెలిపారు. ఈ చట్టంలో రైతుల భూమి రికార్డులలో భద్రంగాః ఉంటుందని, రైతులకి భూమినే ప్రధానమైనదని ధరణి పై 15 నెలలు కష్టపడి కమిటీ పటిష్టమైన చట్టం రూపొందించారని రైతులకి భూ భారతి అప్త మిత్రుడిగా ఉంటుందని తెలిపారు. జిల్లా ఎస్పి నరసింహ మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రజలకి గ్రామ స్థాయి లో అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహించటం జరుగుతుందని భూ పరిపాలన లో సమస్యలు పరిష్కరించేందుకు సమగ్రమైన చట్టం రూపొందించటం చాలా అద్భుతం అని తెలిపారు. ప్రజలు భూమి హద్దులు వద్ద ఘర్షణ పడి కొట్లాటకి పోయి ప్రాణాలు కోల్పోయి అనవసరంగా రౌడీ షీట్, పి డి యాక్ట్ నమోదు అవుతాయని ఎ సమస్య ఉన్న రెవిన్యూ అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ శ్రీనివాసులు, తహసీల్దార్లు కవిత, నాగార్జున రెడ్డి, సైదులు, కమలాకర్, మంగా, జ్యోతి, సురేందర్ రెడ్డి, గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాం రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు షేక్ చాంద్ మియా, పాకాల పరమేష్, బల్దూరి సందీప్, పి ఎ సి ఎస్ చైర్మన్లు సత్యనారాయణ, సుధాకర్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దివ్యాంగుల సౌండ్ సిస్టంతో లైబ్రరీ భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్



సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి జిల్లాలో కేంద్రీ యా గ్రంధాలయంలో దివ్యాంగుల కోసం సౌండ్ సిస్టంతో కలిగిన అన్ని విధాలుగా పని చేసినట్లు దివ్యాంగులకు సమకూర్చే విధంగా నూతన భవనాన్ని ఏర్పాటు జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. ఇలాంటి ఏర్పాట్లు ఇలాంటి సదుపాయాలు చేయడం జిల్లాలో అందరికీ అందుబాటులో ఉంటాయని ముందుగా దివ్యాంగులకు సౌండ్ సిస్టం విధానం అమల్లోకి వస్తే ప్రశాంతమైన వాతావరణంలో వారు గ్రంధాలయంలో చదువుకోవాల్సి ఉంటుందని ఆమె తెలిపారు, జిల్లాలో ఉన్నటువంటి అన్ని గ్రంథాలయాల కంటే సంగారెడ్డి లో ఉన్నటువంటి గ్రంథాలయం గణనీయంగా పనిచేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు అందరూ పాల్గొన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు వివిధ అధికారులు పాల్గొని అన్ని విధాల ఏర్పాట్లను చూసుకుంటామని తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావు ను కలిసిన చింత సాయినాథ్

సదాశివపేట, ఏప్రిల్ 17, (తెలంగాణ పత్రిక)సదాశివపేట పట్టణంలో ఈనెల 20వ తేదీన సుహాసిని పూజ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి హరీష్ రావు గారు హాజరు కావాలని ఆ సంఘం సభ్యులు హరీష్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు...కార్యక్రమంలో యువజన సంఘం ప్రెసిడెంట్ నాగేష్, నాగనాథ్, వేణు, రమేష్ , సతీష్, రాజు, మల్లేశం, రవి, సంతోష్, వంశీ, అజయ్, అభిలాష్, రాము ,జగన్ ,కిరణ్, సంతోష్ తదితరులు ఉన్నారు..

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) భువనగిరి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీల ఏకగ్రీవ ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17 :టీయూడబ్ల్యూజే (ఐజేయు) భువనగిరి ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భువనగిరి మల్లేశం,జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు ఎలిమినేటి జహంగీర్ సమక్షంలో నూతన కమిటీలను ఎన్నుకున్నారు. యూనియన్ బలోపేతానికి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీలు కృషి చేయాలని అన్నారు.తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఉత్తమ జర్నలిస్టు ఉగాది పురస్కారాన్ని అందుకున్న సీనియర్ జర్నలిస్ట్,జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యుడు జీవి శ్రీనివాస్(ఈనాడు శీనన్న) ను సత్కరించారు.ప్రింట్ మీడియా కమిటీ అధ్యక్షుడిగా మరికొండ మల్లేశం, ఉపాధ్యక్షులుగా చింతపందు రాజు,ఎండి సుజాయుద్దీన్, గుర్రాల శివ,ప్రధాన కార్యదర్శిగా కందుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా సోమ రాజిరెడ్డి,గోపే మహేష్,ఎండి జాకీర్, కోశాధికారి జి శ్రీధర్,కార్యవర్గ సభ్యులుగా ఎండి మహమూద్,బి శ్రీనివాస్ రెడ్డి, ఎండి సలావుద్దీన్,గాయపాక శివకుమార్.ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ అధ్యక్షుడిగా పాములపర్తి లక్ష్మీనారాయణ చారి, ఉపాధ్యక్షులుగా ముద్దం ఉదయ్ కుమార్ రెడ్డి,మాడుగుల శంకర్,ఎండి ముజీబ్ పటేల్,ప్రధాన కార్యదర్శిగా శ్రీ చరణ్,సహాయ కార్యదర్శులుగా మెరుగు అనిల్,కూరెళ్ళ శ్రీనివాస చారి,వీరెల్లి రమేష్,కోశాధికారిగా నిమ్మల సురేష్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా కోనేటి చంద్రమౌళి, ఎండి ఖదీర్,మహంకాళి సురేష్,మోత్కూరు నరసింహ చారి.నూతన ఎన్నికైన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు.

## వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం







యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం వాత్సల్య క్యాంపస్ లో అంగరంగ వైభవంగా జరిగింది.ఫౌండర్ స్వర్గీయ దరిపల్లి అనంతరాములు%ఎ%చిత్రపటానికి నివాళులర్పించి కార్యక్రమాన్ని ఆరంభించారు.ఈ సందర్భంగా వాత్సల్య పాలిటెక్నిక్ విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఉద్దేశించి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ వాత్సల్య కళాశాల విద్యార్థులు సాంకేతిక విద్యతోపాటు వినయ విధేయతలు కలిగి ఉంటారని వారు ఎంచుకున్న ఇంజనీరింగ్ బ్రాంచ్ లో అన్ని రంగాలలో సుస్థిర స్థానం సంపాదించుకుంటారని ఈ వీడ్కోలు సమావేశం ఉద్దేశించి అన్నారు.డిప్లమా ఇన్ ఇంజనీరింగ్ కోర్సులు చేసిన తర్వాత డైరెక్ట్ సెకండ్ ఇయర్ లాటరల్ ఎంట్రీ ద్వారా నేరుగా ఇంజనీరింగ్ సెకండియర్ లో చేరి బీటెక్ కోర్సు పూర్తి చేయవచ్చు అన్నారు.అలాగే డిప్లమా కంప్లీట్ అయిన తర్వాత మంచి ఉద్యోగ అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని చెప్పారు.ప్రతి సంవత్సరము వాత్సల్య కళాశాలలో నిర్వహిస్తున్నటువంటి క్యాంపస్ సెలక్షన్లలో తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఆన్ క్యాంపస్ మరియు ఆఫ్ క్యాంపస్ సెలక్షన్లలో విజేతలుగా ముందుంటున్నారని అన్నారు.విద్యార్థులు సాంకేతిక విద్యతోపాటు వివిధ టెక్నికల్ సింపోసీయం లలో పాల్గొనాలని,అలాగే రీసెర్చ్ రంగం వైపు అడుగులు వేయాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుంది కానీ వాత్సల్య కళాశాల విద్యార్థులలో అన్ని రకాల టాలెంట్లు, సృజనాత్మకత కలిగి ఉన్నారని వాటిని ఇంకా మెరుగు పరుచుకోవాలని అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ..కాలేజీ విద్య పూర్తి అయిన వెంటనే ఉద్యోగాల కల్పనకు ప్రతి సంవత్సరం జాబ్ మేళా నిర్వహిస్తున్నామని,విద్యార్థులందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నామని అన్నారు.తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా సంతోషం ఫిలిం మ్యాగజైన్ ఎడిటర్ 'వైరల్ స్టార్ ' సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో నటిస్తున్న "వీరాభిమాని" సినిమా రచయిత మరియు దర్శకులు దోమకొండ రాంబాబు,ఎడిటింగ్ %ఌ% గ్రాఫిక్ వర్క్స్ వంశీ పెళ్లూరి వాత్సల్య కళాశాల విద్యార్థినీ,విద్యార్థుల సమక్షంలో వీరాభిమాని సినిమా పోస్టర్ ని వాత్సల్య కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్,ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి వి రెడ్డి,ఎకాడమిక్ ఇంచార్జ్ గొల్లపెల్లి సురేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు రామాంజనేయులు, నరేందర్ రెడ్డి,వెంకటేష్, శృతి, నర్మదా,నాగ మల్లేష్, కరుణాకర్, భవాని, మనీషా, పరమేశ్వరి, రేఖ, ప్రగతి నాన్ టీచింగ్ స్టాఫ్ గోపాలకృష్ణ,శంకర్,స్నాపిక,కావ్య కల్పన, వీరాభిమాని ఫిలిం డైరెక్టర్ దోమకొండ రాంబాబు, ఎడిటింగ్ %ఌ% గ్రాఫిక్ వర్క్స్ వంశీ పెళ్లూరి మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పల్లె పల్లె కదులుదాం గులాబీ దండును తరలిద్దాం.. వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం..

### - కేసీఆర్ 10 సంవత్సరాల పరిపాలన కాలం స్వర్ణ యుగం
### -గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 17,(తెలంగాణ పత్రిక): ఈ నెల వరంగల్ లో జరిగే గులాబీ పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దామని బిఆర్ఎస్ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గజ్వేల్ మండలంలోని శోభ గార్డెన్లో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ మండల స్థాయి సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం లోని ప్రతి ఊరు, వాడనుండి ఉప్పెనల గులాబీ దండు కదిలి వరంగల్ సభను భారీ ఎత్తున విజయవంతం చేయాలని గులాబీ సైనికులకు దిశా నిర్దేశం చేశారు. గత కేసీఆర్ 10 సంవత్సరాల పరిపాలన కాలం స్వర్ణ యుగము అన్నారు. గజ్వేల్ మండలం నుండి భారీ ఎత్తున తరలిరావాలన్నారు. వరంగల్లో జరిగే రజతోత్సవ తెలంగాణ రాష్ట్రానికి ప్రతిష్టాత్మకమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుండెల్లో రైళ్లు పరిగెత్తే విధంగా వరంగల్ సభ ఉంటుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.ప్రజలను చైతన్యవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. రాజకీయాలు అంటే జేబులు నింపుకోవడం, అవినీతికి పాల్పడటం, అందుబాటులో లేకపోవడం అని కాదన్నారు. నాయకుడంటే ప్రజలకు సేవ చేసే విధంగా ఉండాలి ప్రజలకు అందుబాటులో ఉండాలి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అబద్ధపు పునాదుల మీద ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 15 నెలల కాలంలో హామీలను తుంగలో తొక్కిందన్నారు. 6 గ్యారంటీలను విస్మరించిందన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ సభ వద్దకు చేరుకొని కేసీఆర్ చెప్పే ప్రసంగాన్ని విని ఆ మాటలు గ్రామాలలో చర్చకు పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ప్రశ్నించాలని తెలిపారు.

## నాగులపల్లి ప్రాథమిక పాఠశాల కరపత్రం విడుదల



సదాశివపేట, ఏప్రిల్ 17,( తెలంగాణ పత్రిక)-ఎన్.శంకర్,మండల విద్యాధికారి, సదాశివపేట మండలం. ఈరోజు సదాశివపేట పట్టణంలో భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సులో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి టిజిఐఐసి చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి చేతుల మీదుగా సదాశివపేట మండలంలో గల నాగులపల్లి ప్రాథమిక పాఠశాల యొక్క కరపత్రాన్ని విడుదల చేశారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మరియు భూభారతి జిల్లా నోడల్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో సరస్వతి, ఎంపీడీవో లక్ష్మి ,సిడిసి చైర్మన్ రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు , మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్ , పూర్ణ కృష్ణ, ప్రధానోపాధ్యాయులు జయకృష్ణ, ప్రవీణ్ కుమార్, నాగులపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

### - ఐఎన్‌టిఎస్ఓ ఒలంపియాడ్ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థులు-
### విద్యార్థులను అభినందించిన హుస్నాబాద్ సిఐ కే శ్రీనివాస్



హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి తమ లక్ష్యాన్ని సాధించడానికి అహర్నిశలు కృషి చేయాలని హుస్నాబాద్ సీఐ కే శ్రీనివాస్ అన్నారు గురువారం ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలంపియాడ్ తుది పరీక్షలో హుస్నాబాద్ శ్రీ చైతన్య విద్యార్థులు తమ ప్రతిభనుకనబరిచినందుకు వారిని అభినందించారు. ఈ పరీక్షలో 96 మంది విద్యార్థులు వివిధ రకాల బహుమతులతో పాటు, బంగారు పథకాలు,మెరిట్ సర్టిఫికెట్స్ ను సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ డి.రాము తెలిపారు.7వ తరగతి చదువుతున్న ఏ. మోక్షిత ప్రియ మొదటి బహుమతిగా లేనోవో ట్యాబ్ ను, 8వ తరగతి చదువుతున్న పి.అభినయ,6వ తరగతి చదువుతున్న బి. అక్షిత్ బంగారు పథకాలతో పాటు మెరిట్ సర్టిఫికెట్లు సాధించారని తెలిపారు. ఈ బహుమతులను మండల ఎంఈఓ బండారి మనీలా, సీఐ కొంద్ర శ్రీనివాస్, ఎస్సై తోట మహేష్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రధానం చేశారు. అదేవిధంగా శ్రీ చైతన్య సంస్థల జిల్లా జోన్ ఏజీఎం మధుసూదన్ రెడ్డి విద్యార్థులను అభినందించి, ఇటువంటి ఫలితాలు ఒక శ్రీ చైతన్య పాఠశాల కి చెందిన విద్యార్థులకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాంబాబు, డీన్ కృష్ణవేణి, సి బ్యాచ్ ఇన్చార్జి శ్రీశైలం, శ్రీవాణి , ఉపాధ్యాయులు కె.వినీత, టి. లహరి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కల్గకుండా వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు

- దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్.
- శృంగేరి పీఠం అనుమతులు తీసుకుని జూన్ నుంచి ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభిస్తాం.
- వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని పత్రిక సమావేశం నిర్వహించిన దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ.





వేములవాడ, ఏప్రిల్, 17, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి భక్తులకు ఇబ్బందులు కల్గకుండా వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు.గురువారం వేములవాడ లో పర్యటించిన దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఈఓ వినోద్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పాత్రికేయులతో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ దేవాలయ ఆలయ అభివృద్ధి కోసం 38 కోట్ల ప్రకటించారని అన్నారు. ఆగమ శాస్త్రం, వాస్తు అంశాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఆలయం పునః నిర్మాణం చేపట్టాలని కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తీర్ణం అభివృద్ధి కోసం ప్రభుత్వం 76 కోట్ల , అన్నదాన సూత్రానికి 35 కోట్ల మంజూరు చేసిందని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి సమాంతరంగా జరగాలని లక్ష్యంతో రోడ్డు వెడల్పు పనులకు 47 కోట్ల నిధులు మంజూరు చేసిందని అన్నారు. అన్నదానం సత్రం నిర్మాణ పనులకు టెండర్ పూర్తి చేసామని అన్నారు. శృంగేరి పీఠాధిపతుల అనుమతి, ఆశీర్వాదం తీసుకొని ఆలయ అభివృద్ధి పనులు చేపడ్తున్నామని అన్నారు. రాబోయే నెలలో రొడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా స్వామివారికి జరిగే పూజలు ఎక్కడ ఆటంకం కలగదని, ఆగమ శాస్త్రం ప్రకారం పూజలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. స్వామి దర్శనం కోసం వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగించేందుకు, భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.శృంగేరి పీఠం అనుమతులు తీసుకున్న తర్వాత ఆలయ అభివృద్ధి పనులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి జూన్ నెలలో ఆలయ పునర్నిర్మాణం పనులు ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని అన్నారురాజన్న భక్తులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు.ఈ సందర్భంగా భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనం కల్పించే స్థలాలను పరిశీలించారు. ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం, అభిషేకం మండపం, కోడె కట్టుట, క్యూ లైన్ తదితరు ఆర్జిత సేవల కోసం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థపతి వల్లినాయగం, ఆర్కిటెక్ సత్యనారాయణ, ఈఓ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘు నందన్, ఆర్అండ్ బీ సీఈ బిల్డింగ్స్ రాజేశ్వర్ రెడ్డి, ఆర్ అండ్ బీ సీఈ ఎలక్ట్రికల్ లింగారెడ్డి, ఆర్ అండ్ బీ ఎస్ఈ బీ లక్ష్మణ్, జిల్లా ఈఈ వెంకట రమణయ్య, ప్రధాన అర్చకులు ఉమేష్ శర్మ, ఉప ప్రధాన అర్చకులు నమిలికొండ రాజేశ్వర శర్మ, శరత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ వద్ద చలివేంద్రం ఏర్పాటు



వేములవాడ,ఏప్రిల్,17, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు కార్మిక శాఖ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ కార్మికులు ఎండాకాలంలో ఎండ తీవ్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎండ తీవ్రతకు గురికాకుండా కొన్ని సలహాలు సూచనలు చెప్పారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఎండ ఎక్కువగా ఉన్న రోజుల్లో గొడుగు తప్పనిసరి వాడాలని దూదితోనేయబడిన తెలుపు లేదా లేత రంగు గల పరుచోటి వస్త్రాలను ధరించాలని నెత్తిపై టోపీ లేదా రుమాలు పెట్టుకోవాలని ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు నీరు ఎక్కువగా సేవించాలని ఉప్పు కలిపిన మజ్జిగ చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ నీరు వెరైటేషన్ ద్రవం త్రాగవచ్చును అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగుమంటి ఎల్లారెడ్డి, సిపిఎం నాయకులు ముక్తికాంతం అశోక్, మల్లారం ప్రశాంత్, ఏఐటిసి నాయకులు కడారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## 10 వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్





ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణ 10వవార్డు లింగంపేటలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కార్యక్రమంలో భాగంగా 13 లక్షలతో నిర్మించిన బస్తి దవాఖాన ప్రారంభించి,వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యం లో టీబీ అవగాహన పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.అనంతరం జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో 10 లక్షలతో నిర్మించిన మరుగు దొడ్ల ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్.ఈ కార్యక్రమం లో డిఎంహెచ్ఓ ప్రమోద్, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్లు గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్, గోలి శ్రీనివాస్,నరేష్, డిఇ మిలింద్, ఎఇ విజయ్ ,అనిల్పట్టణనాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# లాడ్జి యజమానులు లాడ్జిలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

- లాడ్జిలలో ఉండటానికి వచ్చే వారి వివరాలు తప్పకుండా నమోదు చేయాలి.
- లాడ్జిల కేంద్రగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.
- లాడ్జీలలో తరచు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.
- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.



వేములవాడ, ఏప్రిల్, 17, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో లాడ్జీలలో బస కోసం వచ్చే వారి భద్రత దృష్ట్యా లాడ్జి యజనులు తప్పని సరిగా లాడ్జీలలో సీసీ కెమెరాల ఏర్పాటు తో పాటుగా లాడ్జీలలో బస కోసం వచ్చే వారి వివరాలు తప్పని సరిగా నమోదు చేయాలని,లాడ్జీలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.బుధవారం వేములవాడ పట్టణ పరిధిలో ఉన్న లాడ్జీలలో 10 టీమ్ లు గా ఏర్పడి 50 లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి లాడ్జీలలో సీసీ కెమెరాలు లేని 04 లాడ్జీలకు తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ ఎన్ఫోర్మెంట్ యాక్ట్ ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగిందని, అట్టి లాడ్జి యజమానులు నిర్ణిత సమయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని యెడల జరిమానా,కేసులు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లాడ్జిలలో అసాంఘిక కార్యాలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని,పోలీస్ శాఖ లాడ్జిలలో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డులు,ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండ తీసుకోని రికార్డుల నిర్వహణ ఉండాలని,లాడ్జిలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని,ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని సూచించారు.

# బ్రహ్మోత్సవాలకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు...

- శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు.

హుజురాబాద్ ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రికశ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట కరీంనగర్ జిల్లా అపర భద్రాద్రిగా పిలిచే ఈ క్షేత్రంలో 2025 సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాల ఏప్రిల్ 4వ తేదీ నుండి 16వ తేదీ వరకు అంటే 13 రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ 13 రోజులు కార్యక్రమాల్లో వేల మంది భక్తులు స్వామివార్లను దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావడం సంతోషం. ఈ 13 రోజులు ఉత్సవాల్లో భాగంగా కళ్యాణం రోజు మరియు పెద్ద వ్రతం రోజు కలుపుకొని సుమారు లక్ష మంది భక్తులు స్వామి వారి దర్శనానికి హాజరు కావడం జరిగింది. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ మరియు ధర్మకర్తల మండలి తరఫున అన్ని ఏర్పాట్లు చేసాం. ధర్మకర్తల మండలి మరియు దేవస్థాన అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించామ్. మాకు సహకరించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యనిర్వాహణాధికారి, ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది,వారికి మరియు వివిధ ప్రభుత్వ శాఖలు పోలీస్ ,రెవెన్యూ, మున్సిపల్ ,హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్ డబ్ల్యూ ఎస్ ,ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పారిశుద్ధ కార్మికులు విద్యుత్ శాఖ మంచినీరు సప్లై, ఫైర్ సిబ్బంది, మజ్జిగ పంపిణీ చేసిన వారు, సేవా సమితి మహిళలకు, ప్రతి ప్రభుత్వ విభాగాల వారు తమ యొక్క సిబ్బందితో భక్తులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ఉ త్సవాలను విజయవంతం కావడానికి ప్రత్యేకంగా సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు మండల ప్రజలకు దేవస్థానం యొక్క అధికారుల సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కృప ఉండాలని ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన భగవత్ భక్తులకు



మరియు మా ధర్మకర్తల మండలికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేశ్వర్,రవికిరణ్,గోపాల్ రెడ్డి ,మలేష్,కిషన్ రెడ్డి, లావణ్యశ్రీనివాస్ ,చిరంజీవి,రామ్ రెడ్డి,నాగరాజు,మధుకర్ రెడ్డి,నారాయణ రెడ్డి,రాజేందర్,తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## కష్టజీవుల కార్మిక దినోత్సవం, మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి...



- కష్టజీవులు కార్మికులారా ఏకంకండి.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,17)బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో పత్రిక సమావేశం సందర్భంగా మే ఒకటో తేదీన జరుపుకునే మేడే దినోత్సవం మండల కేంద్రంలో కష్టజీవులతో కలిసి ఎర్రజెండాను ఎగరవేయడం జరుగుతుంది కాబట్టి ఆ రోజు ఈ మండలంలో ఉన్న గ్రామాల అన్ని రంగాల కార్మికులు హమాలీ, భవన నిర్మాణ కార్మికులు, మహిళా బీడీ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, సన్న కారు చిన్న కారు రైతులు, ఉపాధి హామీ కూలీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర రంగాల కష్టజీవులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని మండల సిఐటియు కన్వీనర్ గురజాల శ్రీధర్, పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు అనుముల రవి, కుడుదుల రవి, ఆవుల మల్లయ్య, ఎర్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠాల్లో ప్రచారమా

చరిత్ర లేనివాళ్లు చరిత్రను వక్రీకరిస్తారు. తాము లేని చరిత్రలోకి తామే అధినాయకులైనట్టు అడ్డదారిన జొరబడతారు. ఇందుకు అడ్డొచ్చే అసలు చరిత్రను తొలగించే దుష్కృత్యానికి తెగిస్తారు. పాఠ్య పుస్తకాల కాషాయీకరణ, చరిత్ర వక్రీకరణ రెండు దశల్లో జరుగుతోంది. నిజ చరిత్రకు మసిపూయడం, తగ్గించటం, తొలగించటం మొదటి దశ అయితే– తాము లబ్ధి పొందే అంశాలను పుస్తకాల పుటల్లోకి ఎక్కించటం రెండో దశ. భారతీయ జనతా పార్టీ ఏలుబడిలో 2014 నుంచి ఈ రెండు ప్రయత్నాలూ పకడ్బందీగా జరుగుతున్నాయి. జాతీయ విద్య, పరిశోధనా మండలి (ఎన్సిఇఆర్టి) ఆధ్వర్యాన ప్రచురితమయ్యే పాఠ్య పుస్తకాల్లో ఈ

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం....

- రైతు సోదరుల సంక్షేమమే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం.




హుజురాబాద్ ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పాత వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం గురువారం రోజున ప్రారంభించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సోదరుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన 15 నెలల పాలనలో రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని చెప్పక తప్పదు అన్నారు సన్నపు వడ్లు ఒక క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఎరువులు విత్తనాలు ఇచ్చిందన్నారు మార్కెట్ కు వడ్లను తీసుకువచ్చే రైతు సోదరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎండ కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వారికోసం బార్ధన్ సంచులు టెంట్లు తాటిపత్రిలు మంచినీటి వసతి మజ్జిగ ప్యాకెట్లు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు మార్కెట్ కు తీసుకువచ్చే వడ్లు 41 కిలో కన్నా ఎక్కువ తీసుకుంటే రైతులచ్చి తమ ఫిర్యాదు చేస్తే సహకార సంఘాల సెంటర్స్ మరియు ఐకెపి సెంటర్స్ వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు రైతు సోదరులు మార్కెట్ తీసుకువచ్చే సరుకును మంచిగా ఆరబెట్టి తీసుకువచ్చి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని రైతులు దళారులను నమ్మి ప్రైవేటుకు వ్యాపారస్తులకు నమ్మి మోసపోవద్దన్నారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్, జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ మల్లేశం, గ్రేట్ టు సెక్రెటరీ రాజు, మండల రెవిన్యూ ఆర్ ఐ గడ్డం శంకర్, జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం సీఈవో రవీందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఎర్రం సతీష్ రెడ్డి, అర్ధిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎగ్గెటి సదానందం, మహమ్మద్ రషీద్ పాషా, కందాల తిరుపతి, దిడ్డి శ్యాం కుమార్, నల్లగోని సతీష్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, మాదాసి సునీల్, ఎన్ రాజేశ్వర్ రావు, టి శ్రీనివాస్, ఎం సురేష్, గడ్డం దీక్షిత్,ఎం శ్రీనివాస్ రెడ్డి, మరియు నాయకులు కనపర్తి లింగారావు, అంబాల రాజు, బండారి ప్రశాంత్, మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, తదితరులు పాల్గొన్నారు.

## స్తంభంపెల్లి గంజి వాగు వద్ద నిలిచిపోయిన హై లెవెల్ వంతేన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని

**- కలెక్టర్ కు వినతిపత్రం**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,16)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్థంభంపెల్లి వద్ద గంజి వాగు వద్ద సగం లో పనులు నిలిచిపోయిన బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలని ఈరోజు స్తంభంపల్లి సుగ్రీవ టెంపుల్ నుండి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర మొదలుపెట్టి వేములవాడలో రాజన్న ఆలయంలో రాజన్న దర్శనం చేసుకొని మరియు అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో దర్శనం చేసుకుని పాదయాత్రగా కలెక్టర్,దగ్గరకి వచ్చేసరికి లోపలికి పోకుండా కలెక్టరేట్ కార్యాలయం ముందు అడ్డుకున్న పోలీసులు కొందరికి మాత్రమే అనుమతి ఇస్తాం లోపలికి వెళ్లడానికి అని వాగ్వాదం జరగగా చివరగా కలెక్టరేట్ కార్యాలయం ఏఓ రామ్ రెడ్డి, వచ్చి గ్రామస్థులు ఇచ్చిన వినతి పత్రము తీసుకొని కలెక్టర్, మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్తంభంపెల్లి మాజీ సర్పంచ్ అక్కెనపల్లి జ్యోతి కరుణాకర్, మాజీ ఉపసర్పంచ్ బొంగాని అశోక్, మాజీ ఉపసర్పంచ్ బీరవెల్లి వెంకటేశ్వరరావు, రెడ్డి సంఘం అధ్యక్షుడు ముచ్చే లింగారెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తునికి తిరుమలేష్, శాలివాహన సంఘం అధ్యక్షులు రాచర్ల రాజేష్, అంబేద్కర సంఘము ఉపాధ్యక్షులు అక్కెనపల్లి గణేష్, అక్కినపల్లి రమేష్, గొర్రె విజయ్, గౌడ సంఘం నాయకులు పులి అంజయ్య, కాసరపు మల్లేశం, ముత్యపు పరశురాములు, రెడ్డి సంఘం నాయకులు అల్లు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కందడి కిరణ్ రెడ్డి,





అంబేద్కర్ సంఘం నాయకులు అక్కెనపల్లి కార్తీక్, అక్కెనపల్లి కళ్యాణ్, అక్కని పెల్లి అజయ్ కుమార్,అక్కెనపల్లి సురేష్, అక్కెనపల్లి మోహన్ దాస్, అక్కెనపల్లి సాయి, అక్కెనపెల్లి సృజన్, చంద్రగిరి గంగయ్య, చంద్రగిరి శ్రీనివాస్, కొట్టేపల్లి నవీన్, తంగళ్ళపల్లి రామ్, పోత్తూరు శంకరయ్య, అక్కనపల్లి ప్రదీప్,

## జగిత్యాల 8 వార్డ్ లో భూమి పూజ చేసిన డా, ఎమ్మెల్యే సంజయ్ కుమార్

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17 జగిత్యాల జిల్లజగిత్యాల పట్టణ 8వ వార్డు భవానినగర్ లో 14లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం,అడువల జ్యోతి లక్ష్మణ్ ,గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య,వార్డు నాయకులు ఎల్ జీ రమేష్,గోపి,శ్రీనివాస్,భాస్కర్ రావు,మాధవ రెడ్డి,నాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి నియంత్రన పై పోలీసులు చర్యలు తీసుకోవాలి

**- వేములవాడ లో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు బి ఆర్ ఎస్వి.**



వేములవాడ,ఏప్రిల్,17, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో బి ఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ పత్రిక విలేకరులతో మాట్లాడుతు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గా పెరుగంచిన వేములవాడ పట్టణంలో గంజాయి అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయిని దానికి గత ఆరు నెలలో జరిగిన హత్యలే నిదర్శనం. వేములవాడ లో కొంత మంది యూవత చెడు మార్గలో వెళ్తు గంజాయి అమ్ముతు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారుని పోలీస్ గంజాయి పై అవగాహనా సదస్సులు నిర్వహించాలిని వేములవాడ లో పెరుగుతున్న హత్యలపై పాటిష్టవంతమైన పోలీస్ వ్యవస్థను జిల్లా ఎస్పీ తీసుకోవాలని వేములవాడ పట్టణంలో ప్రతి వార్డుల వారీగా పోలీస్ సోదలు నిర్వహించాలిని. వేములవాడ లో కొని ప్రాంతాలపై పోలీస్ నిగపెంచాలిని పాన్ షాప్ లలో నిగాపించాలని వరుస హత్యలతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారుని పిల్లల తల్లిదండ్రులు మీ పిల్లల రోజు వారి అలవాట్లపై దృష్టి పెట్టాలిని ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే మందలించలిని. గంజాయి నియంత్రనకు మావంతు కృషి చేస్తామని అన్నారు.

## కొండపాక లో ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన ఫ్యాక్స్ డైరెక్టర్ గెల్లు మల్లయ్య యాదవ్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 17. వీణవంక మండలం కొండపాక గ్రామంలో గురువారం ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవంలో మార్కెట్ డైరెక్టర్లు గెల్లు మల్లయ్య యాదవ్, చెక్క బండి శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ... రైతులు పండించిన వరి ధాన్యాలు నేరుగా సెంటర్ల వద్ద అమ్ముకోవాలని అన్నారు. సన్నారకం వడ్లకు 500 బోనస్ కూడా పొందాలని రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్లు గెల్లు మల్లయ్య, చెక్క బండి శ్రీనివాస్ రెడ్డి, ఫ్యాక్స్ సీఈవో ప్రకాష్ రెడ్డి,సెంటర్ ఇన్చార్జ్ పూదరి రమేష్,మాజీ సర్పంచ్ రాజయ్య,మాజీ ఉప సర్పంచ్ రాజకుమార్,కాంగ్రెస్ నాయకుడు ఈదునూరి పైడి కుమార్, గిరిబాబు, రైతులు పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, రాంరెడ్డి నిరంజన్



రెడ్డి,కాసర్ల అనిల్, రాచర్ల కొమురయ్య, సదయ్య, నల్లగాశ రాజయ్య,హమాలీలు రాజయ్య,సదయ్య,కుమార్, రాజయ్య గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార సంవత్సరం పైన అవగహన ర్యాలీ




రాయికల్ ఏప్రిల్ 17(తెలంగాణ ప్రతిక): అంతర్జాతీయ సహకార సంవత్సరాన్ని పురస్కరించుకొని రాయికల్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అవగాహన ర్యాలీ ని సంఘ నూతన కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సుకు సహకార సంఘాలు కృషి చేస్తుందన్నారు. అనంతరం జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సహకార అడిట్ అధికారి సత్యనారాయణ , సహకార శాఖ నోడల్ అధికారి సాయికుమార్ గౌడ్ , సంఘ ఉపాధ్యక్షులు బేతి మోహన్ రెడ్డి సంఘ డైరెక్టర్లు కుర్మ రాము, కైరం రమణ, కోల్ల నారాయణ, బోడ భూమరాజం, ఇంచార్జి సీఈఓ కటుకం జగదీశ్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువులు పెరిగిన కారణంగా...హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంచాలి...

**- హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు.. పిల్లి రవి యాదవ్..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 17.కరీంనగర్ జిల్లా హమాలి యూనియన్ సిఐటియు అనుబంధం వీణవంక మండల జనరల్ బాడీ సమావేశం, స్థానిక మండల కేంద్రంలోని బీరన్న గుడి ఆవరణలో మర్రి రవీందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ యొక్క సమావేశానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్. హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి రవి యాదవ్ హాజరై మాట్లాడుతూ..వీణవంక మండలం కేంద్రం తో పాటు మండల పరిధిలో పనిచేస్తున్న గ్రామాల హమాలి కార్మికులకు కూలిరెట్ల గడువు ముగిసిందని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలీరెట్ల ఒప్పందం మండలంలోని రైతులు,వ్యాపార యజమాన్యాలతో చర్చించి నిర్ణయించడం జరుగుతుందని, ఏప్రిల్ 11వ తేదీతో పాత ఒప్పందం గడువు ముగిసినందున తిరిగి నూతన ఒప్పందం చేయాలని ఆయన కోరారు.అనేక సంవత్సరాల నుండి కార్మికులు పనిచేస్తున్నప్పటికీ కార్మికులకు పిఎఫ్, బోనస్, ప్రమాద బీమా సౌకర్యం యజమాన్యాలు కల్పించాలని, పని ప్రదేశాలలో ప్రమాదం జరిగితే యజమాన్యాల బాధ్యత వహించాలని, హమాలీ కార్మికుల శ్రమతో ప్రభుత్వాలకు



లక్షల,కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న, హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడంలో అమాలి కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, హమాలీ కార్మికులందరికీ ప్రభుత్వం చే గుర్తింపు కార్డు ఇచ్చి, హమాలీ కార్మికుల వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేయాలని, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలైను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో, మండల నాయకులు మంత్రి రవి, రెడ్డి రాజుల కొమురయ్య, మేడుదుల శంకర్, పోతరవేన రవీందర్, నరసయ్య, కమరుద్దీన్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణం 36వ వార్డులో పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ...

ఏప్రిల్ 17 తెలంగాణ పత్రిక జగిత్యాల జగిత్యాల జిల్లా: జగిత్యాల పట్టణంలోని 36వ వార్డు చెందిన గట్ల శ్రీను తల్లి గట్ల వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఈరోజు ఎమ్మెల్సీ ఎల్ రమణ పరామర్శించినారు. వారి వెంట నాయకులు దయ్యాల మల్లారెడ్డి,గంగిపెల్లి వేణుమాధవ్,రాపర్తి గణేష్, గట్ల కిషన్, సంధారికారి ఆనందం , గట్ల రమేష్ , రుద్ర సాయి, తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**- బి ఆర్ ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పిలుపు**

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 17(తెలంగాణ పత్రిక)వరంగల్ లో ఈనెల 27న జరగనున్న బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభకు సిరిసిల్ల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు కదిలి రావాలని సిరిసిల్ల పట్టణ బిఆర్ ఎస్ అధ్యక్షుడు జిందన్ చక్రపాణి కోరారు. సిరిసిల్ల తెలంగాణ భవన్ రగుడు చౌరస్తా కలెక్టరేట్ వద్ద గురువారం బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం బి ఆర్ ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం జిందం చక్రపాణి, ఆకునూరి శంకరయ్య, గూడూరి ప్రవీణ్, జిందం కళ, వనజ, బొల్లి రామ్మోహన్, డి లక్ష్మీనారాయణ, మ్యానా రవి, అగ్గిరాములు, గుండ్లపల్లి పూర్ణచందర్, అన్నారం శ్రీనివాస్, దార్ల సందీప్, గడ్డం భగవాన్, సబ్బని హరీష్, సత్తార్, భాస్కర్ స్వాతిలతో కలిసి మాట్లాడారు. సిరిసిల్ల పట్టణం అభివృద్ధికి



నోచుకోని స్థితిలో, బీ ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో కెసిఆర్ కేటీఆర్ లు పట్టణ రూపు రేఖలు మార్చారని గుర్తు చేశారు. ప్రతి వార్డు నుండి 100 మందికి తగ్గకుండా వరంగల్ రజితోత్సవ సభకు తరలి రావాలని కోరారు. వరంగల్ సభలో తమ పార్టీ అధినేత కెసిఆర్ చేసే దిశా నిర్దేశంలో తామంతా పయనిస్తామని వచ్చే ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరడం పక్కా అని పేర్కొన్నారు.

## అసోసియేషన్ సభ్యులకే ప్లంబర్ పనులు ఇవ్వండి

**- సిరిసిల్ల పట్టణ ప్రజలను కోరిన పట్టణ ప్లంబర్ అసోసియేషన్**

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 17(తెలంగాణ పత్రిక)సిరిసిల్ల పట్టణ ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షులు జె రాజ్ కుమార్ అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం దేవరాజు లు ఉపాధ్యక్షులు ఎండి సలీం, కోశాధికారి జి ముకుందం కమిటీ సభ్యులు పి .లింగం, పి సురేష్, ఎన్ మురళి, షరీఫ్, చింతకుంట రవి, దేవదాస్ లతో కలిసి మాట్లాడారు. కూలి ధరలు, అలాగే నిత్యావసర ధరలు పెరగడం వలన ఈనెల 14 నుండి 18 వరకు తాము చేసిన సమ్మెకు సహకరించిన ఇంటి యజమానులకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో కొందరు అసోసియేషన్ లో సభ్యత్వం లేని ప్లంబర్లు కొన్నిచోట్ల ఇంటి యజమానులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు తమ అసోసియేషన్ దృష్టికి




వచ్చిందన్నారు. ఇంటి యజమానులు ప్లంబర్లకు పని ఇచ్చే ముందు వారు అసోసియేషన్ సభ్యులుగా ఉన్నారా లేదా అని ఐడి కార్డు ద్వారా నిర్ధారించుకోవచ్చని తెలిపారు. ప్లంబర్ ఐడి కార్డు ఉన్న నంబర్ నుండి ఏమైనా సమస్య వస్తే దాన్ని పరిష్కరించడానికి తమ అసోసియేషన్ కృషి చేస్తుందని తెలిపారు.

## జగిత్యాల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం లో జగిత్యాల నియోజకవర్గ పంచాయతీ రాజ్,వెటర్నరీ,హెల్త్ అధికారులతో మరియు జగిత్యాల పురపాలిక సంఘ కార్యాలయం లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.తెలంగాణ రాష్ట్రంలో మంజూరైన పల్లె దవాఖాన బస్తీ దవాఖానల పూర్తి అయిన, కావల్సిన పనుల పురోగతిపై చర్చించడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన అంగన్వాడి కేంద్రాల నిర్మాణ పనుల విషయంలో అధికారులను ఆరా తీయడం జరిగింది.జగిత్యాల నియోజకవర్గం లోని రాయికల్, జగిత్యాల, వెల్దుర్తి , తుంగూర్ ,రెచపల్లి గ్రామాల్లో పశు దవాఖానలు నూతన,అదనపు పనుల విషయం లో చర్చించడం జరిగింది.జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ లో 3 కోట్ల తో నిర్మిస్తున్నబాలసదన్ నిర్మాణ పనులను,అదనంగా ఉన్న 75 లక్షల నిధులు పనుల సద్వినియోగం పై చర్చించడం జరిగింది .జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయిన సిఆర్ఆర్ నిధులు,30కోట్ల టెండర్ ప్రక్రియ,పనులు త్వరిత గతిన పూర్తి



చేయడం పై చర్చించడం జరిగింది.జగిత్యాల మున్సిపల్ లో5కోట్ల నిధులు ఉండగా పనుల కేటాయింపు పై ,పట్టణంలో పారిశుధ్యం,త్రాగు నీరుడంపింగ్ యార్డు విషయం లో చర్చించడం జరిగింది.డంపింగ్ యార్డు నిర్వహణ,తడి పొడి చెత్త నిర్వహణ పై ప్రజలలో చైతన్య పరచడం,అమలు చేసే అవకాశం గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ ప్రమోద్, ఈఈ లక్ష్మణ్ రావు, జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్,కమిషనర్ స్పందన,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో 400 ఈత చెట్లు దగ్ధం

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో 400 ఈత చెట్లు కాలిపోయినట్లు గీత కార్మికులు గురువారం తెలిపారు తాము ఈత చెట్లపై ఆధారపడి ఉపాధి పొందుతున్నామన్నారు అగ్ని ప్రమాదం వల్ల 400 ఈత చెట్లు కాలిపోవడంతో తాము ఆర్థికంగా నష్టపోయామని గీత కార్మికులు వాపోతున్నారు ప్రభుత్వం తమను ఆదుకోవాలని గీత కార్మికులు కోరుతున్నారు



# నూతన నియామకం...

రాయికల్ ఏప్రిల్ 17(తెలంగాణ ప్రతిక):బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ గా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక,సామాజిక సేవకులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్ ను బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నలింబాద్రిగౌడ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ కు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక విప్లవం మొదలైందని,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపే దిశగా భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తానని తెలిపారు. రాజ్యాధికార సాధననే బీసీలకు అంతిమ లక్ష్యం కావాలని ఆయన పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ పిండం గంగాధర్,భోగగంగాధర్,మైనం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో పోషన్ పక్వాడా ప్రోగ్రాం

హుజురాబాద్ ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం లో గురువారం పోషన్ పక్వాడా ప్రోగ్రాం ధర్మారం వన్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వావిలాల సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జి. రమాదేవి మాట్లాడుతూ.. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు, అంగన్వాడి ప్రీ స్కూల్ పిల్లల అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, పుట్టిన బిడ్డ నుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఉచిత పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని, అలాగే గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు పోషకాహార లోపం లేకుండా గుడ్లు, పాలు, బాలామృతం, పోషక విలువలు కలిగిన భోజనం,కురుకురేలు అదిస్తూ,ఆరోగ్యవంతులుగా మారుస్తున్నామని, ప్రీస్కూల్ పిల్లలకు స్కూల్ యూనిఫామ్ ఇవ్వడం జరిగిందని, ప్రత్యేకించి ప్రీస్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని,అంగన్వాడి కేంద్రాలలో పిల్లలందరూ చురుకుగా తయారయ్యారని, పిల్లల్లో పోషకాహార నివారణకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, అనారోగ్య సమస్యలకు కిషోర్



సహకారంతో బాలికలకు ఎనీమియా టెస్టు మరియు అన్నప్రాసన కార్యక్రమం, ఐ వై సి ఎఫ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలు గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు వరంగా మారాయన్నారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు స్వప్న,ఏఎన్ఎం బీసీ నాగరాజు, మరియు టీహబ్ రోహిణి, మదర్స్ పాల్గొన్నారు.

# జమ్మికుంటకు వన్ వే ట్రాఫిక్ షురూ..

**- వన్ వే లో మొక్కజొన్న, వడ్ల కల్లాలు..**
**- వాహనదారుల్లారా ప్రయాణం జర పదిలం...?**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 17. వీణవంక నుండి జమ్మికుంట కు వెళ్లే, కరీంనగర్- జమ్మికుంట పట్టణాలను కలిపే నాలుగు వరుసల ప్రధాన రహదారి వీణవంక - జమ్మికుంట వరకు వన్ వే ట్రాఫిక్ గా మారింది. ఒకవైపు వాహనాల రాకపోకలు నడుస్తుండడం.. మరోవైపు రైతులు ఇష్టానుసారంగా రోడ్డును పూర్తిగా బ్లాక్ చేసి నర్సింగాపూర్ నుండి మొదలుకొని, ఆబాధి జమ్మికుంట వరకు ఒకవైపు రోడ్డును పూర్తిగా ఆక్రమించి, వరి ధాన్యాన్ని, మొక్కజొన్న కంకులను ఆరబోసి, జమ్మికుంటకు వన్ వే ట్రాఫిక్ గా మార్చారు. గ్రామ గ్రామాన ఆర్ అండ్ బి రోడ్లపై రైతులు మొక్కజొన్న, వడ్లను ఆరబోయడం వల్ల, వాహనాల రాకపోకలతో గ్రామస్తులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంవత్సరాలు గడుస్తున్న వీణవంక- నర్సింగాపూర్ గ్రామాల మధ్య రోడ్డు పనులు పూర్తికాక కంకరలో వాహనదారులు సతమతమవుతూ, గమ్యాన్ని చేరే ప్రయత్నంలో, నర్సింగాపూర్ నుండి ఆబాది వరకు రోడ్డు పనులు పూర్తి అయినప్పటికీ, రైతులు ఖరీఫ్, రబీ సీజన్లో వడ్లు, మొక్కజొన్న



కంకులను ఆరబోసి ఎందరో వాహనదారులకు ప్రమాదాలకు కారణమవుతున్న, రాత్రి సమయంలో చీకట్లో ప్రయాణించే వాహనదారులు ఆరబోసిన ధాన్యాన్ని గమనించగా, ఎందరో వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారని, ఆవేదన వ్యక్తపరుస్తూ..జిల్లాఅధికారులు,మండల అధికారులు నిర్లక్ష్యం కారణంగా.. కోట్లు పెట్టి వెచ్చించి వేసిన రోడ్లను.. ధాన్యపు కల్లాలకు వాడడం ఎంతవరకు సబబు అని, వాహనదారులు, ప్రయాణికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు మేల్కొని, రైతులకు రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించి, వాహనదారుల సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరుతున్నారు.

# జిల్లా న్యాయమూర్తులకు ఘనంగా వీడ్కోలు



హుజురాబాద్ ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల బదిలీ అయిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ, ఎసిబి జడ్జి కుమార్ వివేక్, ఫ్యామిలీ కోర్టు జడ్జి లక్ష్మి కుమారి లను ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ ల ఆధ్వర్యంలో కార్యవర్గం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాసదన్ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం లో ముగ్గురు న్యాయమూర్తులను మెమొంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెలు తున్న జిల్లా జడ్జి ప్రతిమ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు ఎంతో గుర్తింపు ఉందని, ఇక్కడ వృత్తిపరంగా తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, తనకు సహకరించిన విధంగానే ఇతర న్యాయమూర్తులకు కూడా కేసుల పరిష్కారాలలో పూర్తి సహకారాన్ని అందించాలని ఆమె న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, సీనియర్ న్యాయవాదులు డీ మల్లయ్య, పి సజన్ కుమార్, కే సంజీవరెడ్డి, కొరివి వేణుగోపాల్, బాస సత్యనారాయణ,కుసుంబ కృష్ణ రావు సిహెచ్ రమేశ్ లు బదిలీ అయిన న్యాయమూర్తులు అందించిన సేవల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంకటేష్ నీరజ, శ్రీలేఖ,వాణి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్, మెజిస్ట్రేట్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు ఆరెల్లి రాములు,కుమార్, గౌరు రాజిరెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు చందా రమేష్ సంయుక్త కార్యదర్శి సిరికొండ శ్రీధర్,కోశాధికారి ముద్దసాని సంపత్,మ హిళా ప్రతినిధి రజిని ఇతర కార్యవర్గ సభ్యులు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్..

**- ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటుంది.**
**- ప్రభుత్వం ఏర్పడిననాటి నుండి 1,500 కోట్ల పైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు.**
**- అర్హులైన లబ్ధిదారులకు ఆదుకోవడంలో రాజకీయాలకతీతంగా ఉంటాం.**
**- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.**



హుజురాబాద్ ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక)పేద కుటుంబంలో ఉండి పరిస్థుతులు బాగోలేక ఆసుపత్రుల పాలైన వారిని సీఎంఆర్ఎఫ్ చెక్కుల రూపంలో ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరసలో ఉంటుందని అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 5 మండలాలు,2 పట్టణాలకు సంబంధించిన 183 లబ్దిదారులకు,76 లక్షల విలువచేసే చెక్కులను లబ్దిదారులకు స్వయంగా ప్రణవ్ అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ చెక్కులు వచ్చిన వెంటనే లబ్దిదారులకు అందజేస్తున్నామని,వారు వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినటినుండి 1,500 కోట్ల పై చిలుకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని,అర్హులైన లబ్ధిదారులకు ఆదుకోవడంలో రాజకీయాలకతీతంగా ఉంటామని,సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో పార్టీ కార్యాలయానికి వచ్చిన వెంటనే అధికారులకు పంపించి చెక్కులు త్వరగా వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల ప్రారంభోత్సవం

**- ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం. శైలందర్ రెడ్డి**

వెల్గటూర్ ఏప్రిల్ 17(తెలంగాణ పత్రిక )ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించడం జరిగింది. ఎ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, యూత్ అధ్యక్షులు పుదారి రమేష్, గోపాల్ రెడ్డి,మెరుగు మురళి, మంజుల,పిఎసి చైర్మన్ గోలి రత్నాకర్,గాజుల విజయ్, గెల్లు శ్రీను, శాఖపూర్ గ్రామశాఖ



అధ్యక్షులు నేరెళ్ళ రమేష్, ఉపాధ్యక్షులు పంజాల తిరుపతి, శ్రీనివాస్, బోడకుంటి అశోక్, ప్రవీణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ హరీష్, రైతులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్షం వారోత్సవాలు...

**- ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 17)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఐసీడిఎస్ అద్వర్యం లో ఫోషణ పక్షం వారోత్సవాలను నిర్వహించడం జరిగింది వేములవాడ సీడీపీఓ సౌందర్య, మాట్లాడుతు ప్రతి గర్భిణి గర్భం దాల్చిన మొదటి నేల నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు 1000 రోజులు ప్రాణాలిక తో పాటు మంచి ప్రాముఖ్యత తో తల్లులు పోషక ఆహారం తీసుకోవాలి అని తల్లులకు వివరించారు అలాగే ఆరోగ్య సూపర్వైజర్ హేమలత, గర్భినిలకు సుక ప్రసవాల గురించి వివరించారు అనంతరం 6 నేలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమములు శ్రీమంతలు చేసారు ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ శంకరమ్మ, నిర్మల బిసి రాజ్‌కుమార్,ఏ.ఎన్.ఎం ఉషారాణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు,తల్లులు, పాల్గొన్నారు





# దాతల సహకారంతో వర్క్ సైట్ విద్యార్థులకు టీ షర్ట్స్, ప్లేట్స్ పంపిణీ

గంగాధర ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం గట్టు బుత్కూర్ గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వర్క్ సైట్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక చొరవతో ఇటుక బట్టీల యాజమాన్యాల సహాయంతో గురువారం రోజున 48 మంది విద్యార్థులకు రెండు జతల ట్రాక్ సూట్స్ టీ షర్ట్స్ బ్లేజర్ లను మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా లయన్ క్లబ్ ఆఫ్ బాలాజీ నగర్ కరీంనగర్ వారిసంస్థ తరుపున ప్రాథమిక పాఠశాల మరియు వర్క్ సైట్ విద్యార్థులకు మొత్తం 83 మందికి ప్లేటు గ్లాసు వాటర్ బాటిల్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శశికాంత్ రెడ్డి , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య ప్రకాష్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ , క్లస్టర్ సిఆర్పి మధు, వీవీలు, ఇటుక బట్టీల యజమానులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, కార్యదర్శి రవీందర్ రెడ్డి మరియు సభ్యులు మహిపాల్ రెడ్డి మల్లారెడ్డి లు పాల్గొన్నారు.






# కార్మిక శాఖ ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ వద్ద చలివేంద్రం ఏర్పాటు...

వేములవాడ,ఏప్రిల్,17, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు కార్మిక శాఖ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ కార్మికులు ఎండాకాలంలో ఎండ తీవ్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎండ తీవ్రతకు గురికాకుండా కొన్ని సలహాలు సూచనలు చెప్పారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఎండ ఎక్కువగా ఉన్న రోజుల్లో గొడుగు తప్పనిసరి వాడాలని దూదితోనేయబడిన తెలుపు లేదా లేత రంగు గల పరుచోటి వస్త్రాలను ధరించాలని నెత్తిపై టోపీ లేదా రుమాలు పెట్టుకోవాలని ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు నీరు ఎక్కువగా సేవించాలని ఉప్పు కలిపిన మజ్జిగ చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ నీరు వెరైటేషన్ ద్రవం త్రాగవచ్చును అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్, సిఐటియు జిల్లా



అధ్యక్షులు ఎగుమంటి ఎల్లారెడ్డి, సిపిఎం నాయకులు ముక్తికాంతం అశోక్, మల్లారం ప్రశాంత్, ఏఐటిసి నాయకులు కడారి రాములు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి పై అవగాహన కల్పించుటకు ప్రతి మండలంలో సదస్సులు ఏర్పాటు చేస్తాం

**- కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , ఏప్రిల్ 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భూ భారతి చట్టం పై కామారెడ్డి జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను నేటి నుండి జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా గురువారం పాల్వంచ, మాచారెడ్డి రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో క్లితాగ భూమ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి 10.11.2020 మధ్య కాలంలో క్రమబద్దీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని



రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూదార్ కార్డుల జారీ, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. కామారెడ్డి ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, మార్పులు, చేర్పులకు



తహసీల్దార్ నుండి ఆర్డీఓ లకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సాదా మైనామాలు, వారసత్వంగా వచ్చిన భూములపై 30 రోజుల్లోగా విచారణ చేయడం జరుగుతుందని, ఒకవేళ అట్టి గడువులోగా విచారణ చేయని పక్షంలో రిజిస్ట్రేషన్ అయినట్లుగా భావించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ చట్టం పై అవగాహన కల్పించుకొని వారికి ఉన్న సమస్యలకు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఆయా తహసీల్దార్లు మాట్లాడుతూ, ప్రతీ దరఖాస్తు దారుడు తమ దరఖాస్తుతో పాటు ఒరిజినల్ పట్టా పాసుపుస్తకం జతచేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులలో మండల ప్రత్యేక అధికారులు శ్రీపతి, సురేష్, తహసీల్దార్లు హిమబిందు, శ్వేత, ఎంపీడీఓ లు శ్రీనివాస్, గోపి బాబు, ఇతర మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# జీజీహెచ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డీ.ఎం.ఈ

**- సౌకర్యాల కల్పనపై కలెక్టర్ తో చర్చించిన అధికారులు**

**- ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించిన వైద్యారోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వ సలహాదారు**

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 17:నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని డీ.ఎం.ఈ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్ర కుమార్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం గురువారం సందర్శించింది. డీఎంఈతో పాటు రాష్ట్ర ఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్ దేవేందర్ ఇతర అధికారులు ఆసుపత్రికి చేరుకుని నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివకుమార్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చేపట్టాల్సిన మరమ్మతు పనుల గురించి క్షేత్ర పర్యటనలో ఉన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో గూగుల్ మీట్ ద్వారా సంప్రదించి చర్చించారు. నిజామాబాద్ జీజీహెచ్ పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలు హైదరాబాద్ లో ఉన్నత స్థాయి సమీక్ష జరిపిన సందర్భంగా వారి ఆదేశాల మేరకు డీ.ఎం.ఈ నేతృత్వంలోని బృందం జీజీహెచ్ ను సందర్శించిందని అధికారులు వెల్లడించారు. సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గిపోవడం, మెడికల్ కళాశాలకు అనుబంధంగా కొనసాగుతూ ఆయా విభాగాలకు ప్రత్యేక వైద్య నిపుణులు ఉన్నప్పటికీ పలు అత్యవసర కేసులను హైదరాబాద్ లోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు పంపిస్తుండడం వంటి లోటుపాట్లను ఉన్నత స్థాయి సమీక్ష సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డీ.ఎం.ఈ ఇతర అధికారుల దృష్టికి తెచ్చారు. ఆసుపత్రిలో వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చేందుకు, అత్యవసరంగా మరమ్మతు పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి ప్రభుత్వ సలహాదారు సమీక్షలో ప్రస్తావిస్తూ ప్రత్యేక చొరవ చూపారు. వీరి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికారుల బృందం గురువారం జీజీహెచ్ లో వివిధ విభాగాలను సందర్శించి



క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు. మరమ్మతు పనుల కోసం మంజూరైన నిధులు, వాటిని వెచ్చిస్తూ చేపట్టిన పనుల పురోగతి, పెండింగ్ పనుల గురించి కూడా వివరాలు సేకరించారు. ఇంకనూ ఆయా విభాగాలలో ఆధునికీకరణ పనులు చేపట్టాల్సి ఉన్న వాటి గురించి, ఆసుపత్రి నిర్వహణను మరింతగా మెరుగుపర్చేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ తో చర్చించారు

# ఆత్మీయతను మూటగట్టుకుని వెళుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలి

**- న్యాయవాదుల సహకారం వెలలేనిది**

**- పౌరసమాజ తోడ్పాటు మరువలేనిది**

**- కార్యనిర్వాహక వ్యవస్థలు వెన్నంటి నడిచాయి**

**వీడ్కోలు సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలి**

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 17:మూడున్నరేళ్ళ పదవి కాలంలో న్యాయాన్ని న్యాయార్థులకు అందించడంలో న్యాయవాదుల సహకారం వెలకట్టలేనిదని బదిలీపై వెళుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు ల ఆధ్వర్యంలో జిల్లాకోర్టు ప్రాంగణంలోని సమావేశపు హాల్ లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు.న్యాయవాదులు, న్యాయమూర్తుల ఉమ్మడి లక్ష్యం కక్షిదారులకు కాలానుగుణంగా న్యాయసేవలు త్వరితగతిన అందించడమేనని ఆమె పేర్కొన్నారు.న్యాయసేవల లక్ష్య సాధనలో అన్ని అడుగులు అటువైపే పడ్డాయని ఆమె వివరించారు. సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించేంత వరకు న్యాయమూర్తులుగా, న్యాయవాదులుగా సమిష్టిగా శ్రమించామని జడ్జి సునీత అన్నారు. సమిష్టి కార్యసాధనలో జిల్లా న్యాయవ్యవస్థ సఫీలికృతం అయిందని,అయిన ఇంకెంతో చేయాల్సింది ఉన్నదని ఆమె అన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ దైనందిన విధులలో జిల్లా అధికార యంత్రాంగం తోడ్పాటు మరువలేనిదని తెలిపారు.వేలాదిమంది మహిళలకు,బాలికలకు ఆత్మరక్షణ కోసం ఇప్పించిన తైక్వాండో శిక్షణ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు లో చోటు దక్కించుకోవడం నిజామాబాద్ మహిళలోకపు చైతన్యశీలికి దక్కిన అరుదైన గౌరవం అని ఆమె అభివర్ణించారు. న్యాయసేవ సంస్థ కార్యక్రమాల విజయవంతంలో నిజామాబాద్ పౌరసమాజం సంపూర్ణంగా సహకరించి,ముందుండి నడిపించాయని ఆమె తెలిపారు.సమాజంలోని ప్రజా సమూహాలు అన్ని కలిసి ప్రజా న్యాయపీఠాలు (లోక్ అదాలత్ లు)విజయవంతం కావడానికి చేసిన తోడ్పాటు తోడు,నీడల నిలిచాయని జడ్జి సునీత అన్నారు.న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, పౌరసమాజపు కృషి వలన చట్టాల విస్తృత ప్రయోజనాలు ప్రజల దరికి చేరువ చేయగలిగామని ఆమె గుర్తు చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వెళుతున్న తాను అందరి ఆత్మీయతను మూట గట్టుకుని వెళుతున్నాని ఆమె తెలిపారు. బార్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్ సమన్వయంతో మెరుగైన న్యాయ ఫలితాలు కక్షిదారులకు అందించడంలో ముందుబాగాన నిలిచామని అన్నారు.బార్ కు బెంచ్ కు మధ్య శ్రీరామవారధిగా నిలుస్తామని బార్ ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని



రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ మహిళలోకానికి,సామాజిక మార్పుకోసం మూడున్నరేళ్ళ పదవి కాలంలో జిలాజడ్జిగా ,నాయసేవ సంస్థ చైర్ పర్సన్ గా పదవులకు వన్నె తెచ్చారని తెలిపారు. అనంతరం మెమెంటో, శాలువతో బదిలీపై వెళుతున్న జిల్లాజడ్జి సునీతకు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు దిలీప్, సురేష్,సంయుక్త కార్యదర్శి ఝాన్సీరాణి, కోశాధికారి నారాయణ దాసు,లైబ్రరీ కార్యదర్శి శ్రీమాన్, న్యాయవాదులు రమాదేవి,ప్రభుత్వ న్యాయవాది అమిదాల సుదర్శన్,ఆకుల రమేశ్, కృపాకర్ రెడ్డి, జగదీశ్వర్ రావు,కిరణ్ కుమార్ గౌడ్,మాజీ పిపి మధుసూదన్ రావు,టక్కర్ హన్మంత్ రెడ్డి, అజార్ కిషన్ రావు,వి.భాస్కర్, పరుచూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ భవనంను ప్రారంభించిన:ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 17తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ భవనంను మాజీ మంత్రి,బోదన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. గురువారం ఉదయం నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ లో గల పెన్షనర్స్ సీనియర్ సిటిజన్స్ భవనంను సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు అసోసియేషన్ భాధ్యులు మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి స్వాగతం పలికారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతు.... పెన్షనర్స్ సినీయర్ సిటిజన్స్ యొక్క యోగ క్షేమాలకు ప్రభుత్వం ప్రాధన్యత ఇస్తుందని అన్నారు.ఈ సంధర్భంగా అసోసియోషన్ బాధ్యులు ఇచ్చిన వినతుల పరిష్కరంకు పాటు పడుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు రాంమోహన్ రావు తో పాటు కార్పొరేషన్ ల చైర్మెన్ లు మానాల మోహన్ రెడ్డి, తాహేర్ బిన్ హందాన్ తదితరులు పాల్గోన్నారు.



## చిన్నారులకు భోజనం చేసే గిన్నెల వితరణ



కామారెడ్డి జిల్లా బీర్కూర్ ( తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17 కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేద్రం లోని లయన్స్ కార్యదర్శి మేకల విట్ఠల్ తల్లిదండ్రులు రాములు, గ%శీ%గవ్వల జ్ఞాపకార్థం బీర్కూర్ లో ఆరు అంగన్వాడీ కేంద్రాల్లోని 114 మంది చిన్నారులకు అన్నం తీనే గిన్నెలు పంపిణీ చేశారు. మొదటి అంగన్వాడీ కేంద్రానికి సూపరింటెండెంట్ భానుప్రకాష్ రూ. 2 వేలు విరాళం , మేకల విట్టల్ రూ. వెయ్యి ఫ్యాన్ ల కోసం అందజేశారు. ఎ%శీ%పీడీవో మహబూబ్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుమలత. పంచాయతీ కార్యదర్శి మోహన్, టీచర్లు శివజ్యోతి, నాగమణి, జాహిరభాను బేగం, లలిత, సారిక, వనిత ఉన్నారు.

## కాంగ్రెస్ నేతల నిరసన



కామారెడ్డి జిల్లా బాన్సువాడ (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17 బాన్స్ వాడ పట్టణంలో ని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈడీ నేషనల్ హెరాల్డ్ కేసు సోనియా గాంధీ , రాహుల్ గాంధీ లపై ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ తప్పుడు కేసులు నమోదు చేసిన దానిని ఖండిస్తూ నియోజక వర్గం లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కాసుల బాల్ రాజ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీద రాజకీయ కక్ష చేసి దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు ఓర్వ లేక ఇబ్బందులకు గురి చేయడం సరికాదు అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమములో కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేఖ్ జిల్లా యువజన అధ్యక్షులు చిన్న రెడ్డి ,సొసైటీ ఛైర్మెన్ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కోటగిరిలో పోషణ పక్వాడా కార్యక్రమం...



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17.కోటగిరి మండల కేంద్రంలోని రచ్చగల్లి అంగన్వాడి కేంద్రం నందు అంగన్వాడి సూపర్వైజర్ కొమరవ్వ ఆధ్వర్యంలో పోశణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సూపర్వైజర్ కొమరవ్వ మాట్లాడుతూ....గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవలసిన ఆహారంపై అవగాహన కల్పించారు. బాలింతలు గర్భిణీలు తాజా కూరగాయలను ఆకుకూరలను తీసుకోవాలన్నారు. చిరుధాన్యాల వలన కలిగే ప్రయోజనాలను గర్భిణీలకు, బాలింతలకు తెలియజేశారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజు భోజనం చేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు వెయ్యి రోజులు గోల్డెన్ డేస్ పై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతలు బాలింతల పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో డ్యూపిటి తహసీల్దార్ మధు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ్ భాస్కర్ ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధికా హెల్త్ సూపర్వైజర్ యోగ ఇన్స్ట్రక్టర్లు సతీష్ గౌడ్ ఇందూర్ జ్యోతి అంగన్వాడి సెంటర్ల టీచర్లు ఆశా కార్యకర్తలు ఆయాలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఒపిఎస్ పునరుద్ధరణ కోసం పోరాడదాం

గత ఆగస్టులో కేంద్ర మంత్రి వర్గ సమావేశం ఏకీకృత పెన్షన్ పథకాన్ని (యూనిఫైడ్ ఫెన్షన్ స్కీం-యు.పి.ఎస్)ను అమలు చెయ్యాలని తీర్మానించింది. అప్పట్లోనే సిఐటియు ఇది 'మోసపూరిత పథకం' అని విస్పష్టంగా ప్రకటించింది. 2025 జనవరి 25వ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన యు.పి.ఎస్ గెజిట్ నోటిఫికేషన్‌ను పరిశీలిస్తే సిఐటియు నాడు చేసిన ప్రకటన అక్షర సత్యమని రుజువయ్యింది. తాజా గెజిట్ నోటిఫికేషన్‌లోని రెగ్యులేషన్లు చదివితే ఈ పథకం ఎంత మోసపూరితమైనదో అర్థమవుతుంది. ఈ పథకం పూర్తిగా 'స్వయం నిధుల'తో ఏర్పాటవుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అంటే ప్రభుత్వం ఈ పథకానికి ఎలాంటి నిధులు కేటాయించదని స్పష్టం అవుతుంది. ఇంకా

# "భూ భారతి' చట్టం" భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి దోహదం

## - అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 17: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి, మోర్తాడ్ మండల కేంద్రాలతో పాటు, ఏర్గట్ల మండలం బట్టాపూర్ లో భూభారతి నూతన చట్టంపై రైతులకు గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా లభిస్తుందని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించే ఈ చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మే మొదటి వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి నూతన చట్టంపై సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని, నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. భూ వివాదాల విషయంలో అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం సమకూరుస్తారని సూచించారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ. చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో 'భూధార్' కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. కాగా, భూ సమస్యలు, లోటుపాట్ల సవరణ వంటి వాటి కోసం రైతులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించవద్దని, ఎవరికీ ఎలాంటి



డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. అసైన్ మెంట్ భూములకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఇంకనూ ఈ నూతన చట్టంలో ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుంటుందనే దానిపై సలహాలు సూచనలు చేయవచ్చని అన్నారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# సమాజసేవలో విశ్రాంత ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ భాగస్వాములు కావాలి



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 17:ఇందూర్ నగరం : సుభాష్ నగర్ లోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ %ఱ% రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ వారి నూతన భవనం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర శాఖలలో పని చేసి పదవి విరమణ పొందిన సీనియర్ సిటిజన్స్ అందరు వారి అనుభవాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని అన్నారు. విశ్రాంత ఉద్యోగులు గుర్నాల సరోజినమ్మ గారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు వారు చేస్తున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల బినిఫిట్స్ ఇతర సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అలాగే విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కొరకు యోగ కేంద్రం, లైబ్రరీ ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు సమకూర్చేల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన సంఘం భవనం ఉపయోగనికి ధన్ పాల్ లక్ష్మి %ఱ% భాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ధ్వరా వంద కుర్చీలు అందచేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న ప్రముఖులను ఎమ్మెల్యే గారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, శ్రీ దశరథ్ డిప్యూటీ డైరెక్టర్ ట్రెజరరీ శాఖ,శ్రీమతి. రసూల్ భీ మహిళా %ఱ% శిశు సంక్షేమ, వయో వృద్ధుల శాఖ జిల్లా అధికారిణి, శ్రీ పి. కృష్ణా మూర్తి . రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆల్ పెన్స్ నర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారుల ఇళ్లలో పోలీసుల సోదాలు...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-17నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వడ్డీ వ్యాపారం పై పోలీస్ శాఖ నజర్ వేసింది. ఇటివల ఆర్మూర్ పట్టణంలో అధిక వడ్డీతో పాటు తనఖా వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారులు ఇండ్లలో పోలీస్ శాఖ తనిఖీలు చేసిన విషయం తెలిసిందే. గురువారం ఉదయం జిల్లా కేంద్రంతో పాటు ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని చోట్ల అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న వారిపై పోలీసుల మెరుపు దాడులు నిర్వహించారు... వడ్డీ వ్యాపారం ( లీగల్ దందా ల ముసుగులో) నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు. ఉదయం 7 గంటల ప్రాంతంలో నగరంలోని పలు స్టేషన్ ల పరిధిలో వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న పలువురు ఇండ్లలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సోదాలు నిర్వహించారు. నిజామాబాద్ ఏసీపి రాజా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని సీఐలు, ఎస్ఐలు, ఎఆర్ సిబ్బందితో కలిసి రెండు పోలీస్ స్టేషన్ ల పరిధిలో వ్యాపారుల ఇండ్లలో, కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. పలువురు ఇండ్లలో డాక్యుమెంట్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. నో మార్టిగేజ్..... ఓన్లీ సెల్ డీడ్ నిజామాబాద్ జిల్లాలో వడ్డీ వ్యాపారంను వ్యాపారులు లీగలైజ్ చేసుకున్నారు. న్యాయ పరంగా చిక్కులు ఎదుర్కోకుండా ఉండేందుకు, పోలీసులు కేసులు అంటు కోర్టు చుట్టూ తిరగకుండా నో మార్టిగేజ్... ఓన్లీ సెల్ డీడ్ దందాకు తెరలేపారు. ఒకప్పుడు వడ్డీ వ్యాపారం కొందరికి పరిమితం కాగా ఇప్పుడు డాక్టర్లు, వ్యాపారులు, ఫైనాన్స్ వ్యాపారులు, రియల్టర్లు ఈ దందాలో మునిగి తేలుతున్నారు. ప్లాట్లు, వ్యవసాయ భూములు, ఇండ్లు కుదువ పెట్టుకోవడం లేదు డైరెక్ట్ సెల్ రిజిస్ట్రేషన్ చేస్తే వడ్డీకి డబ్బులు ఇచ్చే కల్చర్ షూరు చేశారు. వడ్డి కట్టలేకపోయిన, వాయిదాల చెల్లింపులో జాప్యం జరిగిన తమవద్ద ఉన్న భూములు అలాగే సెల్ డిడ్ ఉండటంతో కబ్జాకు తెరలేపుతున్నారు. నిజామాబాద్ బైపాస్ లో పేరు మోసిన పిజీషియన్ వైద్యుడు, ఒక కూల్ డ్రింక్ వ్యాపారీ 120 మంది సాధారణ పౌరులు కొనుగోలు చేసిన వెంచర్ కి వడ్డికి డబ్బుల కోసం చేరబట్టారు. పోలీస్ కేసు,



కోర్టు కేసు నమోదైన ఇప్పటికే బాధితులకు న్యాయం జరుగలేదు. వడ్డీవ్యాపారులు స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరింపులు దిగిన ఉదంతాలు ఉన్నాయి. పోలీస్ శాఖ జిల్లాలో వడ్డీ వ్యాపారం పై ఉక్కుపాదం మోపుతున్న లేక సెల్ డీడ్ దందాపై ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అనే చర్చ జరుగుతుంది.

# "రాజకీయ ప్రతికర చర్య నేషనల్ హెరాల్డ్ కేసు



ఎల్లారెడ్డి, ఏప్రిల్17(తెలంగాణ పత్రిక):నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీలపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేసినట్టు సదాశివనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఈడీ,ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలను దహనంచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే తమ పార్టీ అగ్రనేతలపై ఈడీ కేసులు బనాయిస్తున్నట్టు ఆరోపించారు. బీజేపీ వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పోరాడుతుంటే తమ పార్టీ అగ్రనేతలను ఈడీ కేసులు,చార్జిషీట్లతో ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. సోనియా,రాహుల్ గాంధీలపై ఈడీ కేసు ప్రజాస్వామ్యవిరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగారెడ్డి,సీడీసీ చైర్మన్ ఇర్షాద్,మాజీ వైస్ ఎంపీపీలు శ్రీనివాస్ రెడ్డి,రూపేందర్ రెడ్డి,సొసైటీ చైర్మెన్ గంగాధర్,యూత్ నాయకులు సంపత్ గౌడ్,అన్వేష్ గౌడ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గణేష్ నాయక్,నాయకులు రాజేందర్,భూంరెడ్డి,దేవేందర్,సాదిక్ అలీ,రాజయ్య,సంగయ్య,విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ పై,రాహుల్ గాంధీ పై అక్రమ ఛార్జ్ షీట్ కుట్ర పూరిత చర్య

## -రాష్ట్రఎన్ .ఎస్.యూ.ఐప్రధాన కార్యదర్శి వేణు రాజ్

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 17:కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, ఎంపీ రాహుల్ గాంధీ గారిపై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా ఈడీ కేసులు పెట్టి చార్జిషీట్ నమోదు చేసినందుకు నిరసనగా ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్ , ఎన్ .ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షులు వేణు రాజు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటూ వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తూ పరిపాలన చేస్తున్నాడని, అదేవిధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనాన్ని బయటకు తీసి ప్రతి పేద వాడిని ఎకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశాడని, రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నాడని వీటన్నింటి పైన రాహుల్ గాంధీ ప్రజాక్షేత్రంలో గానీ పార్లమెంటులో గాని ఎల్లప్పుడు బిజెపిని ప్రశ్నిస్తూనే ఉన్నాడని కుట్రపూరితంగా రాహుల్ గాంధీ ప్రశ్నించే గొంతుకను కట్టివేయాలని అక్రమంగా ఈడీ కేసులు పెట్టించి చార్జిషీట్ నమోదు చేయడం జరిగిందని, ఇది కేవలం బిజెపి కుట్రపూరిత చర్యకు నిదర్శనమని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం ఒకపక్క రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తూనే మరో ప్రక్క పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ని అవమానించడం జరిగిందని, ప్రధానిగా నరేంద్ర మోడీ ఏ చర్యలు తీసుకోవడం లేదు అని ఆయన అన్నారు. బిజెపి చేస్తున్న అప్రజా స్వామిక పనుల వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో సీట్లు తగ్గడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో బిజెపి ఓటమిపాలు అవ్వడం కచ్చితంగా జరుగుతుంది అని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రధానిగా రాహుల్ గాంధీ గారు దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తారని, బిజెపి చేస్తున్న కుట్రపూరిత చర్యలు ఇకనైనా మానుకోవాలని లేని పక్షాన దేశ ప్రజలంతా తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని వేణు రాజేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, రాష్ట్ర యూత్



కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుమన్, మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షులు రేవతి, ఫిషర్మెన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు పూల ఉష, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బింగి మధుసూదన్, డిసిసి డెలిగేట్ లవంగ ప్రమోద్,రాజ్ గగన్, కౌశిక్, హరీష్, మలేక బేగం ,ఆదే ప్రవీణ్ కుమార్ మరియు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.


# కోటగిరిలో పోషణ పక్వాడా కార్యక్రమం..



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17 కోటగిరి మండల కేంద్రంలోని రచ్చగల్లి అంగన్వాడి కేంద్రం నందు అంగన్వాడి సూపర్వైజర్ కొమరవ్వ ఆధ్వర్యంలో పోశణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సూపర్వైజర్ కొమరవ్వ మాట్లాడుతూ....గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవలసిన ఆహారంపై అవగాహన కల్పించారు. బాలింతలు గర్భిణీలు తాజా కూరగాయలను ఆకుకూరలను తీసుకోవాలన్నారు. చిరుధాన్యాల వలన కలిగే ప్రయోజనాలను గర్భిణీలకు, బాలింతలకు తెలియజేశారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజు భోజనం చేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీ గర్భం దాల్చిన రోజు నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు వెయ్యి రోజులు గోల్డెన్ డేస్ పై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతలు బాలింతల పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో డ్యాపిటి తహసీల్దార్ మధు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ్ భాస్కర్ ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాధికా హెల్త్ సూపర్వైజర్ యోగ ఇన్స్ట్రక్టర్లు సతీష్ గౌడ్ ఇందూర్ జ్యోతి అంగన్వాడి సెంటర్ల టీచర్లు ఆశా కార్యకర్తలు ఆయాలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో భాగస్వాములైన జర్నలిస్టుల సమస్యలపట్ల సానుకూలంగా స్పందించాలి...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-17విధినిర్వహణలోభాగస్వాములైన జర్నలిస్టుల సమస్యలపట్ల సానుకూలంగా స్పందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు మంత్రి జూపల్లి కృష్ణారావు కు వినతి పత్రం అందజేశారు.అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం దొరకడం లేదని వివరించారు.:జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు నిజామాబాద్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రతినిధులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో ఎన్నో పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు చేయుత, సహకారం అందిస్తున్నారని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిజామాబాద్ జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలలో ఎంపిక చేయాలని కోరారు. .జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఇళ్లు స్థలాల సమస్యలను పరిష్కరించి. 200 గజాల స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలన్నారు. కొర్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రుల్లో జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం అందించేలా హెల్త్ కార్డులు జారీ చేయాలని,మరణించిన జర్నలిస్టుల కుటుంబంలో అర్హత కలిగిన ఒక్కరికి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు..మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు అందిస్తున్న 3 వేల పెన్షన్ 10 వేలు పెంచాలని, అలాగే వారి పిల్లలకు కార్పొరేట్ విద్య ఇంటిర్మీడియట్ వరకు ఉచితంగా అందించాలని మంత్రిని కోరారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర




రక్షణ కమిటీ కన్వీనర్ బొబ్బిలి నర్సయ్య,జిల్లా అధ్యక్షులు సంజీవ్,ప్రెస్ క్లబ్ కార్యదర్శి శేఖర్ పలువురు సంఘ బాధ్యులు పాల్గొన్నారు

## ఇంటర్ మొదటి సంవత్సరం సిలబస్ మార్పులు..
# కొత్త విధానానికి రంగం సిద్ధం...



తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 17: 2025-26 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పెద్ద మార్పులు ఎదురవుతున్నాయి. ఇంటర్ మొదటి సంవత్సరం సిలబస్ ను పూర్తి స్థాయిలో పునరుద్ధరించిన తెలంగాణ ఇంటర్ బోర్డు,కొత్త విధానాన్ని అమలుకు సిద్ధమవుతోంది. అధికారికంగా సిలబస్ ను ఫైనల్ చేసిన ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు,ఇది వచ్చే విద్యా సంవత్సరం నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ మార్పులు కేవలం సిలబస్ పరిమితిలోనే కాకుండా,పరీక్షా విధానంలోనూ ప్రతిఫలించనున్నాయి. ఇప్పటివరకు పూర్తిగా ఎక్సటర్నల్ పరీక్షల ఆధారంగా జరిగే ఇంటర్ పరీక్షలు ఇక 80 మార్క్స్ ఎక్సటర్నల్,20 మార్క్స్ ఇంటర్నల్ పద్ధతిలో జరగనున్నాయి. ఇది ముఖ్యంగా ఆర్ట్స్ కోర్సులు, లాంగ్వేజ్ సబ్జెక్టులకు వర్తించనుంది. ఈ నిర్ణయంతో విద్యార్థుల నిర్ధారిత మార్కుల్లో మార్పులు ఉండే అవకాశం ఉంది. ఇంటర్నల్ పరీక్షల పరిచయం విద్యా నాణ్యతకు తోడ్పడుతుందని అధికారులు భావిస్తున్నప్పటికీ,ఇది పలువురిలో చర్చనీయాంశంగా మారింది. ఒక వైపు పదో తరగతిలో ఇంటర్నల్స్ ను తొలగించిన ప్రభుత్వం,ఇప్పుడు ఇంటర్ స్థాయిలో మళ్లీవాటిని ప్రవేశపెట్టడం పట్ల జూనియర్ లెక్చరర్లు ప్రశ్నలు వేస్తున్నారు. విద్యా విధానంలో స్పష్టత ఉండాలని,తరచూ మార్పులు విద్యార్థులను గందరగోళానికి గురిచేస్తాయని వారు వాదిస్తున్నారు. ఇక కార్పొరేట్ కళాశాలల విషయానికి వస్తే,ఈ మార్పు వారికి అనుకూలంగా మారవచ్చని కొంతమంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్నల్ మార్కుల ప్రభావంతో ర్యాంకులు,గ్రేడ్లు నిర్ణయించబడే అవకాశం ఉండటంతో,కార్పొరేట్ కాలేజీల్లో మార్కుల వేట మొదలయ్యే ప్రమాదం ఉందని కొందరు అధ్యాపకులు హెచ్చరిస్తున్నారు. ఇంతవరకు ప్రభుత్వం ఇంకా తుది ఆమోదం ఇవ్వనప్పటికీ, ఇంటర్ బోర్డు నుండి ఇప్పటికే ప్రతిపాదనలు అందినట్లు సమాచారం. మార్పులకు ముందు,విద్యార్థులు, అధ్యాపకులు,తల్లిదండ్రుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని పలువురు విద్యావేత్తలు సూచిస్తున్నారు. మొత్తానికి, 2025-26 సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు కొత్త సవాళ్లు, కొత్త మార్గదర్శకాలు ఎదురవనున్నాయి. ఈ మార్పులు విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా తీసుకున్నవే అయితేనూ,వాటిని సమర్థవంతంగా అమలు చేయడం పెద్ద పని కానుంది.

## సుప్రీంకోర్టు పై, ఉపరాష్ట్రపతి ధన కర్ ఫైర్..
# అణ్వస్త్ర క్షిపణిలా మీ అధికారాలు...?



తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 17: తమిళనాడు అసెంబ్లీ పంపిన 10 బిల్లులను ఆమోదించకుండా, తిరస్కరించకుండా పెండింగ్ లో పెట్టిన గవర్నర్ బి ఎన్ రవి పై సుప్రీంకోర్టు తాజాగా ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతే కాదు రాష్ట్రపతి అభిప్రాయం కోసం పంపిన సదరు బిల్లుల్ని నేరుగా ఆమోదిస్తూ కీలక తీర్పు వెలువరించింది. ఆ తర్వాత రాష్ట్రపతి సైతం తమ వద్దకు వచ్చిన బిల్లుల్ని మూడు నెలల్లో తప్పనిసరిగా ఆమోదించి పంపాల్సిందేనని తేల్చిచెప్పేసింది. దీంతో ఈ తీర్పులు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీశాయి. ఇవాళ ఇదే వ్యవహారంపై ఉపరాష్ట్రపతి ధన్ కర్ తీవ్రంగా స్పందించారు. దేశంలో న్యాయవ్యవస్థకు రాజ్యాంగం ఆర్టికల్ 142 లో కల్పించిన స్వతంత్ర అధికారాలు ప్రజాస్వామ్య శక్తులపై అణ్వస్త్ర క్షిపణిలా మారాయని వ్యాఖ్యానించారు. రాజ్యసభలో ఆరో బ్యాచ్ ఇంటర్న్ లకు నిర్వహించిన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే తాజాగా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో దొరికిన నోట్ల కట్టలపైనా ధన్ కర్ విమర్శలు గుప్పించారు.
మార్చి 14, 15 తేదీల్లో ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగి నోట్ల కట్టలు దొరికాయని,కానీ ఈ విషయం వారం రోజుల వరకూ ఎవరికీ తెలియదని ఉపరాష్ట్రపతి ధన్ కర్ తెలిపారు. ఈ ఆలస్యం ఎందుకో,దీన్ని ఖండించాలో వద్దో మనమే ప్రశ్నించుకోవాలన్నారు. మనం సాధారణ పరిస్థితుల్లో చట్టం అందరికీ సమానమని మాట్లాడు కుంటామని,కానీ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉంటున్నాయన్నారు. వారం రోజుల తర్వాత ఈ విషయం తెలిసి దేశ ప్రజలు నివ్వెరపోయారన్నారు.
ఢిల్లీ హైకోర్టు జడ్జి ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన ఈ వ్యవహారంలో ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, కానీ ముగ్గురు జడ్జిల సుప్రీంకోర్టు బెంచ్ మాత్రం విచారణ చేపట్టిందని ఉపరాష్ట్రపతి జగ్దీప్ధన్ కర్ తెలిపారు. తద్వారా కార్యనిర్వాహక వ్యవస్థ చేయాల్సిన పనిని న్యాయ వ్యవస్థ చేస్తోందన్నారు. సాధారణ వ్యక్తులు ఇలాంటి తప్పులు చేస్తే చట్ట ప్రకారం నేరుగా శిక్షలుంటాయని,కానీ జడ్జీల విషయంలో మాత్రం వారిపై వారి అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ విషయం రాజ్యాంగంలో కూడా లేదన్నారు.
రాజ్యాంగంరాష్ట్రపతికీ, గవర్నర్లకు మాత్రమే ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ కల్పించిందని,కానీ న్యాయవ్య వస్థ ఇందులో ఎలా వచ్చి చేరిందో అర్థం కావడం లేదని ఉపరాష్ట్రపతి ధన్కర్ వ్యాఖ్యానించారు. ఇలాంటి ఘటనలు తమ ఇంట్లో జరిగితే విచారణలు ఎంత వేగంగా జరుగుతాయో అని ప్రతీ ఒక్కరూ ఆలోచిస్తున్నారని తెలిపారు. కానీ ఢిల్లీ హైకోర్టు జడ్డి విషయంలో మాత్రం విచారణ ఎడ్లబండిలా జరుగుతోందన్నారు.

# కోడలిపై అత్త గృహ హింస కేసు పెట్టొచ్చు.. కోర్టు కీలక తీర్పు...



తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 17 అత్తపై కోడలు గృహ హింస కేసు పెట్టొచ్చు. మరి కోడలి చేతిలో వేధింపులకు గురవుతున్న అత్త అలాంటి కేసు పెట్టొచ్చా..? ఓయుపి మహిళ పెట్టిన కేసులో ఇదే ప్రశ్న అలహాబాద్ హైకోర్టులో ఉత్పన్నమవగా జడ్జి కీలక తీర్పునిచ్చా రు. కోడలు లేదా కుటుంబసభ్యులెవరైనా అత్తని శారీరకంగా,మా నసికంగా హింసిస్తే ఆమె బాధితురాలిగా మారుతుంది. డొమెస్టిక్ వయలెన్స్ యాక్ట్ 2005 సెక్షన్ 12 ప్రకారం అత్త కోడలిపై కేసు పెట్టొచ్చు అని స్పష్టం చేశారు.

## మున్సిపల్ రివ్యూ మీటింగులు పెట్టడం తప్ప
# మార్పు కనిపించడం లేదు
### 90 రోజుల్లో పరిశుభ్రతలో రిజల్ట్ కనపడాలి - శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 17: మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం నందు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మిర్యాలగూడ పట్టణంలోని పారిశుధ్యం, డ్రైనేజ్, వాటర్, ఎలక్ట్రికల్ సప్లయ్, స్ట్రీట్ లైట్స్ ఇతర కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని ప్రజలు రద్దీగా ఉండే ప్రధాన ప్రాంతాలైన డాక్టర్స్ కాలని, కూరగాయల మార్కెట్, బస్టాండ్,ఇతర ప్రదేశాలలో డ్రైనేజ్ గానీ,చెత్త గానీ లేకుండా శుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే పట్టణంలో స్ట్రీట్లైట్స్ లేని ప్రతీవార్డ్ లో అతి త్వరగా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణంలో దోమలు కూడా అధికంగా ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు కావున పట్టంలోని ప్రధాన కాలువ నీ జెసిబిలు పెట్టి పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు. అలాగే పట్టణంలో నీటి సమస్యలు ఎక్కడ ఉన్నా తక్షణమే పరిష్కరించాలి అని అన్నారు. ప్రతిసారి మీటింగ్ లో చెప్పడం పోవడం అవుతుంది గాని పట్టణంలో ఎలాంటి మార్పు కనిపించట్లేదు. అధికారులు, సిబ్బంది పనులలో నిర్లక్ష్యంచేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే48 గంటలకు ఒకసారో బైడే మున్సిపల్ ఆఫీస్ లో రివ్యూ మీటింగ్ పెడతాము. రోజు మీరు చేసిన పనులఅప్డేట్స్ మాకు తెలియజేయాలి. మూడునెలల్లో పట్టణంలో మార్పు కనిపించాలి ప్రజల్లోని ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రీబూట్..!




సాంకేతికత, డిజిటల్ పరికరాలు అనివార్యమైన యుగంలో మనమున్నాం. స్క్రీన్లు మనిషి జీవితంపై ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. చిన్నారికి ఆకాశంలో చందమామను చూపించి గోరుముద్దలు తినిపించే తల్లులు.. స్మార్ట్ఫోన్లో కార్టూన్లు చూపిస్తున్నారు. మన చుట్టూ వున్న వాస్తవిక ప్రపంచం కంటే.. స్మార్ట్ఫోన్లు, టాబ్లెట్లు, వైఫై యాక్సెస్, ఇంటర్నెట్తో 247 వర్చువల్ ప్రపంచంతో కనెక్ట్ అయ్యే వుంటున్నాం. నెలల చిన్నారి నుంచి పండు ముదుసలి వరకూ స్మార్ట్ఫోన్లకు అతుక్కుపోతున్న పరిస్థితి. కుటుంబంలోని నలుగురూ నాలుగు స్క్రీన్లలో వారికి నచ్చిన ప్రపంచంలో విహరిస్తున్నారు తప్ప పక్కనే వున్న వారిని పట్టించుకునే స్థితిలేదు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఫేస్బుక్లో రీల్స్, యూట్యూబ్లో షార్ట్స్, వాట్సప్లో చాటింగ్, మెసెంజర్లో మీటింగ్ సర్వసాధారణంగా మారింది. స్టేటస్లు, లైక్లు, షేర్లు, మెసేజ్లతో గంటలకొద్దీ కాలం ఆవిరైపోతోంది. మనం నష్టపోతున్న కాలాన్ని ప్రకటనల రూపంలో కార్పొరేట్ కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నాయి. గతించిన కాలం తిరిగిరాదు. కరిగిపోతే గాని కాలం విలువ తెలియదు. 'మీరు చేయగలనని నమ్మినా, చేయలేనని నమ్మినా- మీ నమ్మకం నిజమౌతుంది' అంటారు హెన్రీఫోర్డ్. ప్రపంచంతో తిరిగి కనెక్ట్ అవడానికి, మనల్ని మనం రీబూట్ చేసుకోవడానికి 'జాతీయ అన్ప్లగ్గింగ్ దినోత్సవం' ఒక మార్గం. 'మీరు ప్రపంచంలో మార్పును చూడాలనుకుంటే, ముందుగా మీరు మారండి' అంటారు గాంధీజీ. ప్రకృతిలోని సౌందర్యాన్ని, సమాజంలోని బంధాలను ఆస్వాదించాలంటే, మానవ జీవితంలోని ప్రతి క్షణాన్నీ నిర్వచించే వర్చువల్ ప్రపంచం నుంచి డిస్కనెక్ట్ కావాలి. ల్యాప్టాప్, టాబ్లెట్లను పవర్ ఆఫ్ చేసి, స్మార్ట్ఫోన్ను ఇంట్లోనే వదిలేసి%ొ% ప్రకృతిని అనుభవించండి. జనాలతో మమేకం కండి. ఏ పార్కులోనో కాసేపు గడపండి. ఎగిరే పక్షులను, చెట్లపైకి ఎక్కే ఉడుతలను, ప్రవహించే నీటి సవ్వడిలోని సంగీతాన్ని ఆస్వాదించండి. సూర్యోదయంలోని లేలేత కిరణాల వేడిని, సూర్యాస్తమయంలోని అద్భుత సౌందర్యాన్ని అనుభవించండి. పిల్లలతో కాసేపు ఆడుకోండి. స్నేహితులతో కలిసి కప్పు కాఫీ తాగండి. కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపండి. వాటిని కూడా పుస్తకంలోని బొమ్మలాగో, యూట్యూబ్ వీడియోలాగో చూడకండి. మీ డిజిటల్ పరికరాలు అన్ప్లగ్గింగ్ వల్ల కొన్ని మెయిల్స్, వాట్సప్ స్టేటస్లు చూడలేకపోవచ్చు. ఆన్లైన్ మిత్రుల సందేశాలకు జవాబు ఇవ్వలేకపోవచ్చు. కానీ, వాస్తవిక ప్రపంచంలో అసలైన స్నేహితులతో మనస్ఫూర్తిగా గడపగలుగుతారు. కుటుంబ బంధాలను కొత్తగా చూడగలిగే సమయం దొరుకుతుంది. ఒక్కరోజైనా వర్చువల్ ప్రపంచం నుంచి బయటపడి%ొ% ఒరిజినల్ ప్రపంచంలో బతకమని, బతికి చూడమని చెప్పడానికే ప్రతి ఏడాది మార్చి 7న 'అన్ప్లగ్గింగ్ డే' జరుపుకుంటున్నారు. 24గంటల తర్వాత దైనందిన జీవితంలో అన్ప్లగ్ చేసిన క్షణాలను ఏకీకృతం చేయడానికి మనల్ని ప్రేరేపిస్తుంది.
ఇదంతా సాంకేతికతను, డిజిటల్ పరికరాలను వదిలేయాలని కాదు. వాటిని అవసరం మేరకు పరిమితంగా ఉపయోగించుకోవాలి. డిజిటల్ అలవాట్లు పిల్లల అభివృద్ధిని ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. నిద్రలేమికి కారణమౌతాయి. కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలను క్షీణింపజేస్తాయని పలు అధ్యయనాలు చెప్తున్నాయి. 'మీరు మీ భవిష్యత్ను మార్చలేరు. కానీ, మీ అలవాట్లను మార్చుకోగలరు. కాబట్టి, మీ

## పెయిన్ కిల్లర్స్,డయాబెటిస్ సహా
# 35 రకాల మెడిసిన్పై నిషేధం
### రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు..!



**తెలంగాణ పత్రిక బ్యూరో,న్యూఢిల్లీ,ఏప్రిల్ 17:** దేశంలో 35 రకాల మెడిసిన్ ఉత్పత్తి నిలిపివేయడంతో పాటు వాటి విక్రయాలు సైతం జరపకూడదని నిర్ణయం తీసుకుంది. పెయిన్ కిల్లర్, డయాబెటిస్ లాంటి అనారోగ్య సమస్యలకు వినియోగించే అనుమతి లేని దాదాపు 35 రకాల మెడిసిన్ పై నిషేధం విధిస్తూ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్( సి డి ఎస్ సి ఓ )ఆదేశించింది. ఈ సంస్థ సూచన మేరకు అనుమతి లేని మెడిసిన్ రకాలపై నిషేధం విధిస్తూ డీసీజీఐ లేఖ ద్వారా హెచ్చరించింది. అందులో పెయిన్ కిల్లర్స్,యాంటీ బయాటిక్స్,డయాబెటిస్,హైపర్ టెన్షన్ డ్రగ్స్,నరాలకు సంబంధించిన డ్రగ్స్,గర్భధారణ మెడిసిన్,న్యూట్రిషన్ సప్లిమెంట్స్ లాంటివి ఆ 35 రకాల మెడిసిన్లలో ఉన్నాయని సంస్థ తెలిపిందని సమాచారం. ఆ మెడిసిన్ ఉత్పత్తి తక్షణమే నిలిపివేయడంతో పాటు వాటి విక్రయాలు సైతం జరపరాదని అన్ని రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ అయ్యాయి.
సరైన ప్రమాణాలు, సేఫ్టీ నిర్ధారణ లేని వాటిపై నిషేధం
కొన్ని మెడిసిన్లలో ఒకటి కంటే ఎక్కువ డ్రగ్ కాంబినేషన్(ఎఫ్ డి సి ) ఉంటుంది. అలా ఒకే మెడిసిన్ ఒకటి కంటే ఎక్కువ రకాల సప్లిమెంట్ కలిపే మందులను "కాక్టెయిల్" మెడిసిన్ అని పిలుస్తారు. సి డి ఎస్ సి ఓసంస్థ సూచనలతో డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా ( డి సి జి ఐ ) అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆమోదించని %ఖీణజ%ల తయారీతో పాటు మార్కెటింగ్ నిలిపివేయాలని లేఖ రాసింది. ప్రజల ఆరోగ్యం, మెడిసిన్ సమర్థతపై సమీక్షలు నిర్వహించి అధికారులు గతంలో లైసెన్స్ ఇచ్చిన 35 ఆమోదించని కొన్ని ఎఫ్ డి సిల జాబితాను సిద్ధం చేసి ఆ కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. శాస్త్రీయ నిర్ధారణ లేని మెడిసిన్ పేషెంట్ల ప్రాణాల మీదకు తెస్తుందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర సంస్థ పేర్కొంది. మొదట సీడీఎస్సీఓ భద్రతా, సమర్థత సమీక్షలు జరపకుండా రాష్ట్రాలు కొన్ని కాంబినేషన్ మెడిసిన్లకు పర్మిషన్ ఇచ్చాయి. ఆపై అన్ని రకాల మెడిసిన్ ఉత్పత్తులపై పరీక్షలు నిర్వహించి వాటి సమర్థత పరీక్షించిన తరువాత వాటిని వినియోగించాలని డిసిజిఐ చెబుతోంది. ఏప్రిల్ 11న రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు డీసీజీఐ రాసిన లేఖను న్యూస్ 18 రిపోర్ట్ చేసింది. ఆ లేఖ ప్రకారం డి సి జి ఐకి చెందిన రాజీవ్ సింగ్ రఘువంశీ ప్రజల ఆరోగ్యం,వారి ప్రాణాలకు ముప్పు కలిగిస్తుంది అని హెచ్చరించారు. ఇది అత్యవసర, తీవ్రమైన అంశంగా పరిగణించాలని లేఖలో స్పష్టం చేశారు.
లేఖలో ఏముంది.. ?: కొన్ని రకాల ఎఫ్డిసి మందులు సరైన సేఫ్టీ, స్టాండర్డ్ కలిగి లేవని సి డి ఎస్ సి ఓ గుర్తించింది. సరైన నిర్ధారణ పరీక్షలు జరపకుండానే అనుమతులు ఇచ్చినట్లు గుర్తించి మమ్మల్ని అలర్ట్ చేయగా చర్యలు ప్రారంభించాం. డ్రగ్స్ %ఉ% కాస్మెటిక్స్ చట్టం 1940కింద ఎన్ డి సి టీ రూల్స్ 2019 నిబంధనల ప్రకారం ముందస్తుగా సేఫ్టీ, స్టాండర్డ్ అంచనా వేయకుండానే కొన్ని రకాల ఫిక్స్డ్ డోస్ కాంబినేషన్ ( ఎఫ్ డి సి ) ఔషధాల తయారీ,పంపిణీ, విక్రయాలకు లైసెన్స్ పొందారని డీసీజీఐ దృష్టికి వచ్చింది. అలాంటి మెడిసిన్ వాడితే ప్రాణాంతకం కావొచ్చు. శాస్త్రీయ నిర్ధారణ లేని మెడిసిన్ వల్ల ఎదురయ్యే పరిణామాలు తీవ్రంగా ఉండనున్నాయి.
నియమాల ఉల్లంఘనకు దారితీయడానికి కారణం
పలు రాష్ట్రాలు సరైన నియమ నిబంధనలు పాటించకుండా ఈ మెడిసిన్లకు అనుమతి ఇచ్చినందున గందరగోళానికి దారితీసింది. కొన్ని కంపెనీలు షాకోజ్ నోటీసులకు స్పందించి తమ ఉత్పత్తులను పరీక్షించాయి. ఈ లైసెన్సులను సంబంధిత డ్రగ్ లైసెన్సింగ్ అధికారులు మంజూరు చేశారని పేర్కొన్నాయి. దాంతో దేశవ్యాప్తంగా డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940 కింద ఎన్ డి సి టి రూల్స్ 2019 నిబంధనను ఒకే విధంగా అమలు చేయడం లేదని గుర్తించామని డి సి జి ఐ అన్ని రాష్ట్రాలు,కేంద్రపాలిత డ్రగ్ కంట్రోలర్లకు రాసిన లేఖలో పేర్కొంది. నియమ,నిబంధనలకు కట్టుబడి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించింది.

# ముదిరిపోయిన సెల్ఫోన్ వ్యసనం..



### సోషల్ మీడియా బానిసలుగా విద్యార్థులు
### 82% మంది సోషల్ మీడియాకే అంకితం
### 34% మంది వద్ద సొంత స్మార్ట్ఫోన్లు
### విద్యకు వినియోగించేవారు తక్కువే
### ఏఎస్ఈఆర్ నివేదికలో చేదు నిజాలు

హైదరాబాద్: పాఠశాల విద్యార్థుల్లో సెల్ఫోన్ వ్యసనం ముదిరిపోయింది. వారిలో చాలా మంది సోషల్ మీడియా మోజులో చిక్కుకుపోయారు. 14-16 ఏండ్ల మధ్య వయస్కుల్లో ఏకంగా 82% మంది తమ స్మార్ట్ఫోన్లను సోషల్ మీడియా కోసమే ఉపయోగిస్తున్నారు. వయసులవారీగా చూస్తే.. 14 ఏండ్ల వయస్సుల్లో 79% మంది, 15 ఏండ్ల వయస్కుల్లో 82.2% మంది, 16 ఏండ్ల వయస్కుల్లో 82.5% మంది సోషల్ మీడియాలో మునిగిపోతున్నట్టు వార్షిక విద్యాస్థాయి నివేదిక (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్టు) వెల్లడించింది. 14-16 ఏండ్ల వయస్కులు విద్యకు సంబంధించిన విషయాలను తెలుసుకునేందుకు స్మార్ట్ఫోన్లను అంతంతమాత్రంగానే ఉపయోగిస్తున్నట్టు ఈనివేదిక తేల్చింది. బాలురే స్మార్ట్: బాలికలతో పోల్చితే బాలురే అధికంగాస్మార్ట్ఫోన్లను, సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నట్టు ఏఎస్ఈఆర్ వెల్లడించింది. రాష్ట్రంలోని 96%మంది విద్యార్థుల ఇండ్లల్లో స్మార్ట్ఫోన్లు ఉన్నాయి. 97% మంది బాలురు, 94%మంది బాలికల ఇండ్లల్లో స్మార్ట్ఫోన్లు ఉన్నట్టు తేలింది.
సామాజిక మాధ్యమాల నుంచి రక్షణ పొందే విషయమై విద్యార్థులకు అవగాహన బాగానే ఉన్నది. ఖాతాను బ్లాక్ చేయడంపై 67.2%మంది, పాస్వర్డ్ మార్చడం 62% మంది,ప్రొఫైల్ను గోప్యంగా ఉంచుకోవడంపై 60.8% మంది విద్యా ర్థులుఅవగాహన కలిగి ఉన్నారు. చదువు కోసం స్మార్ట్ఫోన్లను వాడుతు న్న విద్యార్థులు 61.1% మందే. బాలురలో 60.7%,బాలికల్లో 61.5% మంది చదువుల కోసం స్మార్ట్ఫోన్లను వినియోగిస్తున్నారు. విద్యార్థుల్లో 34.3% మందికి సొంత స్మార్ట్ఫోన్లు ఉన్నాయి. బాలురలో 39% మంది,బాలికల్లో 29% మంది సొంత స్మార్ట్ఫోన్లను కలిగిఉన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## భూభారతి చట్టం రైతుల చుట్టం



సదాశివపేట, ఏప్రిల్ 17,( తెలంగాణ పత్రిక)సదాశివపేట పట్టణంలో గురువారం రోజున దుర్గ ఫంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు ప్రోగ్రాంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి గారు జ్యోతి ప్రజ్వలను వెలిగించడం జరిగింది, ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఆవిష్కరించిన ధరణి పోర్టల్ ప్రజలను రైతులను ఎంతో ఇబ్బందులకు గురి చేసిందని ఒకరికి హక్కుగా ఉన్న భూమిని మరొకరికి పాస్ బుక్ లలో తెలియకుండానే వాళ్ళ పేరు నమోదయిందని గడీల రామ్ రెడ్డి గారు మరియు టిజిఐఐసి తూర్పు నిర్మల జగ్గారెడ్డి గారు చెప్పడం జరిగింది జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతు సీఎం రేవంత్ రెడ్డి గారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి పోర్టల్ ను లాంచింగ్ చేశారని జిల్లా కలెక్టర్ గారు తెలియపరచడం జరిగింది. తెలంగాణలో ఎక్కడైనా సరే ఏ రైతుకు అన్యాయం జరగదని ఎవరికి హక్కు దారుగా ఉన్నారో భూమి వారికే ఉంటదని ఈ చట్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి గారు అమలు పరచడం జరిగింది, భూ సమస్యల సత్వర పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని 2025 సంవత్సరమున ఆవిష్కరించారు అని మీ సమస్యలు ఏదైనా ఉంటే ఎమ్మార్వో ద్వారా కానీ వారి వల్ల కాలనీ టైంలో ఆర్డీవో ద్వారా గాని వారి వల్ల కాలనీ టైంలో కలెక్టర్ గారిని సంప్రదించి మీ సమస్యలు తొందరగా పరిష్కరించుకోవచ్చని కలెక్టర్ గారు తెలియపరచడం జరిగిందిఈ కార్యక్రమంలో సదాశివపేట ఎమ్మార్వో సరస్వతి గారు ఎంపీడీవో లక్ష్మీ గారు మరియు నాయకులు పాల్గొనడం జరిగింది

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 17 భూ సమస్యల శాశ్వతంగా పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం పై ప్రజలకు అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి ఈ సందర్భంగా డా.బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ....భూమి ఉన్న ప్రతి ఒక్కరికి వారి భూమి వారికి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందని,ఈ చట్టం గ్రామ గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నామని, గతంలో భూమి సమస్యలు గ్రామాలలో చాలా ఉండేవని ఆ సమస్యలు అధికారుల ద్వారా పరిష్కారం కాకపోతే కోర్టుల చుట్టూ తిరిగి సమస్య పరిష్కారం అయ్యేది కాదని, ఇప్పుడు నిజమైన రైతుకు మేలు చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేసి ఈ భూభారతి చట్టం ద్వారా పరిష్కారం అవుతుందన్నారు.మీ గ్రామాలలో కూడా రైతులకు అవగాహన కల్పించి భూ సమస్యలు సులభతరంగా పరిష్కరించుకోవచ్చు అన్నారు.రైతులకు ప్రభుత్వం పెద్ద పీటం వేసిందన్నారు.రైతుల భూ సమస్యలు మార్పులు చేర్పులు, మ్యుటేషన్,ఇతర సమస్యలకు ఈ భూభారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. ప్రతి గ్రామంలో భూ సమస్య లేని గ్రామాలుగా ఉండాలని దృఢ సంకల్పనతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. భూమి అంటే సర్వహక్కు భూమి యజమాన్యుడికి ఉండే విధంగా ఉండాలని దీన్ని ముఖ్యమంత్రి ఆలోచన చేసి ఈ చట్టాన్ని తీసుకొచ్చినందుకు అభినందనలను తెలిపాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి మనిషికి ఆధార్ మాదిరిగానే భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూధర్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూ సమస్య పై ఒక వ్యక్తి చేసుకున్న దరఖాస్తు దానిలో కబ్జా మాత్రం సగం సగం



పంచుకున్నారని,పట్టా మాత్రం ఇతరుల పేరు మీద నమోదు అయిందని దాన్ని పరిష్కారం కు గతంలో చట్టం లేనందున కోర్టుకు పంపడం అక్కడ కూడా కొన్ని సమస్యలు పరిష్కారం కాకపోవడం వంటి రకరకాల సమస్యలు ఉండేవని,ఇప్పుడు ధైర్యంగా భూభారతి చట్టం ద్వారా ఇబ్బందులు పోతాయని,భూభారతి అప్పిలేట్ అధికారిగా ఆర్డిఓ ఉంటారని ఏమైనా భూ సమస్యల పై అన్యాయం జరిగితే ఆర్డిఓ సవరించి చట్టం ద్వారా న్యాయం జరిగేలా చేస్తారన్నారు. భూభారతి రైతులకే ఒక ధైర్యం కాదని అధికారులకు కూడా భూ సమస్య పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఒక ధైర్యం అని కలెక్టర్ తెలిపారు.ప్రజలు భూ సమస్యల వల్ల కార్యాలయాలు,అధికారుల చుట్టూ తిరగకుండా ఏమైనా భూ సమస్య ఉంటే సులభతరంగా పరిష్కరించుకోవచ్చని , స్థానిక తహసిల్దార్ పరిధిలో



కాకపోతే ఆర్డీవో పరిధిలో పరిష్కారం జరుపుతారని,ఆర్డీవో పరిధిలో కూడా పరిష్కారం కాకపోతే కలెక్టర్ స్థాయిలో పరిష్కరిస్తారని, కలెక్టర్ స్థాయి లో కూడా కాకపోతే సీసీఎల్ఏ ద్వారా పరిష్కారం అవుతుందని అన్నారు.ఈ భూభారత్ చట్టం ద్వారా పేదలకు న్యాయం చేసే చట్టం తెచ్చినందుకు ప్రభుత్వంకు అభినందనలు తెలపాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. నిజమైన నిరుపేదలకు అన్ని రకాల భూ సమస్యలు శాశాశ్వత పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగ పడుతుందన్నారు.జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ..భూ సమస్యలు పోవడానికి ప్రభుత్వం భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూధార్ కార్డులు దశల వారిగా అందిస్తుందన్నారు.ప్రజలకు,రైతులకు నాలుగు భూములు ఉంటే నాలుగు భూధార్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు.గ్రామాలలో ప్రతి పేదవారికి ఈ చట్టం ద్వారా భూ సమస్య పోవడానికి ఈ చట్టం శాశ్వత చిరునామా అని అన్నారు.గ్రామాలలో రైతులు భూమి సమస్యల వల్ల ఇబ్బందులు పడుతున్నందున ప్రభుత్వం ఆలోచన చేసి భూభారతి చట్టం ద్వారా ప్రజలకు మేలు చేసే విధంగా నియమాలు రూపొందించిందని అన్నారు.ఈ అవగాహన సదస్సులో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి,సంబంధిత తహసిల్దార్లు,ప్రజా ప్రతినిధులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భూముల సమస్యలు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం

### - జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి పోర్టల్-భారతి చట్టంతో అవినీతి అంతం-రెవెన్యూ శాఖ బలోపేతం-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఏప్రిల్ 17: రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ రెవిన్యూ డివిజన్ పరిధిలోని చింతపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని, ఒకవేళ పరిష్కరించలేక పోతే చాలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు.ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని , భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఆమె వివరిస్తూ భూభారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని ,30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ భూ వివాదాలు లేని నియోజకవర్గంగా దేవరకొండ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు భూ భారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. తమ ప్రభుత్వం 100 సంవత్సరాలు చెప్పుకునేలా ఒక గొప్ప చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.రైతులకు మేలు జరిగేలా ,భూ వివాదాలు లేని చట్టంగా ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం దొరికిందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో ఇలాంటి ఆకాశము లేదని, ధరణి వల్ల అనేక సమస్యలు వచ్చాయని అన్నారు. భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు.ఎంతోమంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీన్ని ప్రవేశపెట్టిన తర్వాత చట్టాన్ని తీసుకురావడం జరిగిందని,జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ అమల్లోకి వస్తుందన్నారు .అంతేకాక ప్రభుత్వం గత



ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా పదివేల మంది గ్రామ పాలనా అధికారులను నియమించనున్నామని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన, సన్న బియ్యం పంపిణీ ,వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని,వీటన్నిటిని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు .గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని ,గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని ,ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చు అని తెలిపారు.దేవరకొండ ఆడిషనల్ ఎస్పీ మౌనిక, దేవరకొండ డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ రామకాంత్ శర్మలు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు, మాజీ శాసనసభ్యులు యాదగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎంఈఓ కృష్ణ



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 17,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ పల్లెపహాడ్ లో ఎంపీయుపిఎస్ ఆర్అండ్ఆర్ కాలనీ వన్ పాఠశాలలో 2025-2026 నూతన విద్యా సంవత్సరం అడ్మిషన్ల కొరకు పాఠశాల యొక్క కరపత్రాన్ని గురువారం గజ్వేల్ ఎంఈఓ కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని ప్రైవేట్ స్కూల్లో లేని విద్య ప్రభుత్వ పాఠశాలలో అందివ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన టీచర్స్ చేత విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాలు, క్రీడలు, విలువలు, సామాజిక స్పృహ వంటి అనేక విషయాలపై అవగాహన కూడా కల్పిస్తామన్నారు. పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్యతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందివ్వడం జరుగుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల మాట్లాడుతూ గురువారం నుండి ముంపు గ్రామాలలో పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్తూ ప్రభుత్వ పాఠశాలలో ఎల్కేజీ నుండి 7వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో ఉన్న వసతులు గురించి తల్లిదండ్రులకు వివరించి పిల్లలకు మంచి విద్య మంచి భవిష్యత్ అందించాలంటే ప్రభుత్వ పాఠశాలలకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, ప్రభావతి, గీతా మాధురి, శ్వేత, శ్రీకరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూ వివాదాలు లేకుండా భూ భారతి చట్టం....

### - గరిమా అగర్వాల్, సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్



నంగునూరు, ఏప్రిల్17(తెలంగాణ పత్రిక):భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదం చేస్తుందని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. నంగునూరు మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ లో గురువారం మధ్యాహ్నం భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరిమా అగర్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం సదస్సులు నిర్వహిస్తున్నదని తెలిపారు. కొత్త భూ భారతి చట్టం పూర్తి స్థాయిలో అమల్లోకి తీసుకువస్తున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ చట్టంపై సమగ్ర అవగాహనను కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా భూమికి సంబంధించి పెండింగ్ సమస్యల పరిష్కారానికి అవకాశం ఇస్తుందన్నారు. ధరణి చట్టంలో ఆర్ఓఆర్ మ్యుటేషన్లో వివాదాలు ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం ఉండేది కాదని, కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని చెప్పారు. భూ భారతి చట్టంలో అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించడంతో కల్పించారని చెప్పారు. వారం రోజుల గడువుతో నోటీసులు ఇచ్చి సమస్యను పరిష్కరించడానికి వీలు ఉందన్నారు. ధరణి కారణంగా దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న భూ వివాదాలను ఈ కొత్త చట్టం ద్వారా పరిష్కరించేందుకు వీలు కలుగుతుందని ఆమె తెలిపారు. సాదా బైనామాల ద్వారా పెండింగ్లో ఉన్న రిజిస్ట్రేషన్లను ఈ చట్టం ద్వారా పూర్తి చేసి పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తారని పేర్కొన్నారు. భూ వివాదాల కారణంగా ధరణి పోర్టల్లో కనిపించకుండా పోయిన సర్వే నెంబర్ల సమస్య పరిష్కారం అవుతుందన్నారు. రైతులకు పట్టాదారు పాసు పుస్తకం చేతికి రావడంతో పాటు భూమిపై హక్కులు పొందడానికి ప్రభుత్వం అందించే పథకాల లబ్ధి పొందడానికి వీలు కలుగుతుందని చెప్పారు. భూభారతి చట్టం ద్వారా వీలునామా, వారసత్వ మ్యూటేషన్లకు తహసీల్దార్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భూములపై హక్కు ఉండి రికార్డుల్లో నమోదు కాకపోతే సరి చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఈ అంశాలతో పాటు పలు అంశాలు భూ భారతి ఈ అవగాహన సదస్సుల ద్వారా రైతులకు సంపూర్ణ అవగాహన కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్ ముఖ్య వక్తగా పాల్గొని, భూభారతి చట్టం యొక్క కీలక అంశాలను వివరించారు. భూభారతి చట్టం ముఖ్యాంశాలు, ఆర్ఓఆర్లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదాబైనామాల క్రమబద్ధీకరణ, అప్పిల్ వ్యవస్థ, భూధార్ కార్డులు, ఈ చట్టం ఏ భూములకు వర్తిస్తుంది, ఇంటి స్థలాల హక్కుల రికార్డు వంటి అంశాలపై రైతులు, ప్రజా ప్రతినిధులకు విస్తృతంగా తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, ప్రజా ప్రతినిధులు తమ సందేహాలను, సలహాలను అడిగారు. అధికారులు ఓపికతో సందేహాలను నివృత్తి చేశారు. సలహాలను స్వీకరించారు. ఈ సదస్సు భూభారతి చట్టంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సదానందం, డీపీవో దేవకీ దేవి, తహశీల్దార్ సరిత వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుకు నెలాఖరు వరకు పొడిగించాలి..!

### రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన బీసీ సంఘం నేత పిడిశెట్టి రాజు.

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక)రాజీవ్ యువ వికాసం గడువును ఏప్రిల్ చివరికి వరకు పొడిగించాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బి ఆర్ ఎస్ నేత పిడిశెట్టి రాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు గురువారం వెంకటేశ్వర్లపల్లి(పీవీ నరసింహరావు కాలనీ) లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 6ఆరువేల కోట్లతో చేపట్టిన ఈ పథకం గడువు పొడిగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ, రవాణా శాఖ , బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు లేఖలు రాసినట్టుగా ఆయన అన్నారు. యువ వికాసం దరఖాస్తు కోసం ఏర్పాటు చేసిన సర్వర్ సాంకేతిక సమస్యలతో మొరాయించడంతో పాటు లక్షల సంఖ్యలో ధ్రువీకరణ పత్రాలు తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ లో ఉన్నాయని ఏప్రిల్




మాసంలో ఎక్కువ సెలవు దినాలు కావడంతో దరఖాస్తుదారులకు మరింత గడువు ఇవ్వాలనీ రాజు వెల్లడించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల కు పాల్పడుతోంది ....

### - గుండు భూపేశ్, బీ ఆర్ ఎస్ పార్టీ నంగునూరు మండల ఇంచార్జి



నంగునూరు, ఏప్రిల్ 17(తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జి గుండు భూపేశ్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో గురువారం పార్టీ ఈ నెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ సన్నాహాక సమావేశాన్ని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గుండు భూపేశ్ మాట్లాడుతూ మగ్దుంపూర్ గ్రామం నుండి కనీసం రెండు వందల మంది సభకు వచ్చేలా చూడాలని సూచించారు.జిల్లాలో నంగునూరు మండలం నుంచి అత్యధిక జనాన్ని తరలించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, నంగునూర్ పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచి మయోజు చక్రపాణి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అచ్చిన మల్లయ్య, పార్టీ నాయకులు బట్ట బాలరత్నం, కడారి ప్రభాకర్ రెడ్డి, పలారపు శ్రీనివాస్ రెడ్డి, జాప రాములు, తాటికొండ రాజు, బట్ట యాదయ్య, పేర్న సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి జాతర

## - నేడు రథోత్సవం- 22 వరకు మహెూత్సవాలు-ధర్మకర్తల మండలి చైర్మన్ సతీష్ కులకర్ణి







రాయికోడ్ ఏప్రిల్ 15 తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబురావు రాయికోడ్ మండల కేంద్రమైన రాయికోడ్ లో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి భక్తుల కొంగుబంగారంగా విరాజల్లుతుంది. ఈనెల 17 నుండి 22 వరకు జాతర మహెూత్సవాలు నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ సతీష్ కులకర్ణి, ఈవో శివ రుద్రయ్య స్వామిలు తెలిపారు. 17న ఉదయం ఆరు గంటలకు ధ్వజారోహణం, శిఖర పూజ, శ్రీ వీరభద్ర స్వామికి అభిషేకం, కుంకుమార్చన ఉదయం 11 గంటలకు శ్రీశ్రీశ్రీ 108 శ్రీ శివాచార్య గంగాధర స్వామి బీదర్ చే పాదపూజ, తీర్థ ప్రసాదములు రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం నిర్వహించబడుతుంది అన్నారు. 18న శుక్రవారం ఉదయం స్వామి వారి మహా రుద్రాభిషేకం, పల్లకి సేవ, అగ్నిగుండం మధ్యాహ్నం 3 గంటలకు వీరభద్ర స్వామి కళ్యాణం అనంతరం శ్రీశ్రీ 108 సద్గురు సోమలింగ శివాచార్య మహాస్వామి బీచ్కుందచే తీర్థ ప్రసాద వితరణ, అదే రోజు సాయంత్రం 6 గంటలకు రథోత్సవ కార్యక్రమం, శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయం నుండి బసవేశ్వర మందిరం వరకు చెరునుఅన్నారు. అదే రోజు రాత్రి 10 గంటలకు శ్రీ శ్రీ బీరప్ప స్వామి నాటక ప్రదర్శన ఒకటో భాగం ఉంటుందన్నారు. తేదీ 19 న శనివారం ఉదయం శ్రీ వీరభద్రేశ్వర భద్రకాళి మాత మల్లికార్జున సహస్ర బిల్వార్చన, శ్రీ వీరాంజనేయ స్వామి పూజ కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం 5 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతుందన్నారు. రాత్రి 9 గంటలకు వివిధ గ్రామాల కళాకారులచే భజన కార్యక్రమం ఉంటుందన్నారు ఈనెల 20న ఆదివారం ఉదయం అమ్మవారి కుంకుమార్చన రాత్రి 9 గంటలకు శ్రీ బీరప్ప స్వామి నాటక ప్రదర్శన రెండవ భాగం నిర్వహించబడుతుందన్నారు.

21న సోమవారం ఉదయం స్వామి వారి అభిషేకం ఆకుల పూజ దంపతుల పూజ రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. చివరిరోజైనా ఈనెల 22న మంగళవారం ఉదయం 8 గంటలకు వీరభద్ర స్వామి భద్రకాళి మాత అమ్మవార్ల అభిషేకం జరుపబడుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు రథోత్సవం తిరిగి బసవేశ్వర మందిరం నుండి శ్రీ వీరభద్రేశ్వర దేవాలయమునకు చేరునన్నారు. అదేరోజు రాత్రి 9 గంటలకు శ్రీ బీరప్ప స్వామి నాటక ప్రదర్శన మూడో భాగం నిర్వహించబడునన్నారు. వివిధ గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. ప్రతిరోజు దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మండల కేంద్రమైన రాయికోడ్ లో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి దేవస్థానం సంగారెడ్డి జిల్లాలో గల అతి ప్రాచీన పుణ్యక్షేత్రం. 14, 15 వ శతాబ్దం మధ్యకాలంలో కాకతీయులు విజయనగర సామ్రాజ్యం మూలమధ్య కాలానికి చెందినది. విజయనగర సామ్రాజ్య శిల్ప రీతిలో గల ఈ విగ్రహాలు రాయలసీమ ప్రాంతం నుండి రాయికోడ్ మీదుగా కర్ణాటక మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి చెందిన భక్తులు వారి ప్రాంతానికి తరలిస్తుండగా రాత్రి చీకటి పడగా రాయికోడులోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం ప్రణంగా ప్రాంగణంలో సేద తీరారు. వాళ్లు తిరిగి బయలుదేరు సమయానికి విగ్రహం ఎంతకు కదలకపోవడంతో మరు నాడు రాత్రి వారికి స్వామి వారు గజ్జల నవ్వడి గంటారావముల శబ్దంతో వారికి దర్శనమిచ్చి ఇవే నాకు సరియైన పుణ్యక్షేత్రం అని నేను ఇక్కడే స్వయం ప్రచురితంగా వెలుగుతానని పలికేను. నేటికీ కర్ణాటక మహారాష్ట్ర ప్రజలు ఇలవేల్పుగా దేవి ప్రమాణంగా వెలుగొందుతుంది ఏకశిలా విగ్రహం 6.5 అడుగుల ఎత్తు 6 అడుగుల వెడల్పు కలిగిన శిలపై శ్రీ వీరభద్రేశ్వర స్వామి మరియు భద్రకాళి అమ్మవారు ఒకే శిలపై ఏ ఆధారం లేకుండా ఉన్న స్వామి అమ్మవార్ల శిల సౌందర్యం వర్ణనాతీతం, చూపు మరల్చరాని అద్వితీయము అమరము.

ప్రచండప్రతాప రుద్ర రౌద్రవతారుడైన ఈ రాయికోడు వీరభద్రుడు ఉదయము బాల వీరభద్రుడిగా, మధ్యాహ్నము యువ వీరభద్రుడిగా, సాయంత్రం వృద్ధ వీరభద్రుడిగా, నేటికీ భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఈనాటికి శ్రీ వీరభద్రుడు తన మహిమను ప్రదర్శిస్తూనే ఉన్నాడు.

భక్తులకు కలలో గజ్జల సవ్వడులు ఘంటారావములతో ప్రత్యక్షమై వారి కోరికలను తీర్చుతూ నిర్వహణని తెలియజేస్తున్నాడు. శ్రీ వీరభద్రేశ్వర స్వామి వారి పేరున ముడుపులు మొక్కులు మొక్కిన వారు వారి అనుభవాలు నేటికీ వివరిస్తూనే ఉన్నారు. వారు వివరించిన భావముల సారము వారిని దర్శించిన పూజించిన, స్మరించిన, దీపారాధన సకల ఐశ్వర్య ఆరోగ్యం కలుగును దుష్ట గ్రహ దోషములు భూత ప్రేత పిశాచాదీ భయమును తొలగిపోవును. ఇట్టి విషయాలలో స్కంద పురాణంలో సైతం వివరించబడినవి మత్స్య పురాణంలో, దేవి భాగవంలో చెప్పిన విధంగా 108 శక్తి పీఠాలలో ఈ భద్రకాళి దేవి పేరు కూడా ఉండడం విశేషం. ఇటీవల శిథిలమైన గుండం ప్రాంతంలో నూతన గుండం నిర్మించగా ఆ గుండంలోనికి జలాదారులు తూర్పు దిశగా ఉన్న నీరు తీయ్యగా, దక్షిణ దిశలో నీరు ఉప్పుగాను, ఉత్తరం దిక్కున మీరు చప్పగా ఉంటాయి అని అట్టి నీరు సేవించిన సకల పాపములు దోషములు తొలుగునని భక్తుల నమ్మకం.

# జోరుగ సాగుతున్న వారపు సంతా



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్17(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం రాజక్కపేట గ్రామంలో వారపు సంత ప్రతి బుదవారం జోరుగా సాగుతోంది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, కూరగాయల కొరకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు నాలుగు వారాల నుండి గ్రామంలో సంతా మాఊరి సంతా వారానికోసారి జోరుగ సాగేటి సంతా అన్నట్లుగా నాలుగు వారాలుగా సాగుతున్నది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వారి అవసరాలకు సరిపడా కూరగాయలు విక్రయించడం జరుగుతుంది. ఈ సంతకు చుట్టుపక్కల గ్రామాల నుండి చిన్నకోదూరు, రైతులు వచ్చి కూరగాయలను అమ్ముకోవడం జరుగుతుంది. ప్రజలకు అందుబాటులో సంత ఏర్పాటు చెయ్యడం సంతోషం అని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# అంగన్వాడి పిల్లల గ్రాడ్యుయేషన్ డే



పటాన్చెరు ఏప్రిల్ 17( తెలంగాణ పత్రిక): సంగారెడ్డి జిల్లా బొల్లారం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 19 అంగన్వాడి సెంటర్ల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని గడ్డపోతారం మున్సిపాలిటీ. లక్ష్మీపతి గూడెంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని %జణూూ% జైరాం నాయక్ %×జణూ% సూపర్వైజర్ మీరా బాయి తో కలిసి మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యాబోధన నేర్చుకోవడం వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకోవడం జరుగుతుందని నేటి పిల్లలే రేపటి భావిభారత పౌరులని తెలిపారు. ఆడుకోవడానికి పరికరాలు డ్రాయింగ్స్ పెయింటింగ్స్ అనేకమైన విషయాలు పిల్లలు నేర్చుకోవడం చాలా సంతోషకరమని రాబోయే రోజుల్లో ఈ పిల్లలకు ఉన్నత చదువులకు ఇలాంటి వాతావరణం చాలా తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లావణ్య .అశోక్. కృష్ణ రమేష్ ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు

# యువత ఆర్థికంగా ఎదగాలి

సదాశివపేట,ఏప్రిల్ 17,(తెలంగాణ పత్రిక) సదాశివపేట మాజీ కౌన్సిలర్ ఇలియాజ్ షరీఫ్ సోదరుడు ఏర్పాటుచేసిన కేఎస్ ఎలక్ట్రానిక్ షో రూమ్ ను సుప్రీంకోర్టు న్యాయవాది, మన బిన్ ఫౌండేషన్ చైర్మన్ ఎంఎ ముఖీమ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆర్థికంగా బలపడాలంటే వ్యాపార రంగంలో రాణించాలన్నారు. ఈ వ్యాపారంలో యజమాని తోపాటు మరో నలుగురు ఆర్థికంగా బలపడటం జరుగుతుందన్నారు. స్వశక్తితో ఆర్థికంగా ఎదిగి మరో నలుగురికి ఆదర్శవంతంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ఈడీ ని అడ్డుపెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తున్న మోదీ..

## - నేషనల్ హేరాల్డ్ కేసులో సోనియా,రాహుల్ పై ఈడి చార్జిషీట్ అన్యాయం..ప్రజాక్షేత్రంలో బీజేపీ సంగతి తేల్చుతాం..కక్ష్యపూరిత రాజకీయాలకు తెర దించుతాం...మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్



వెల్దుర్తి, ఏప్రిల్ 17, (తెలంగాణ పత్రిక):సిబిఐ, ఈడి లాంటి దర్యాప్తు సంస్థలను అడ్డుపెట్టుకుని కేంద్రంలోని బీజేపీ సర్కార్ ప్రతిపక్షాల నాయకుల పై అక్రమ కేసులు బనాయిస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది అని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ ఆరోపించారుఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఈడి ని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై తప్పుడు కేసులు బనాయిస్తూ రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతూ ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై కేసులు పెడుతున్నారని ఆరోపణలు గుప్పించారు. అడ్డగోలుగా బ్యాంకుల్ని ముంచిన కార్పొరేట్ వ్యాపారస్తులకు మద్దతునిస్తూ వారిని దేశం దాటిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలను నిండా ముంచుతుందన్నారు. నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా వ్యవహరిస్తూ సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను చార్జిషీట్లో చేర్చడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రతిపక్ష నాయకుల పై తప్పుడు కేసులు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలోనే ఎండగడతామన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుల పై పెట్టిన తప్పుడు కేసులను ఉపసంహరించకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రతిఘటిస్తామనిమెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ హెచ్చరించారు.

# సివిల్ కాంట్రాక్టర్ల బిల్లులు సకాలంలో అందక ఇబ్బంది పడుతున్న కాంట్రాక్టర్లు



పినపాక,, ఏప్రిల్ 17,(తెలంగాణ పత్రిక)మణుగూరు ఏరియా సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిఎం గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేత, ఈ సందర్భంగా సివిల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామచంద్రన్ మాట్లాడుతూ గత ఏడు నెలలు ఉండి కాంట్రాక్టర్ల బిల్లుల విషయంలో అకౌంట్ సెక్షన్ కావచ్చు కొత్తగూడెం ఆడిట్ విభాగం కావచ్చు కాంట్రాక్టర్ల బిల్లులు విషయంలో తీవ్ర జాప్యాన్ని . నివారించాలి అన్నారు కాంట్రాక్ట్ కార్మికులకు ఏడో తేదీ లోపు పేమెంట్ చేయకుంటే. అధికారుల నుండి కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామని ఇబ్బందులు పెడుతున్నారు మాకు సంబంధించిన బిల్లులు అకౌంట్స్ నుండి ఆడిట్ కి పోయి వచ్చేలోపు 10 నుండి 15 రోజులు పడుతుంది తదుపరి బిల్లుల కోసం ఎకౌంట్స్ కి వెళ్ళగా ఎకౌంట్స్ వాళ్లు ఫండ్స్ లేవు అంటున్నారు కాంట్రాక్టుల బిల్లుల విషయంపై సింగరేణి యాజమాన్యం తగు చర్యలు తీసుకొని బిల్లులు సకాలంలో అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న కాంట్రాక్టర్లు కొమురయ్య, మృగన్ సుబ్బారెడ్డి, సాయిబాబా, కృష్ణ, దొమ్మటి రవి వెంకట్రావు, కృష్ణ, తదితర కాంట్రాక్టర్లు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే దుంతి మాధవరెడ్డికి మంత్రి పదవి రావాలని మేడారం సమ్మక్క సార్లమ్మకు ప్రత్యేక పూజలు టిపిసిసి సభ్యులు



నర్సంపేట ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి రావాలని మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్,సొంటి రెడ్డి నిరంజన్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చర్లా శివారెడ్డి ఆధ్వర్యంలో మొదట మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మ వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు...

# టమాటా సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చు

## - టమాటో ఈజెడ్ 9120 సాగు చేయాలనీ సూచన - ఎన్ జా జాడేన్ ఇండియా నెదర్లాండ్ కంపెనీ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ జె. కరుణ సాగర్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్17(తెలంగాణ పత్రిక):సీఎస్ఏ సంస్థ ఆధ్వర్యంలో ఎన్ జా జాడేన్ ఇండియా నెదర్లాండ్ కంపెనీ వారు గురువారం దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామంలో ఆరుతడి పంటలపై ఆ కంపెనీ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ జె. కరుణ సాగర్ రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టమాటో ఈజెడ్ 9120 రకంతో 365 రోజులు రైతులు పంట పండిచవచ్చాన్నారు. ఇతర కంపెనీలకు ధీటుగా ఈ రకం టమాటా సాగులో రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు. టమాటా తో పాటు బెండకాయ, సొరకాయ, గుమ్మడికాయ, బంతి, క్యాబేజి తో పలు రకాల పంటల విత్తనాలు సాగు చేసుకోవచ్చన్నారు. ఈ ఆరుతడి పంటల సాగు విధానంలో కంపెనీ ప్రతినిధులు సూచించే మెలుకువలు, సంరక్షక చర్యలు పాటించాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ములుగు మండలంలో రైతులు సాగు చేసే విధానాన్ని ఇక్కడి రైతులకు అర్థమయ్యేలా పంట సందర్శనలు ఏర్పాటు చేస్తామని ఆసక్తి గల రైతులు సమాచారం ఇవ్వాలని కోరారు. అంతకు ముందు పలువురు రైతులు సాగు చేస్తున్న పంటల పై ఆరా తీసి, వస్తున్నా దిగుబడి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రైతులకు తలెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. తదనంతరం గ్రామంలో టమాటా రైతు కుకునూరి యాదగిరి సాగు చేస్తున్న పంటను పరిశీలించి మొక్క దృఢత్వానికి, సోకినా ఎర్ర పేను నివారణకు అభాసిన్, కాయ సూది పురుగుకి బెనివియా, పెండల్, మొక్క రికవరీ కావటానికి జెనక్సియా పిచికారీ చేయాలనీ సూచించారు. కార్యక్రమంలో సీఎస్ఏ సంస్థ ప్రతినిధులు శ్రీశైలం , ఎన్ జా జాడేన్ ఇండియా కంపెనీ సెల్స్ మెన్ దామోదర్ రెడ్డి, దుబ్బాక ఎఫ్ పి ఓ డైరెక్టర్లు కె.యాదగిరి, కె.లింగం, ఆర్ లింగం, సీఈవో భాస్కర్ రెడ్డి, రైతులు కనకయ్య, రాములు, మోహన్ రెడ్డి,యాదగిరి, సత్తయ్య, రాజు నరేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



# సుధా హైస్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

## -అందరిని ఆకట్టుకున్న లవకుశ పాట




పాలకుర్తి, ఏప్రిల్ 17(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా హై స్కూల్లో గురువారం కిండర్ గార్డెన్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ... గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థులకు ఒక మరుపురాని జ్ఞాపకంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రీ ప్రైమరీ నుండి ప్రైమరీ విద్య లోకి వెళ్తున్నారని, గ్రాడ్యుయేషన్ డే అనేది జీవితంలో మరుపురాని ఘట్టమని అన్నారు . విద్యార్థులందరూ ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. పాలకుర్తి మండల కేంద్రంలో అత్యుత్తమ విద్యా బోధనకు కేరాఫ్ అడ్రస్ గా సుధా స్కూల్ నిలుస్తుందని అన్నారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. యూకేజి విద్యార్థినిలు అన్విక, శ్రీయాన్సీ లవకుశ పాటకు చేసిన డాన్స్ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారంలో ఫింగర్ ప్రింట్ కీలకం సంగారెడ్డి జిల్లా ఎస్పీ

సంగారెడ్డి ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. కేసుల పరిష్కారం లో ఫింగర్ ప్రింట్ కీలకమని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఫింగర్ప్రింట్, ఎం ఎస్ డి సి డివైసీ పై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో నమోదు అవుతున్న ఆర్సి తగాదాలు కేసులు, సస్పెక్ట్ చెక్కు. గుర్తుచేయాలని మృతదేహాల ఫింగర్ ప్రింట్ సేకరించాలని కేసుల చేతనకు కృషి చేయాలని ఆయన సూచించారు జిల్లాలో జరుగుతున్నటువంటి మోసాలు జరగకుండా ఉండడానికి ఫింగర్ ప్రింట్ కంపల్సరీ అవసరమని ఆయన తెలిపారు. మోసాల నుండి భయపడలంటే అధికారులు ఫింగర్ ప్రింట్ తీసుకొని వారిని గుర్తించాలని ఆయన సూచించారు. ప్రతి విషయంలోనూ ఫింగర్ ప్రింట్ అవసరం ఉంటుందని ఆయన తెలిపారు ఇలాంటి అప్పుడు జిల్లాలు జరుగుతున్నటువంటి మోసాలను అరికట్టి అధికారులు అందరూ కలిసికట్టుగా ఉండి ఆయా శాఖల వారీగా వృత్తిపరమైన పనులు చేయాలని ఆయన సూచించారు.



పెనుబల్లి, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక)పెనుబల్లి మండలం, బ్రహ్మాలకుంట గ్రామం లో దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రం ను గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, రైతుల పంట కు బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి బట్టికి, తుమ్మలకి, పొంగులేటి లకు ఎమ్మెల్యే ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండల, రైతు సోదరులు, బ్రహ్మాలకుంట గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

# వాహన చోదకులు..
# రెండున్నర గంటల కోసారి వాకింగ్ చేయాలి

### - సుమన్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ,సిద్ధిపేట



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక):దూర ప్రయాణాలకు వెళ్లే డ్రైవర్లు ప్రతి రెండున్నర గంటలకు ఒకసారి వాహనాన్ని నిలిపి అయిదు ఆరు నిమిషాలు వాకింగ్ చేసి, టీ లేదా కాఫీ తాగడం మంచిదని సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డ్రైవింగ్ ప్రారంభించిన రెండున్నర గంటల తర్వాత డ్రైవర్ కళ్ళు తెరిచి ఉన్నప్పటికీ చూపు(దృష్టి)లోకి వచ్చే దృశ్యాలను మెదడు రికార్డు చేయదని, విశ్లేషించదని చెప్పారు. ఇది చాలా మంది డ్రైవర్లకు తెలియని శారీరక మరియు మానసిక స్థితి అని తెలిపారు. దీనినే రహదారి హిప్నాసిస్ అంటారని పేర్కొన్నారు. రహదారి హిప్నాసిస్ డ్రైవింగ్ ప్రారంభించిన రెండున్నర గంటల తర్వాత ప్రారంభం అవుతుందని తెలిపారు. రహదారి హిప్నాసిస్ వల్ల ముందున్న వాహనాన్ని వెనుక నుండి ఢీకొట్టే ప్రమాదం పెరుగుతుంది అని చెప్పారు. ఇది ప్రధానమైన ప్రమాదకరమైన పరిణామం అని పేర్కొన్నారు. రహదారి హిప్నాసిస్ లో ఉన్న డ్రైవర్ ఢీకొన్న క్షణానికి ముందు గడిచిన 15 నిమిషాల్లో ఏమీ గుర్తు పట్టలేడు అని తెలిపారు. తన వాహన వేగం, లేదా ముందున్న వాహనం వేగాన్ని గ్రహించలేడు అని అన్నారు. ఢీకొట్టే వేగం సాధారణంగా 140 కి.మీ. కంటే ఎక్కువగా ఉంటుందన్నారు. డ్రైవింగ్ సమయంలో చుట్టుపక్కల వాహనాలు, ప్రదేశాలు గమనించడం, గుర్తుంచుకోవడం ముఖ్యమని తెలిపారు. వాహనాన్ని నడుపుతున్నప్పుడు గత 15 నిమిషాల నుంచి ఏమీ గుర్తుకు లేకపోతే అది ప్రమాద సంకేతమని చెప్పారు. వాహనం నడిపే వారు మృత్యు ప్రాంతంలోకి ప్రవేశిస్తున్నారని దీని అర్థం అన్నారు. రహదారి హిప్నాసిస్ ఎక్కువగా రాత్రిపూట జరుగుతుందని పేర్కొన్నారు. ప్రయాణీకులు నిద్రలో ఉండగా, డ్రైవర్‌కు నిద్ర వత్తిడి ఎక్కువగా ఉంటుందని ఫలితంగా రహదారి హిప్నాసిస్ కు గురవుతారని చెప్పారు. అందువల్ల డ్రైవర్ తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. కళ్లు తెరిచి ఉన్నా, మనసు మూసుకు పోతే ప్రమాదాలు తప్పవని హెచ్చరించారు. వాహనాలను నడిపేటప్పుడు ప్రతి రెండున్నర గంటలకు ఒకసారి గానీ, డ్రైవింగ్ చేస్తున్న ప్రస్తుత క్షణానికి 15 నిమిషాల ముందు నుంచి ఏమీ గుర్తుకు లేకపోతే వెంటనే తప్పనిసరిగా వాహనాలను రహదారి పక్కన నిలిపివేసి నిలిపి వేయాలన్నారు. డ్రైవర్ వాహనం దిగి ఐదు నుంచి ఆరు నిమిషాల పాటు ఆపి వాకింగ్ చేయాలని సూచించారు. టీ లేదా కాఫీ తాగాలని చెప్పారు. దీనివల్ల రహదారి హిప్నాసిస్ నుంచి బయటకు వస్తారని చెప్పారు. దీనివల్ల రహదారి ప్రమాదాలు జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. వాహన చోధకులు ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని సూచించారు.

# కల్లూరు మండలంలో
# జై బాపు, జై భీమ్, జై సంవిదాన్





కల్లూరు, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక)ఏఐసీసీ పిలుపు మేరకు కల్లూరు వ్యవసాయ కమిటీ మార్కెట్ యాడ్ లో గురువారం కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువల్ల దుర్గా ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రం లో మత విద్వేష పార్టీ లను ముఖ్యం గా దేశం లో బీజేపీ పార్టీ ని తరిమికొట్టాలి అని తెలిపారు. దేశ స్వాతంత్ర యోధుడు మహాత్మా గాంధీజీని కించపరుస్తూ, వారి త్యాగాలను అవమాన పరుస్తూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ మనకు అందించిన మన హక్కులను కలారాస్తున్న తరుణం లో నేటి సమాజం లో మనం అందరం కలిసికట్టుగా ఏకమై గ్రామ, గ్రామాన గడప గడపకు దేశ గొప్పతనం, మహనీయులు త్యాగాలు, బాపూజీ కన్న కలలు, అంబేద్కర్ రాజ్యాంగ హక్కులు ప్రజల్లో కీ తీసుకురావాలి అని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర%శీ% లో ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా ఇవ్వని హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రులు బట్టి , తుమ్మల , పొంగులేటి ఆధ్వర్యంలో సహకారం తో ఉమ్మడి ఖమ్మం జిల్లా మరియు సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలి అని కార్యకర్తలకు తెలిపారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో గెలిచిన 15 నెలలు కాలం లోనే 800 కోట్లు రూపాయలు నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటం మాములు విషయం కాదు అని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం ఎలా నిర్వహించాలి అని దిశా నిర్దేశం చేసిన అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తో ప్రతిజ్ఞ చేయించార. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యా, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు,కల్లూరు మండలం సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండలం, కల్లూరు పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రాణం పోయాక ఓదార్పు ఎవరికీ కావాలి
# ప్రాణాలు పోకుండా సమస్యను పరిష్కరించాలి

**- ప్రమాదాలకు నిలయంగా మారుతున్న హెూర్డింగ్స్ -అనుమతులు లేని హెూర్డింగ్స్ తో పొంచి ఉన్న ముప్పు - రెప్పపాటులోనే ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు-రవాణా శాఖ ఆర్ అండ్ బి అధికారులు సింగరేణి అధికారులు స్పందించాలి- అనుమతులు లేకుండానే హెూల్డింగ్స్ ఏర్పాట్లు -దారి పొడుగుతా ఉన్న అనుమతులు లేని హెూర్డింగ్స్ ను తొలగించాలి -అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన హెూర్డింగ్స్ పై చర్యలు తీసుకోవాలి**







పినపాక,, ఏప్రిల్ 18 ( తెలంగాణ పత్రిక) భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి లక్ష్మీదేవి పల్లి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు వెంబడి ప్రమాదాలకు నిలయంగా మారుతున్న అనుమతులు లేని హెూర్డింగ్స్. చుంచుపల్లి మండల పరిధిలో రుద్రంపూర్ నేషనల్ హైవే రోడ్డులో అక్రమంగా పంచాయతీల అనుమతులు లేకుండా ఎవరి ఇష్టం వచ్చిన రీతిగా వారు హెూర్డింగ్స్ ఏర్పాటు చేసుకున్నారు. ప్రాణాలు పోయాక ఓదార్చే ఏం లాభం. ముందస్తు గా పంచాయతీలలో రుసుము చెల్లించి అనుమతుల తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కడెక్కడో హాస్పటల్ ప్రారంభోత్సవాలు అయితే అడ్వటైజ్మెంట్ మాత్రం అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇవేమీ పంచాయతీ మున్సిపల్ అధికారులకు కనిపించడం లేదు. రుద్రంపూర్ త్రీ ఇంక్లైన్ 14 నెంబర్ లక్ష్మీదేవి పల్లి ఇలా ఎక్కడపడితే అక్కడ హెూర్డింగ్స్ సొంతగా ఏర్పాట్లు చేసుకున్నారు వాటి నిర్వాహకులు. ఇక్కడ వరకు అంతా బాగానే ఉంది కానీ రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులు హెూర్డింగ్స్ చూస్తూ రెప్పపాటు లోనే ప్రమాదాలకు గురవుతున్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం ముదిరాజ్ భవనం వద్ద హెూర్డింగ్స్ ఏర్పాటు చేశారు. వీటికి అనుమతులు ఉన్నాయా వీటివల్ల ఎవరికి ఉపయోగం పంచాయతీలకు మున్సిపాలిటీలకు ఆదాయం రాకుండా గండి కొడుతున్నారు. మరి పంచాయతీలకు మున్సిపాలిటీలకు ఆదాయం సమకూర్చే ఇటువంటి వాటిపైన అధికారులు




దృష్టి పెడితే బావుంటుంది. గతంలో పలు దినపత్రిక లో రెప్పపాటు లోనే ప్రమాదాలు అనే టైటిల్ తో ప్రచురించినప్పటికీ ఆనాడు వెంటనే స్పందించిన అధికారులు హడావుడి చేసినారు తప్ప పూర్తిగా నియంత్రించలేకపోయారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి హెూర్డింగ్స్ ను పూర్తిగా తొలగించి రోడ్డు వెంబడి వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా హెూర్డింగ్స్ తొలగించి ప్రాణాలు కాపాడాలని కోరుతున్న ప్రజలు. వీటిపై సింగరేణి అధికారులు రవాణా శాఖ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా ఏ ఒక్క ప్రాణము కోల్పోకుండా చూడాలని కోరుతున్న ప్రజలు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీబీజీక్స్ యూనియన్ నాయకులు రాచూరి శంకర్ కి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు. వనమా. రాఘవేంద్రరావు



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. హనుమాన్ బస్తీ నందు వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాసూరి శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘ వేందర్. ఈ సందర్భంగా వనమా రాఘవేందర్ రావు గారు మాట్లాడుతూ టీబీజీకేఎస్. యూనియన్ నాయకులు రాసూరి శంకర్ గారి మృతి. టీ బి జి కే ఎస్ యూనియన్ కు తీరని లోటని శ్రీ వనమా రాఘవ అన్నారు వనమా రాఘవ వెంట ఉర్దూగర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా మాజీ కౌన్సిలర్లు రుక్మాంధర్ బండారి అంబుల వేణు, పట్టణ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు బొందుగుల శ్రీధర్, నగేష హనుమాన్ బస్తి బి ఆర్ఎస్. పార్టీ నాయకులు పాల్గొని రాసూరి శంకర్ మృతికి సంతపం తెలియజేశారు.

# విద్యార్థిని సెల్ఫీ వీడియో కళ్ళు తెరుచుకొని అధికారులు

**- హెచ్ఎం నీ సస్పెండ్ చేయాలి- కుల మతం బేధాలు లేకుండా విద్యార్థుల మధ్య ఐక్యత పెంచాలి- విద్యార్థి నీతో ఎంక్వయిరీ చేసిన విషయాల్ని బహిర్గతం చేయాలి.- గర్ల్స్ ఆశ్రమ పాఠశాలల్లో లేడీ హెచ్ఎం నే నియమించాలి.- జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించాలి**



పినపాక,, ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక) రామచంద్రన్నపేట ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఘటనపై విద్యార్థి ,ఆదివాసి సంఘాలు స్పందిస్తూ విద్యార్థిని స్వగ్రామానికి వెళ్లి విద్యార్థిని విచారించడం జరిగింది. విద్యార్థిని. నాగజ్యోతి చెప్పిన వివరాల ప్రకారం నేను పెట్టిన వీడియో చూసి స్పందించిన ఐటీడీ అధికారులు మా ఇంటికి డిడి మేడం డి సి డి ఓ మేడం ఏ టి డి ఓ అధికారి వాళ్ళు నన్ను విచారణ చేయడానికి మా ఇంటికి వచ్చినారు. నన్ను వీడియో ఎలా చేశావు ఎవరన్నా చేయించారా నువ్వే చేసావా నీకు ఏవి ఇబ్బంది ఉన్నది నిజం చెప్పు అని నన్ను అడిగారు. నేను వీడియోని తీసి పెట్టింది వాస్తమని ఎవరు బలవంతంగా తీయమని నాకు చెప్పలేదని నేను ఆ వీడియోని అందరికీ అందజేయాలని ఆలోచనతో చేశానని నన్ను కులం పేరుతో ఇబ్బంది పెడుతున్నారని నేను డిడి కి చెప్పాను అనేక సందర్భాల్లో నన్ను తిడుతున్నారని ఇవన్నీ అందరికీ తెలియాలని ఈ వీడియోని లీడ్ చేశానని వాళ్ళకి చెప్పాను మేడం వాళ్ళ పదేపదే మార్చి మార్చి అడిగింది అడుగుతూ నన్ను కనిపించడం జరిగింది అయినా సరే నేనే వీడియో తీశాను నేను ఇబ్బంది పడ్డాను కాబట్టే నేను ఈ వీడియోని బయట పెట్టాను అని చెప్పాను. హెచ్ఎం పై ఏమి యాక్షన్ తీసుకుంటారో వేచి చూస్తున్నాను. పిడిఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యులు మునిగేలా శివ ప్రశాంత్ , టి జి ఏ ఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య , ఏ ఎస్ పి డివిజన్ అధ్యక్షులు మల్లు, దొర ఎస్ ఎఫ్ ఐ సంద్రా ఉపేందర్ నాయకులు మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల మధ్య ఐక్యతను పెంచాలని కుల మతం భేదం లేకుండా అందరికీ ఒకే విద్యని అందించాలని విద్యార్థులకు కులాలతో కూడిన విద్యను కాకుండా నాణ్యమైన విద్యని స్వచ్ఛమైన విద్యని విద్యార్థుల మధ్య ఐక్యతను పెంచే విద్యని కులాల పేరు లేకుండా విద్యని అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈరోజు నిన్న జరిగిన ఘటనపై ఐటిఐ అధికారులు వచ్చి విద్యార్థులని విచారణ చేశారని వివరణ అడిగితే పొంతనలేని సమాధానం చెప్పి అక్కడ నుండి వెళ్లిపోయారని వారు అన్నారు. విద్యార్థిని ఇంటికి వెళ్లి జరిగిన ఘటనపై వివరణ తీసుకొని పూర్తిస్థాయి విచారణ చేయకుండానే వెళ్లిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ నాయకులు అడిగినప్పుడు విద్యార్థిని ఒక్కొక్క సమాధానం చెబుతుందని వారంటూ హాస్టల్ కి వెళ్తున్నాము అని చెప్పి అధికారులు హాస్టల్ రాకుండా వెళ్లిపోవడం సరైన పద్ధతి కాదని నాయకులు విమర్శించారు. ఐటిడిఏ పై అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని సమస్య జరిగినప్పుడు తోతూ మంత్రంగా చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటున్నారు కాబట్టి మళ్ళీ మళ్ళీ సమస్యలు పురాణావతం అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులు ఎంక్వయిరీ చేసిన విషయాలని బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ఐదు రోజుల కిందట జరిగిన ఘటనపై పూర్తి సమాచారం హెచ్ఎం ఇవ్వకుండా ప్రవేట్ పంచాయతీ చేసి అగ్రిమెంట్ రాసుకొని ప్రవేట్ పంచాయతీకి హెచ్ఎమ్ కూడా వెళ్లడం దారుణమైన విషయమని వారన్నారు ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ హాస్టల్లో సమస్య వచ్చినప్పుడు పై అధికారులకు తెలియజేయకుండా ఆ విషయాన్ని అక్కడే కప్పుపుచ్చే ప్రయత్నం చేస్తూ కాలం గడుపుతున్న హెచ్ఎం పై ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకుంటారో అధికారులు స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు విద్యార్థిని సెల్ఫీ వీడియో విచారణ పూర్తి స్థాయిలో చేసి వేగవంతంగా సమస్యని పరిష్కారం చేయాలని వారు ఐటిడిఏ అధికారులని డిమాండ్ చేశారు. గర్ల్స్ ఆశ్రమ పాఠశాలలో అనేక సంవత్సరాల నుండి విద్యార్థి సంఘాలు ఆదివాసి సంఘాలు బాయ్స్ టీచర్స్ ని ఉంచకూడదని చెప్పినప్పటికీ అదే పద్ధతిలో ఐటిఐ అధికారులు కొనసాగించడం వలన ప్రతిసారి ప్రతి హాస్టల్లో సమస్యలు తలెత్తుతున్నాయని సాయంత్రం 6 దాటితే హాస్టల్లో బాయ్స్ టీచర్స్ ని ఉంచకుండా ప్రధాన బాధ్యత లల్లో నియామకాలు లేకుంటే సమస్యలు జరగకుండా ఉంటాయని వారు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే ఐటీడీఏ అధికారులు స్పందించి హెచ్ఎం ని సస్పెండ్ చేయాలని, గర్ల్స్ హాస్టల్ లో గర్ల్స్ హెచ్ఎం ని నియమించాలని వారు డిమాండ్ చేశారు. నారాయణరావుపేట కురం బుర్రయ్య గ్రామ పెద్ద వివరణ.కులాలతో విద్యని కాకుండా అందర్నీ సమానంగా చూడాలని పిల్లల దగ్గర కులాల గురించి మాట్లాడొద్దని మరణమైన విద్య అందించి వారిని మంచి భవిష్యత్తు ఉండేలా ఎదిగేలా తయారు చేయాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు దండుగుల రామ్ చరణ్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు దాసరి సాయన్న, విద్యార్థిని తల్లిదండ్రులు సురేష ,పార్వతి, గ్రామ పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైంది నల్గొండ జిల్లా ఘటనపై క్యాండిల్ ర్యాలీ



కాగజ్‌నగర్, ఏప్రిల్ 17: కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని మహిళలు, విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. ఇటీవల నల్గొండ జిల్లాలో జరిగిన ఘటనపై కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో క్యాండిల్ ర్యాలీ తీశారు. ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాకు చెందిన మల్లీశ్వరి కుల వివక్ష కారణంగానే ఆత్మహత్యకు పాల్పడిందని, ఇందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## పాండురంగాపురం నివాసి మార్గం సత్యనారాయణ కుమార్తె వివాహ ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని.పాండురంగాపురం గ్రామస్తులు మార్గం సత్యనారాయణ.కుమార్తె వివాహం సందర్భంగా గురువారం ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు. పాల్గొని పెండ్లి కుమార్తెను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్ అడేపు చిన్న వెంకటరామయ్య, మార్గం మల్లయ్య, పవన్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి- తహసిల్దార్



పినపాక, ఏప్రిల్ 17(తెలంగాణ పత్రిక)భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రేపు ఉదయం 10 గంటలకు పినపాక రైతు వేదికలో భూ భారతి నూతన రెవెన్యూ చట్టంపై రేపు పినపాక రైతు వేదికలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లుగా తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలియజేశారు. గురువారం ఆయన పినపాక తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ.. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టంపై సదస్సులో జిల్లా కలెక్టర్ హాజరై ప్రజలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను క్రోడీకరించి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు. రైతు వేదికలో జరిగే ఈ సమావేశానికి మండలంలోని రైతులు హాజరుకావాలని ఈ సందర్భంగా తాసిల్దార్ కోరారు

## జెడ్.పి.హెచ్.ఎస్ ఏడూళ్ళ బయ్యారం ను సందర్శించిన జిల్లా విద్యాధికారి



పినపాక,ఏప్రిల్ 17(తెలంగాణ పత్రిక)పినపాక మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పలు రికార్డ్స్ ను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ నాగరాజు శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి కె.నాగయ్య, సిబ్బంది మరియు సీఆర్పీలు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకకు హాజరైన కరాటే వేణు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 17): స్థానిక ఆరె కోడు గ్రామంలో గోవిందమ్మ పుట్టినరోజుకి హాజరై ఆమెతో కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు ఆమెకు బహుమతి ప్రధానం చేశారు పుట్టినరోజుకు పలువురు రాజకీయ నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు. కరాటే వేణు మాట్లాడుతూ గోవిందమ్మ చాలా మంచి మనిషి అని గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ , ఇమామ్భాయి,హారిక నాయుడు, విప్లవ్ కుమార్ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మరి కొంతమంది పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. లో ఘనంగా "ఆరోహన్" టెక్నికల్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 17): ఈ నెల 25వ తేదీన స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించనున్న టెక్నికల్ ఫెస్ట్ ఆరోహన్-2025 కు సంబంధించిన పోస్టర్ మరియు థీమ్ సాంగ్ను గురువారం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ప్రసంగిస్తూ విద్యార్థులకు విద్యతో పాటు వినోదం కూడా అందించాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయవచ్చని పేర్కొన్నారు.కల్చరల్ తో పాటుగా టెక్నికల్ ఈవెంట్లు ఏర్పాటు చేసామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. డ్యాన్స్, సాంగ్స్, స్కిట్స్, ఫ్లాష్ మాబ్లతో పాటు ట్రేజర్ హంట్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, మీమ్ కంటెస్ట్ మరియు షార్ట్ ఫిల్మ్ లలో పోటీలను నిర్వహించినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.కళాశాలలో నిర్వహించబోతున్న ఫెస్ట్కు ఆరోహన్ అనే టైటిల్ను ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. పేరుకు తగ్గట్లుగా విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగగలుగుతారని అభిప్రాయపడ్డారు. ఫెస్ట్ స్వాగత కార్యక్రమం గురువారం కళాశాలలో నిర్వహించగా విద్యార్థులు, అధ్యాపకుల కోలహలం మధ్య నృత్యాలతో ఆహ్వారం పలికారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

## - ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలు 2025 ఏప్రిల్ 25,26 ,27 తేదీల్లో ఖమ్మం నగరంలో జరుగుతున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపధ్యక్షులు రామ్ చరణ్ తెలిపారు. ములకలపల్లి మండలంలోని హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 5వ మహాసభల పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్ హాజరై మాట్లాడుతూ... రాష్ట్రంలో 10లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందని నిత్యం విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని వారు తెలిపారు విద్యారంగంలో కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారికరణతో పాటు నూతన సంస్కరణ పేరుతో విద్యారంగంలో తీసుకు వస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులందరినీ ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతుందని వారన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు అధునాతన విద్యా విధానం పేరుతో నూతన విద్యా విధానం 20-20 తీసుకొచ్చిందని వారు తెలిపారు.నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధానాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్షిప్స్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ,సంక్షేమ ,గురుకుల వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యల పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కేవలం , ఉద్యమాలు,పోరాటాలు మాత్రమే కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు అనేక అంశాలపై అవగాహన సదస్సులు మహిళల రక్షణకై సదస్సులు, టాలెంట్ టెస్ట్ లు, రక్త శిబిరాలు శ్రమదానాలను,




నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి భావాలు పెంపు కోసం జాతీయ ఉద్యమ వీరుల జయంతులు , వర్ధంతులు సందర్భంగా సెమినార్లు బహుముఖ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, శ్రమ సంస్కృతిలో భాగంగా కార్మికుల ,వ్యవసాయ కార్మికుల, రైతాంగ పోరాటాలను పాల్గొంటూ వారికి మద్దతుగా నిలుస్తుందని సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న కులం పోవాలని కుల నిర్మూలన కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. మతసామరస్యం, ప్రజాస్వామ్యం లాంటి రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ వాటి పరిరక్షణకై పోరాడుతుందన్నారు.రాష్ట్ర విద్యారంగా పరిరక్షణకు విద్యార్థి పోరాటాలకు దిక్సూచి కాస్తున్న ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు ,మేధావులు సామాజికవేత్తలు అందరు కలిసి ఈ నెలలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం 6 గ్యారంటీలు తక్షణమే అమలు చేయాలి

## - సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ డిమాండ్

సుజాతనగర్ మండలం ఏప్రిల్ 17 తెలంగాణ పత్రిక:సుజాతనగర్ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆఫీస్ వరకు ప్రజలు ర్యాలీగా వెళ్లి ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసి సంక్షేమ పథకాలు దరి చేరలేదని ప్రభుత్వం మీద కోపంతో ఈ ప్రభుత్వాన్ని ఆరు గ్యారెంటీలు 450 హామీలతో ప్రజల్ని వాగ్దానం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ప్రభుత్వం వచ్చి 16 నెలలు గడుస్తున్న ఏ ఒక్క సంక్షేమ పథకం పూర్తిగా ప్రజలకు చేరలేదని ప్రజల ప్రధాన డిమాండ్ అయినటువంటి ఇందిరమ్మ ఇల్లు ఈ రాష్ట్రంలో 25 లక్షల మంది అవసరం ఉందని గుడిసె లేకుండా చేస్తామని చెప్పి ఇందిరమ్మ ఇల్లు గ్రామసభల్లో అధికార పార్టీ చెందినవారికి వారి అనయాయులకే మాత్రమే ఇల్లు వచ్చినయ్ అని ఆ ఇళ్ల ఊసే ఇంత వరకు లేదని చాలామంది ఇల్లు లేక కిరాయి ఇళ్లల్లో మగుతూ అనేక బాధలు పడుతున్నారని కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి సంవత్సరాలు గడుస్తున్న కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని డిగ్రీ పూర్తయిన ప్రతి ఒక యువకుడికి నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిరుద్యోగ భృతి ఇవ్వలేదని మహిళలకి మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు ప్రతి పేద మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రతి వ్యవసాయ కూలీకి




12,000 సంవత్సరాలకు ఇస్తానని ఇవ్వలేదని కొత్త పెన్షన్ గత నాలుగు సంవత్సరాలుగా కొత్త పెన్షన్ లేవని నేను అధికారం రాగానే మొదటి సంతకం ప్రస్తుతం వస్తున్న రెండు వేలకు బదులుగా 4000 రూపాయలు పెంచే ?2000 పెంచి 4000 రూపాయలు ఇస్తామని చెప్పిందని వికలాంగులకు 6000 రూపాయలు ఇస్తామని చెప్పి మాయమాటలు చెప్పే అధికారులకు వచ్చి ఈ రోజున అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అదేవిధంగా లక్ష్మీదేవి పెల్లి గ్రామంలో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి మంచినీళ్లు సరిగా రావట్లేదని లైట్లు వెలగటం లేదని అంతర్గత రహదారుల నిర్మాణ సమస్యలు ఉన్నాయని చిట్టిరామారం టు లక్ష్మీదేవి పెల్లి గ్రామానికి రోడ్డు వేయాలని ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీర్ల రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాత్రాల తిరుపతిరావు బాణోత్ కూమారి బాణోత్ జ్యోధిరామ్ కొమర రెడ్డి బాణోత్ మోతి కున్సోత్ సునీల్ ధారవత్ వీరు బాణోత్ కిషన్ తదితరులు పాల్గొన్నారు

# ఆఖరి వడ్ల గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



కల్లూరు, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక)వరి కొనుగోలు కేంద్రం లో ఆఖరి వడ్ల గింజ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం కల్లూరు మండలం, పుల్లయ్య బంజర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ను పరిశీలించిన ఎమ్మెల్యే వరి కొనుగోలు కేంద్రం లో సీసీ ద్వారా రైతు పంట కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడక్కడ అకాల వర్షాలు వల్ల తడిచిన ధాన్యం వివరాలు అధికారులు, రైతులు ద్వారా తెలుసుకొని ప్రస్తుత పరిస్థితి ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తెలిపారు. అనంతరం పుల్లయ్య బంజర్ వరి కొనుగోలు కేంద్రం లో రోజుకు 8 లారీలు లోడు కొనుగోలు జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బోగస్ ప్రచారాలు నమ్మద్దు అన్నారు. గత సీజన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు ఖాతాల్లో వేసిన బోనస్, పంట డబ్బులు చూసుకోండి అని బీఆర్ఎస్ పార్టీ కీ చురకలు అంటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదు అని.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులు ప్రభుత్వం అని తెలిపారు.. రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అందిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి బట్టి కి, తుమ్మల కి, పొంగులేటికి రైతులు తరుపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమ%లో% లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, కల్లూరు మండలం సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండలం, కల్లూరు పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భూభారతితో భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం

## యూత్ కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 17( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి-2025 చట్టంతో రైతుల భూముల హక్కులు భద్రంగా ఉంటాయని, రైతుల భూసమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. భూభారతి చట్టం ద్వారా న్యాయ సేవ సంస్థలు, ఇతర సంస్థలు, వ్యవస్థల ద్వారా పేదలకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారికి, మహిళలకు ఉచిత న్యాయసహాయం, సలహాలు ఈ చట్టం ద్వారా అందించడం జరుగుతుందని, మ్యూటెషన్లు, జారీ చేసిన పాస్పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో లేదా కలెక్టర్కు అప్పీలు చేసుకునేలా రెండు అంచెల అప్పీలు వ్యవస్థను తీసుకొచ్చిందన్న ఆయన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఎన్నో లోపాలకు ఆస్కారం ఇచ్చిన ధరణి స్థానంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూభారతి ద్వారా భూమి హక్కుల రికార్డు, రికార్డులలో తప్పుడు సవరణకు అవకాశం కల్పించిందని, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులు నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టంలో అవకాశం ఉందన్నారు. 30 వ తారీకు వరకు జిల్లాలోని మండల కేంద్రాల్లో జరిగే భూ భారతి చట్టం 2025 అవగాహనా సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోని ఏవైనా సందేహాలు ఉంటే అధికారులకు తెలిపి నివృత్తి చేసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ జీతేష్ వి పాటిల్ లకు ధన్యవాదాలు తెలిపిన చీకటి కార్తీక్ రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూభారతి చట్టం తెచ్చి, గ్రామ పాలనాధికారులుగా 10,954 పోస్టులు మంజూరు చేసి గ్రామ స్థాయి నుండి రెవిన్యూ వ్యవస్థకు మళ్ళీ జీవం పోసిన సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలో భూభారతి చట్టంపై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి రైతుల సందేహాలు నివృత్తి చేస్తున్న కలెక్టర్ జీతేష్ వి పాటిల్ కు యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ధన్యవాదాలు తెలిపారు.

## గాయత్రి డిగ్రీ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు




(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 17): ఖమ్మం నగరంలోని గాయత్రి డిగ్రీ కళాశాల వీడ్కోలు వేడుకలు ఎం బి గార్డెన్స్ నందు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండంట్ కుతుంబాక సునీల్ కుమార్ డైరెక్టర్ కుటుంబరావు పాల్గొని ప్రసంగించారు . భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశించారు. విద్యార్థులు వారి గమ్యాన్ని చేరుకోవడానికి మంచి ఫలితాలు సాధించాలని కోరారు . ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొన్న విద్యార్థి మల్సూర్ నీ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు . అనంతరం పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షీల్డ్ లు అందించారు . కార్యక్రమంలో విద్యార్డులు సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తించారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు సురేష్ , సీతారాములు అధ్యాపకులు జయప్రద , భద్రం , చంద్రశేఖర్ , రాజేష్ , శ్రీనివాస్ , సౌమ్య , జ్యోతి , నాగమణి , ఉమా శంకర్ , ఉపేందర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు .

## కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



కల్లూరు, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక)కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో కల్లూరు పట్టణం, కల్లూరు మండలం కు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు 112 మందికీ, షాదీముబారక్ చెక్కులు 8 మందికి మొత్తం 120 మందికి 1,20,13,920 సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర%లో% లో ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా ఇవ్వని హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు బట్టి, తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమ%లో% లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు,కల్లూరు మండలం సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు మండల యూత్ అధ్యక్షుల ఆళ్లకుంట నరసింహారావు, కల్లూరు మండలం, కల్లూరు పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ళలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



వేంసూరు, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక)వేంసూరు మండలం, వెంకటాపురం గ్రామంలో గురువారం జరిగిన శ్రీ అంకమ్మ తల్లి తిరునాళ్ళ మహొత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, గ్రామ యువ నాయకులు జంగా శ్రీని వాసరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## ఈదురు గాలులు వర్షాలకు పంట నష్టం కలిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 17): అకాల వర్షాలతో రైతులను అతలాకుతలం చేసి వేలాది ఎకరాలలో పంట నష్టం జరిగింది తడిసిన న ధాన్యాలని మిర్చిని ప్రభుత్వం కొనుగోలు చేయాలని మంగళవారం వర్షం ఈదురుగాలులతో ఇప్పటివరకు జిల్లాలో పెనుబల్లి వైరా కల్లూరు తల్లాడ మధిర మండలాలలో సాగులో ఉన్న పంటలు దెబ్బతిన్నాయి మొక్కజొన్న నువ్వుల పంటలు బాగా నష్టం వాటిల్లింది అదేవిధంగా రాష్ట్రంలో పెద్దపల్లి వరంగల్ పరకాల భూపాల్ పల్లి తదితర జిల్లాలలో మార్కెట్ యార్డ్ లో నిలిచిన ధాన్యము మిర్చి కొట్టుకుపోయాయి రైతులకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని మాల వారియర్స్ మాల మహానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లయ్య డిమాండ్ చేశారు



## గంజాయి స్వాధీనం చేసుకున్న ఎస్ఐ వంశీకృష్ణ



గంగాధర ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక):గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామ శివారు లో ఉన్న రైస్ మిల్లులో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన ముకేష్ అనే వ్యక్తి వద్ద గంజాయి ఉందని సమాచారం తెలుసుకున్న గంగాధర ఎస్సై గురువారం సాయంత్రం అక్కడికి వెళ్లి అతని దగ్గర నుండి 68 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొనీ నిందితుని అరెస్ట్ చేసి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి.వంశీ కృష్ణ తెలిపారు.

# కాంగ్రెస్ ది ఫెయిల్యూర్ గవర్నమెంట్.!..

### - అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అడ్డగోలు హామీలిచ్చి ప్రజల్ని మోసం చేసింది..
### - బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కరీంనగర్ దూబాల శ్రీనివాస్...

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17:కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను నట్టేట మోసం చేసిందని, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ది ఫెయిల్యూర్ గవర్నమెంట్ అని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ ఘాటుగా విమర్శించారు. గురువారం రోజున గన్నేరువరం మండలం బిజెపి శాఖ అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో నాయకుల, కార్యకర్తల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గన్నేరువరం మండలంలో బిజెపి ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని, ఆ దిశలో మండల, గ్రామ, పోలింగ్ బూత్ స్థాయి నియామకాల ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల దృష్టిఉంచుకొని పార్టీని మరింత పటిష్టం చేయాలని తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ ఆరుగ్యారంటీలు,420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైనందున , ప్రభుత్వ తీరును ఎండగట్టడానికి పోరాటాలు చేయాలన్నారు. అలాగే కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి కార్యక్రమాలు రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. 16 నెలల కాలంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వచ్చిందని , అందుకే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ సిట్టింగ్ సీటునే కోల్పోయిందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల్లో ముఖం చెల్లలేక టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేయడానికిభయపడిందన్నారు. హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పోటీకి జంకుతుందని , అక్కడ ఎంఐఎం లాంటి పార్టీకి మద్దతిస్తుందన్నారు., ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన ఆదరణ కరువైందని, కాంగ్రెస్ ను ప్రజలు ఆదరించే పరిస్థితి ఎప్పుడో పోయిందని తెలిపారు. ప్రజల దృష్టిని మళ్ళించడానికి, వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ సర్కార్ రోజుకో రాజకీయ డ్రామా చేస్తూ కాలం వెళ్లదీయడానికి నానా తంటాలు పడుతుందని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలోబిజెపి సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి,



విలాసాగరం రామచంద్రం, బద్దం అనంతరెడ్డి ,చంద్రయ్య ,బలరాం రెడ్డి, అటికం రామచంద్రం, బండి తిరుపతి ,గట్టు కిషన్, బుర్ర సత్తయ్య, బోయిన మల్లయ్య, లక్ష్మం పతి కుర్ర హరీష్, నందికొండ సురేందర్ రెడ్డి ,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సాయి గణేష్ ,గౌతమ్, వేణు ప్రశాంత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..



గొల్లపల్లి ఎప్రిల్ 17(తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండలంలోని చందోలి, బొంకూరు, వెనుగుమట్ల, లోత్తునూరు,వెంగళపూర్, శంకర్రావుపేట్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గొల్లపల్లి ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ గురువారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని కావున రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని కాబట్టి రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని నష్టపోవద్దని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందోలి సింగిల్ విండో చైర్మన్ మాధవరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, ఏపీఎం త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

### - పాశిగామ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో జిల్లా విద్యాధికారి కే. రాము

వెల్గటూర్ ఏప్రిల్ 17( తెలంగాణ పత్రిక)వెల్గటూర్ ప్రభుత్వ సహకారానికి తోడు సమాజ భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలో బలోపేతమై పురోగతి సాధిస్తాయని జిల్లా విద్యాధికారి కే. రాము పేర్కొన్నారు. వెల్గటూరు మండలంలోని పాశిగామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బడిబాటకు సంబంధించి కరపత్రాలను ముద్రించి స్థానికులతో కలిసి జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచే బీటెక్ స్థాయిలోని కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ) పై అవగాహన పెంపొందిస్తూ విద్యాబోధన సాగిస్తున్నామన్నారు. సమాజ భాగస్వామ్యంతో పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించడంలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని కొనియాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా, విద్యార్థులలో దాగి ఉన్న కళా ప్రతిభ, సృజనాత్మకత బహిర్గతమయ్యేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విద్యార్థుల సంఖ్య కనుగుణంగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు జిల్లా విద్యాశాఖ తరపున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. తాను కూడా ప్రభుత్వ



పాఠశాలలో చదివి ఈ స్థాయికి చేరుకున్నానని తన బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యా బోధన అందుతుందని పేర్కొన్నారు. పాశిగామ ప్రాథమిక పాఠశాల జిల్లాలో ఆదర్శ పాఠశాలగా నిలిచేలా తమ వంతు జిల్లా విద్యాశాఖ నుంచి తగిన తోడ్పాటును అందిస్తామన్నారు. పాఠశాల అభివృద్ధికి అన్ని వర్గాల నుంచి లభిస్తున్న ఆదరణ, సహకారం గ్రామస్తులు ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు సభకులను అలరించాయి. పాఠశాల విద్యార్థులకు తరగతుల వారీగా ఆకర్షణీయమైన రంగులలో ప్రైవేటుకు దీటుగా ధ్రువపత్రాలను ముద్రించి పంపిణీ చేశారు. అధికారుల చేతుల



మీదుగా తమ పిల్లలకు వీటిని పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు మురిసిపోయారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారి కొక్కుల రాజేష్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి, ఎంఈఓ బోనగిరి ప్రభాకర్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంపీ ఓ జక్కుల శ్రీనివాస్, ఎండపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, పాఠశాల సహ ఉపాధ్యాయుడు చిప్ప మహేష్, సి ఆర్ పి వైద్య వెంకటేష్, మాజీ సర్పంచ్ బొప్పు తిరుపతి, స్థానిక నాయకులు గోపతి నరేష్, బర్పటి జనార్ధన్, కాంద్రపు మహేష్, పందిగిరి రమేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జ్యూడిషియల్ రిమాండ్ కు తరలింపు

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో తేదీ 14 4 2025 రోజున సాయంత్రం సమయంలో సిరికొండ గ్రామం నుండి ఒక వ్యక్తి చెరుకూరి శంకర్, %ూ/శీ% గంగాధర్ అనే వ్యక్తి గొడవ చేస్తున్నాడని 100 డైల్ కాల్ చేయగా సంఘటన స్థలానికి వెళ్లి పోలీసులు గొడవ చేయవద్దని చెరుకూరి శంకర్ ను ఆపే ప్రయత్నం చేయగా అక్కడికి వెళ్లిన పోలీసులపై దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించిన శంకర్ పై కేసు నమోదు చేసి అతనిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించనైనది అని మరియు ఎవరైనా ప్రభుత్వ అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించి వారి విధులకు ఆటంకం కలిగించిన యెడల చట్టరీత్యా చర్య తీసుకోబడును అని కథలాపూర్ ఎస్సై నవీన్ కుమార్ తెలిపినారు.

# కాంగ్రెస్ 6 గ్యారంటీలను పాతరేసింది...420 హామీలను అటకెక్కించింది..

### - కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన ఆఫ్టర్ ప్లాప్...
### - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు...

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17 :తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల ను మరిచిపోయిందని, నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న మాటలను, 420 హామీలను అటకెక్కిచ్చిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. బిజెపి మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి ఆధ్వర్యంలో గురువారం రోజున తిమ్మాపూర్ మండలం మక్త పల్లి లో సంఘటన సంరచన అభియాన్ (సంస్థాగత నిర్మాణం) ప్రోగ్రాం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూమండలంలో పార్టీ ని మరింత బలోపేతం చేయాలనీ, ఆ దిశగా పోలింగ్ బూత్ మొదలుకొని మండల కమిటీ వరకు పూర్తిస్థాయిలో పార్టీ నిర్మాణం జరగాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలెప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ గాలికి వదిలేసి , నిత్యం పనికిమాలిన రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు . పింఛన్లు పెంచుతామని మహిళలు , వృద్ధులను, వికలాంగులను మోసం చేసిందన్నారు. కళ్యాణ లక్ష్మి కింద అందిస్తామన్న తులం బంగారం విషయాన్ని మరిచిపోయిందన్నారు. నిరుద్యోగ భృతి ఊసేత్తడం లేదని కాంగ్రెస్ సర్కార్ చెప్పేదొకటి చేసేది ఒకటని, అధికారంలోకి రావడానికి కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి , నేడు ఆ విషయాలను మరిచిపోయిందన్నారు. కాంగ్రెస్ ను ఎవరు విశ్వసించడం లేదని , రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలు నీటి మూటలాంటివని, అబద్దాలు, మోసపూరిత మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా కామెంట్ చేశారు.బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, జిల్లా



కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్ , బూట్ల శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి , బీజేవైఎం మండలాధ్యక్షులు గడ్డం అరుణ్ , మండల నాయకులు కార్యకర్తలు, పోలింగ్ బూత్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17 ఇల్లంతకుంట ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గీతా విద్యాలయం ఉన్నత పాఠశాలలో 2007-08 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు గురువారం శేషాద్రి గార్డెన్స్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటు పాఠశాలలో గడిపిన తమ జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు శాలువా కప్పి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాన బాబు,చేరాల తిరుపతి,రాకం సుమన్,మ్యాకాల ఐలయ్య,పూర్వ విద్యార్థులు నరేష్,రమేష్,మనోజ్,సందీప్,ఇమ్రాన్,వెంకటేష్,తిరుపతి, బాబు,ఉమ,స్వాతి,ప్రణిత,జ్యోతి,మౌనిక,మంజుల,మౌనిక,రమణి,శ్రీలత, అనిత పాల్గొన్నారు.

# గంభీరావుపేట మండలం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17 రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండలం తొ పాటు పరిసర గ్రామాలలో గురువారం రోజున ఇందిరా స్వశక్తి మహిళ ల ద్వారా వరి ధాన్యాం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినారు ఇట్టి కార్యక్రమానికి గంభీరావుపేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి రిబ్బన్ కట్ చేసి తూకం ప్రారంభించారు, ముఖ్య అతిథులుగా తహసిల్దార్ మారుతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, బిసి అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, పాక్స్ డైరెక్టర్లు రాగుల అంజిరెడ్డి, మల్యాల రాజ్వీర్, పురం రాజేశ్వరరావు, పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండడం కోసం వడ్ల కొనుగోలు కేంద్రాలను మహిళ సొసైటీ సంఘాల వారికి ఉపాధి కల్పిస్తూ ప్రతి మహిళను కోటేశ్వరాల్లుగా, చెయ్యాలని కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనుగోలు కేంద్రాలను వారి ద్వారా వడ్లు కొనుగోలు చేయడం జరిగిందన్నారుఅలాగే పండించిన ప్రతి గింజాను రైతులు నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చి అమ్ముకోవాలని మరియు సన్న వడ్లకు బోనస్ గా 500 రూపాయలు అదనంగా కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని సంతోషాన్ని వ్యక్తపరిచారు, మధ్యవర్తుల మాటలకు లొంగకుండా మరియు మధ్య దళారులకు వరి ధాన్యాన్ని రైతులు అమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి



చేశారు,గంభీరావుపేట మండల పరిసర గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు (యసంగి 2024-25) సీజన్ కి సంబందించిన మొత్తం 23 వడ్లు కొనుగోలు సెంటర్లు శాంక్షన్ కావడం జరిగింది,ఇప్పటికే 6 సెంటర్లు ప్రారంభించడం జరిగింది,మిగులు 17 వడ్ల కొనుగోలు సెంటర్లకు ఇ రోజున గంభీరావుపేట మండల కేంద్రము తో పాటు,మల్లు పల్లి, నాగంపేట దమ్మన్నపేట, జగదాంబ తండా, ధర్మాల దేశాయిపేట కోళామద్ది శ్రీ గాధ, రాజుపేట, కొత్తపల్లి, లింగన్నపేట, మల్లారెడ్డిపేట, గ్రామాలలో వడ్లు కొనుగోలు సెంటర్లు ప్రారంచడం జరిగిందన్నారు,ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి, సిసిలు సిఏలు ఏఎంసి డైరెక్టర్లు వై ప్రభాకర్ కే లింగం, జీ రాజనర్సు, గంగరాజు గౌడ్, బి విఠల్, కే బాల్ రెడ్డి కృష్ణమూర్తి, రాజారాం రెడ్డి, అల్లె రాజం, యండి అజాం, బి సత్యం కె లక్ష్మణరావు,మరియు గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ హొదాలో ఉన్న నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులు ప్రజలు పాల్గొన్నారు

# నేడే సిపిఐ కరీంనగర్ నగర 11వ మహాసభ...




కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17:నేడు సిపిఐ కరీంనగర్ నగర11వ మహాసభ నగరంలోని గణేష్ నగర్ లో గల బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఉదయం 10:30 గంటలకు జరుగనుందని ఈ యొక్క మహాసభకు నగరంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహా సభను విజయవంతం చేయాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు కోరారు ఈ యొక్క మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి లు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ యొక్క నగర మహాసభలో కరీంనగర్ నగరంలోని 60 డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ పోటీ చేయుటకు కార్యకర్తలను సంసిద్ధం చేయడం జరుగుతుందన్నారు. నగరంలో గత రెండు సంవత్సరాలుగా అభివృద్ధి పనులు అటకెక్కాయని గత ప్రభుత్వం ఆగ మేఘాల మీద అనేక పనులను శంకుస్థాపనలు చేసి వదిలేసిందని చాలా ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పి పూర్తిగా మరిచిపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కోసం, ఆరు గ్యారెంటీలు అర్హులైన వారికి అందే వరకు ఉద్యమాలతో ఒత్తిడి తీసుకువచ్చి పేద ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందే వరకు పోరాట కార్యాచరణ చేస్తామని సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు తెలిపారు. ఈ మహాసభ నగర ప్రజల దశ దిశ మార్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. కావున నగర ప్రజలు మహాసభలో అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.

# భరోసా ఆధ్వర్యంలో పుట్టినరోజు కానుకగా గొడుగు బహుకరణ



గోదావరిఖని:ఏప్రిల్ 17(తెలంగాణ పత్రిక ప్రతినిధి)గోదావరిఖని విట్టల్ నగర్ పార్కు సమీపంలో ఉండే నిరుపేద రజకునికి నల్లి ప్రసాద్ కుమార్ జన్మదిన%శీ% సందర్భంగా భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమా ఆధ్వర్యంలో గురువారం గొడుగును బహుకరించారు. ఎటువంటి నీడ లేనటువంటి రజకునికి ఈ గొడుగును ఇవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉందని, గొడుగు వల్ల మరి కొంతసేపు తాను పనిచేసుకుంటానని రజకుడు భావోద్వేగానికి గురయ్యాడు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బొల్లం మధుబాబు, పైడిపల్లి దీపక్ కుమార్, ఎండి హకీమ్, 12వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సది పాల్గొన్నారు.

# సింగరేణి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్‌సిఓఏ క్లబ్ లో ఆయుర్వేద మెడికల్ క్యాంపు...



గోదావరిఖని :ఏప్రిల్ 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి) సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 ఏరియా ఆధ్వర్యంలో మాత రిసెర్చ్ ఇనిస్టూట్ డా: శ్రీ. విశ్వనాథ మహర్షి, అయుర్వేద స్పెషలిస్టు ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు ఆయుర్వేద మెడికల్ క్యాంపును తేది.19.04.2025 శనివారం రోజున ఉదయం 10.00 గం.ల నుండి సా:6.00 గం.ల వరకు నిర్వహిస్తున్నారు. ఇట్టి మెడికల్ క్యాంపులో వివిధ రకములైన ఆనారోగ్య సమస్యలు, చర్మ వ్యాధులు, మోకాళ్ళ నొప్పులు, బిపి, షుగర్, థైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలా వ్యాధులు ఇంగ్లీష్ మందులచే తక్కువ కాని మొండి వ్యాధులకు కోసం ఈవైద్య శిబిరము నిర్వహించుచున్నారు. ఇట్టి అవకాశమును పారిశ్రామిక ప్రాంత ప్రజలు సింగరేణి ఉద్యోగస్తులు మరియు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగించుకొనగలరని తెలియచేసారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**- ప్రతాప చంద్రమౌళికి %డ% కుమ్మరి శంకర్ కే ఘన సన్మానం.**





వేములవాడ,ఏప్రిల్, 17, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద 1984లో అంబేద్కర్ విగ్రహాన్ని వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేయడానికి కృషిచేసిన మాజీ సర్పంచ్ ప్రతాప చంద్రమౌళిని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ కోఆర్డినేటర్ కుమ్మరి శంకర్ మాట్లాడుతూ 1984 ప్రాంతంలో సర్పంచిగా ఉన్న ప్రతాప చంద్రమౌళి వేములవాడ పట్టణ నడి ఒడ్డున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం ఎంతగానో కృషి చేశారని, విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కోసం పోరాడుతున్న సెంట్రింగ్ కార్మికుల పక్షాన నిలబడి మానవత్వాన్ని చాటుకున్న మహా మనిషి ప్రతాప చంద్రమౌళి అని ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం వేములవాడ డివిజన్ స్థాయి అంబేద్కర్ అభిమాన ప్రజా సంఘాల నాయకులను కోఆర్డినేట్ చేసిన కుమ్మరి శంకర్ ని జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాజుల పోశెట్టి, పెంట దుర్గాప్రసాద్, పెంట బాబు, గుడిసె మనోజ్ కుమార్, పర్లపల్లి అంజి, మూలే కిషోర్, జింక శ్రీధర్, కదారి రాములు, కుమ్మరి లక్ష్మీరాజం, కోరెపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయి...

**- ఇందిరా గిరి సోలార్ జల వికాసం పథకానికి 12,500 కోట్లు కేటాయింపు..**
**- కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు..**
**- లంబాడీల ఐక్యవేదిక రాష్ట్రఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్...**



కోనరావుపేట ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జి భానోత్ నరేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇందిరా గిరి సోలార్ జల వికాస్ పథకం గిరిజనులకు లాభాదాయకంగా ఉంటున్నదని ఆన్నారు. గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టినందుకు గిరిజన సంఘాల తరపున,సిఎం రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకంతో తెలంగాణ రాష్ట్రంలోని పోడు భూముల పట్టాలు అందుకున్న గిరిజన రైతులకు మేలు జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గిరి సోలార్ జల వికాసం పథకం ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. దీనితో పోడు పట్టాలు ఆర్ఓఎఫ్ఆర్ అందుకున్న లబ్దిదారులకు ఈ పథకం కింద జియో లాజికల్ సర్వే చేయించి బోరు వేయించి,వాటికి సోలార్ మోటర్లు బిగించి రైతులకు జీవనోపాధి కల్పించేందుకు పథకాన్ని రెండు జిల్లాలలో ఆదిలాబాద్ మరియు కొత్తగూడెంలో పైలెట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టారని,ఈ పథకానికి గాను సుమారు 12,500 కోట్ల రూపాయలు కేటాయించినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారని ఈ పథకం తీసుకువచ్చినందుకు గిరిజన పోడు భూముల రైతులు హర్షిస్తున్నమని అన్నారు. ఈ పథకంను రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా పైలెట్ ప్రాజెక్టులో భాగంగా లబ్దిదారులను గుర్తించి న్యాయం చేయగలరని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జి బానోత్ నరేష్ నాయక్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇస్లావత్ రాజు నాయక్,అజ్మీరా అమృత్ లాల్,దేశాయ్,అజ్మీరా మదన్ నాయక్,తిరుపతి నాయక్ లు పాల్గొన్నారు.

# ఇసుక టిప్పర్ పట్టివేత...



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17 రాత్రి పోసానిపేట వాగు నుండి ఒక టిప్పర్ లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా కథలాపూర్ గిరిధవర్ (ఆర్. ఐ) నగేష్ అట్టి టిప్పర్ ను పట్టుకొని వారి వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో కథలాపూర్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి దరఖాస్తు ఇవ్వగా ఆర్.ఐ నగేష్ ఫిర్యాదు మేరకు అట్టి టిప్పర్ యజమాని/ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది అని కథలాపూర్ ఎస్సై నవీన్ కుమార్ తెలిపినారు.

# అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివి

**- కొనియాడిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్ భారత రాజ్యాంగ రచన రూపంలో బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు వెలకట్టలేనిదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామెర సుధాకర్ అన్నారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా బుగ్గారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ సుధాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఈరోజు ప్రపంచ దేశాలు కూడా అనుసరిస్తున్నాయని అన్నారు. అంత గొప్ప మహానుభావుడు జన్మించిన ఈ భారత గడ్డపై మనం జన్మించడం మన అదృష్టం అని అన్నారు. అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరి వాడని అన్ని వర్గాల కొరకు పని చేసిన గొప్ప ఆదర్శమూర్తి అని అన్నారు. ఈరోజు ఆయన మార్గంలో యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈసమావేశంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షునికి సన్మానం



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17 ఇల్లంతకుంట రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుందారపు కృష్ణారెడ్డి ను గురువారం ఇల్లంతకుంట మండల రెడ్డి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్డి మండల సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు

# పుణ్యక్షేత్రాలకు సమ్మర్ స్పెషల్ ప్యాకేజ్

**- ట్రైన్, బస్ జర్నీ, బోర్డింగ్, లాడ్జింగ్ వసతులు**
**- జనరల్ మేనేజర్ టూరిజం డి.ఎస్.జి.పి. కిషోర్**




గోదావరిఖని: ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)హైదరాబాద్ నుంచి భారత్ గౌరవ ట్రైన్ యాత్ర సమ్మర్ స్పెషల్ ప్యాకేజ్ అందుబాటులో ఉన్నాయని జనరల్ మేనేజర్ టూరిజం డి.ఎస్.జి.పి కిషోర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రైల్వే క్యాటరింగ్ మరియు టూరిజం కార్పొరేషన్ ద్వారా భారత గౌరవ టూర్ పేరుతో ప్రత్యేకంగా దేశంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను హైదరాబాద్ నుంచి పర్యటనకు ప్యాకేజీలు తయారు చేసిందని, వీటిలో ట్రైన్ జర్నీ బస్ జర్నీ హోటల్ భోజన ఖర్చులు, గైడ్ తో సహ సైట్ సీయింగ్ ఉంటాయని అన్నారు. భారత గౌరవ టూర్ లో భాగంగా హైదరాబాద్ నుంచి ఐదు ప్యాకేజీ లలో ప్రత్యేక ట్రైన్లు ఉన్నాయని తెలిపారు. మొదటి ప్యాకేజ్ కింద ఏప్రిల్ 23 నుంచి మే రెండు వరకు 9 రాత్రులు , 10 రోజులలో హరిద్వార్, రిషికేష్ వైష్ణవ దేవి, ఆనంద్ పూర్, నైనా దేవి, అమృత్ సర్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 18 వేల 150 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. రెండవ ప్యాకేజ్ కింద మే 8 నుంచి మే 17 వరకు 9 రాత్రులు , 10 రోజులలో వారణాసి, పూరి ,గయా, అయోధ్య, ప్రయాగ్ రాజ్ ,కోణార్క్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 16 వేల 800 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. మూడవ ప్యాకేజ్ కింద మే 22 నుంచి మే 30 వరకు 8 రాత్రులు , 9 రోజులలో అరుణాచలం, రామేశ్వరం, తంజావూర్, కన్యాకుమారి, త్రివేండ్రం , త్రిచి, మదురై పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 14 వేల 700 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. నాల్గవ ప్యాకేజ్ కింద జూన్ 4 నుంచి జూన్ 12 వరకు 8 రాత్రులు , 9 రోజులలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, త్రయంబకేశ్వర్, భీమశంకర్, ఘృష్ణేశ్వర్, ఎల్లోరా, మోహం, నాగ్ పూర్ పర్యాటక ప్రాంతాలను చేయడం జరుగుతుందని, ప్రతి మనిషి 14 వేల 700 రూపాయల ఖర్చు అవుతుందని అన్నారు. భారత రైల్వే సంస్థ నిర్వహిస్తున్న భారత గౌరవ టూర్ లో పాల్గొనాలి అనుకుంటే %ఇ.ఎ.అఠీఛి– శీబఠీఱఅఎ.ఛిశీఎ% వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో లేదా సికింద్రాబాద్ రోడ్డు లోని ఐ.ఆర్.సి.టి.సి, మూడవ ఫ్లోర్, ఆక్సఫర్డ్ ప్లాజా, సికింద్రాబాద్ నందు బుక్ చేసుకోవాలని, ఇతర వివరాలకు 04027702407, 9701360701, 9281495845, 9281495843, 9281030750, 9281030740 ఫోన్ నెంబర్లను అంత సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# అన్నదాతలకు అండగా కాంగ్రెస్ పార్టీ..





**- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే**

మల్యాల, ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక) జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ముత్యంపేట పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి పంటలకు సకాలంలో నీళ్లు ఇచ్చిన ఘనత రైతులను కాపాడుకున్న కాంగ్రెస్ దే అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షలు రుణ మాఫీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి,తహసీల్దార్, మునీందర్, ఎంపీడీవో స్వాతి,వ్యవసాయ అధికారి, చంద్ర దీపక్, ఆర్ ఐ, రాణి, ఏపీఎం రాజయ్య,మల్యాల ఏఎంసి చైర్మన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ చిరంజీవి, ముత్యం శంకర్, ముత్యాల రామలింగారెడ్డి,చందు బోయినిపల్లి మధుసూదన్ రావు, నాయకులు దారం ఆది రెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి,శనిగరపు తిరుపతి నేరెళ్ల సతీష్ రెడ్డి, పోతాని రవి, నక్క అనిల్, మరంపెల్లి గంగాధర్, కనకట్ల జలంధర్,హరినాథ్, ముద్దం శ్రీనివాస్, మర్రి లక్ష్మణ్, చెవుల మద్ది శ్రీనివాస్, బోయినపల్లి అరుణ్ రావు, ముత్యాల నరసింహ రెడ్డి,బండి రవి, మ్యాక సాయి, కొత్తకొండ శ్రీనివాస్ గౌడ్, వినయ్, వెంకటేష్ కిషన్ రెడ్డి, ప్రతీక్, తదితరులు పాల్గొన్నారుఅనంతరం...వివిధగ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎఎంసి చైర్మన్...మండలంలోని తాటిపల్లి, లంబడిపల్లి, మద్దుట్ల గ్రామంలో ఎఎంసి చైర్మన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు వీరి వెంట పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డిజిటల్ తరగతి గదులు ప్రారంభం



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17: కాశ్మీర్ గడ్డ లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్మార్ట్ డిజిటల్ తరగతి గదులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ పాఠాల ద్వారా విద్యాబోధనతో విద్యార్థులకు త్వరగా అవగాహన వస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు మెళకువలతో పాఠాలను బోధించాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, జిమ్నాస్టిక్స్, కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చదువు, ఆటల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు హసీనా ఫాతిమా పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలకు ప్రమాద బీమాలు చేయించిన కోనేరు శశాంక్.



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17కోటగిరి మండల కేంద్రంలోని ఎత్తొండ కోటగిరి గ్రామాలలో బాన్సువాడ బిజెపి నియోజకవర్గ నాయకుడు కోనేరు శశాంక్ బిజెపి కార్యకర్తలకు 100 మందికి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రమాద బీమా ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు వేముల నవీన్ తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా కోనేరు శశాంక్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో విడతలవారీగా ఉమ్మడి మండలాల బిజెపి కార్యకర్తలకు ప్రమాద బీమా ఇన్సూరెన్సులు చేయిస్తానని భరోసా ఇచ్చారు.కార్యకర్తలకు ఎలాంటి అవసరమున్న ఆపదలో ఉన్న తనకు సమాచారం అందించాలన్నారు. ఎల్లవేళలా బిజెపి కార్యకర్తలకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్ జిల్లా నాయకులు శ్యామల టి. రాజు మామిడి శీను రాజాగౌడ్ సాయిలు, గంగాధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సై సునిల్ కు ఘనంగా సన్మానించిన పాత్రికేయుల బృందం



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17. కోటగిరి ఎస్సైకి సన్మానం..కోటగిరి పీఎస్ కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సునీల్ కు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, ఉపాధ్యక్షుడు ఫుల్ కంటి కృష్ణ, గాయక్వాడ్ రాము, హనుమంతరావు,పుప్పల సైదయ్య, బ్యాగరి రాములు, నవీన్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నను హత్య చేసిన కేసులో తమ్ముడుకి జీవిత ఖైదు

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17 ఏప్రిల్ నెల 4.తేదీన 2024 సం: పోతంగల్ గ్రామానికి చెందిన దిమ్మెలవార్ గోవింద్, తండ్రి :విశ్వనాథ్ వ: 55 సం లు, కులం: మంగలి, ని: పోతంగల్ అనే వ్యక్తిని అతని తమ్ముడు దిమ్మెలవార్ విట్టల్ తండ్రి :విశ్వనాథ్ వ: 45 సం లు, కులం: మంగలి, ని: పోతంగల్ గ్రామం మండలం అనే వ్యక్తి హత్య చేయగా అతనిని అప్పటి దర్యాప్తు అధికారి జయేశ్ రెడ్డి అరెస్టు చేసి చార్జ్ సీట్ దాఖలు చేశారు. ఇట్టి కేసులో ఈరోజు రవి కుమార్, అడిషనల్ జడ్జ్ బోధన్ నిందితుడు దిమ్మెలవార్ విట్టల్ కు జీవిత ఖైదు జైలు శిక్ష విధించడం జరిగిందని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు.

# భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం

- పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం
- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ %&% మ్యూటేషన్ కు భూమి పటం
- 30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రణాళిక
- భూ భారతి చట్టంలో రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు
- భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17:భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు.గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు.భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసీల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పీఓటీ, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు. హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతిపై పూర్తి అవగాహన అవసరం...

- పెండింగ్ సాదా బైనమాలకు మోక్షం.
- రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





గోదావరిఖని: ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన భూ భారతి-2025 చట్టంపై రెవెన్యూ అధికారులు, ప్రజలు, రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఈ మేరకు గురువారం ఎన్టీపీసీ మిలీనియం హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టంలోని ముఖ్యాంశాలను వివరించారు. ఏవైన సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలన్నారు. న్యాయ సేవ సంస్థలు, ఇతర సంస్థలు, వ్యవస్థల ద్వారా పేదలకు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల వారికి, మహిళలకు ఉచిత న్యాయసహాయం, సలహాలు ఈ చట్టం ద్వారా అందించాలన్నారు. ముఖ్యంగా తహసీల్దార్లు చట్టంలోని ప్రతీ అంశంపై అవగాహన సాధించాలన్నారు. మ్యూటేషన్లు, జారీ చేసిన పాస్‌పుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో లేదా కలెక్టర్‌కు అప్పీలు చేసుకునేలా రెండు అంచెల అప్పీలు వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు. వారసత్వంగా సంక్రమించే భూముల మ్యుటేషన్ల విషయంలో నోటీసులు జారీ చేయాల్సిన ప్రక్రియపై సూచనలు చేశారు. ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500రూ ఫీజు చెల్లించాలని, భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజుతో పాసుబుక్ జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహశీల్దార్ ఈశ్వర్, రైతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలు పిల్లల, గర్భిణీల, బాలింతల ఆరోగ్య నిలయాలు..

- అంగన్వాడి కేంద్రాలు పిల్లల, గర్భిణీల, బాలింతల ఆరోగ్య నిలయాలు..అక్షరాభ్యాసం, అన్నప్రాసన లతో పోషణ పక్షం ఉత్సవాలు..
- ఐసిడిఎస్ కోనరావుపేట సూపర్వైజర్ గంగా లక్ష్మి



కోనరావుపేట ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రిక): అంగన్వాడి కేంద్రాలు పిల్లల, గర్భిణీల, బాలింతల ఆరోగ్య నిలయాలు అని ఐసిడిఎస్ కోనరావుపేట సెక్టర్ సూపర్వైజర్ గంగా లక్ష్మి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఏప్రిల్ నెలలో నిర్వహించే పోషణ పక్షం ఉత్సవాలను అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ గంగా లక్ష్మి ఆధ్వర్యంలో అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్ వాడి నిలయాలు నేడు ఆరోగ్య కేంద్రాలుగా గుర్తింపు పొందినవని, అంగన్ వాడి కేంద్రాలలో బాలింతల నుండి పసిపిల్లల తో పాటు గర్భిణీ స్త్రీలకు, కిశోర బాలికలకు బాలింతలకు అనేక రకాలుగా పౌష్టిక ఆహారాలను అందజేస్తున్నామని, దీని ద్వారా మహిళలలో చిన్నపిల్లలలో రక్తహీనత లేకుండా చూస్తున్నామని అన్నారు. సీజనల్ వారిగా దొరికే ఆకుకూరలు పండ్లు కూరగాయలను తినడం వలన కలిగే లాభాలను గ్రామ ప్రజలకు వివరంగా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. చిరుధాన్యాలతో వంటకాలు చేసి వాటిని వండే విధానంతో పాటు చిరుధాన్యాల వల్ల పొందే లాభాలను మహిళలకు తెలియజేశారు. మన చేతులతో పాటు మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఎటువంటి వ్యాధులు రావని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత తో పాటు మనం ఉండే ప్రదేశాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాధిక అంగన్వాడీ టీచర్లు మాధవి, కనక లక్ష్మి వెంకటరమణదేవి ఆశ వర్కర్లు బాబాయ్,రమణ అంగన్వాడి ఆయాలు పోశవ్వ,ఉమ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కాంగ్రెస్‌ల మధ్య ఫ్లెక్సీ యుద్ధం...

- గంభీరావుపేట ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ఘర్షణ







గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం రోజున మహిళా సొసైటీల ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి తహసిల్దార్ మారుతి రెడ్డి ప్రారంభించడానికి వచ్చారు అప్పటికి అక్కడికి చేరుకున్న బిఆర్ఎస్ బిజెపి నాయకులు వడ్లను రైతుల నుండి 40 కిలోల 600 గ్రాములు పెట్టవలసిన వడ్లు 42 కిలోలు ఎందుకు పెడుతున్నారని అడిగారు అనంతరం వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ఫ్లెక్సీ ఏర్పాట్లు స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఎంపీ బండి సంజయ్ ఫోటో ఎందుకు పెట్టలేదని కేంద్ర నిర్వాహకులను ప్రశ్నించడంతో మండలపద్దారు కాంగ్రెస్ నాయకులు ఇట్టి విషయంపై మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల వద్ద తీసుకోలేదా అంటూ మా ఇష్టం వచ్చినట్టు మేము పెట్టుకుంటాం మంటూ వాగ్వాదానికి దిగారు అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ని బిఆర్ఎస్ నాయకులు తీసివేయడంతో చిన్న గొడవ కాస్త పెద్దగా మారింది కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్ నాయకులు పర్శ హనుమాన్లు తిరుపతితో బిఆర్ఎస్ నాయకులు లింగం యాదవ్ వెంకట యాదవ్ పాపగారి వెంకట స్వామి గౌడ్ లకు మాట మాట పెరిగి కొట్టుకునే స్థాయికి దారితీసింది సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై ప్రేమానందం గొడవ సర్దుబాటు చేసి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ పట్టణ అధ్యక్షులు వెంకట్ యాదవ్ నాయకులు లింగం యాదవ్ లను పోలీస్ స్టేషన్ కు తరలించారు

# కానిస్టేబుల్ కు ఘన సన్మానం..

**- అభయ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో...**

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17.కోటగిరి మండల కేంద్రంలోని అమ్మ అనాథాశ్రమంలో ఉంటూ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించటం గొప్పవిషయంఅభయహస్తం ఫౌండషన్ నిర్వాహకులు బర్ల మధుకర్ పేర్కొన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన లక్ష్మణ్‌కు బుధవారం నాడు ఘన సన్మానంగా సన్మానిచ్చారు. ఇటీవల వెలువడ్డ కానిస్టేబుల్ ఫలితాల్లో కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించిన ఆశ్రమ విద్యార్థి లక్ష్మణ్ ను అభయహస్తం ఫౌండేషన్ నిర్వాహకులు బర్ల మధుకర్ దంపతులు కలిసి శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా బర్ల మధుకర్ మాట్లాడుతూ....ఆశ్రమంలో ఉంటూ కసితో,పట్టుదలతో చదివి కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించటం చాలా గొప్ప విషయమన్నారు. చదువు అనే ఆయుధంతో మన భవిష్యత్తును ఎలా అందంగా తీర్చి దిద్దవచ్చో లక్ష్మణ్ జీవితమే ఉదాహరణ అని చెప్పారు. మన విజయానికి మన పరిస్థితులు ఏమాత్రం అడ్డు పడవని మనం ఏ చోట ఉన్నా జీవితంలో ఆత్మ స్థైర్యంతో నిలబడి ఓ లక్ష్యం పెట్టుకుని



పనిచేస్తే తప్పకుండా విజయం సాధించగలమన్నారు. లక్ష్మణ్ జీవితం ఎందరో యుకులకు మార్గదర్శకంగా నిలుస్తుందని నేటి యుకులంతా లక్ష్మణ్ ను ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మాజీ సర్పంచ్ స్వరూప,హస్కుల విజయ్,గంగాధర్,చిత్తరి నరేందర్,ఇందూర్ సాయి,పాకాల శివ,సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమావేశం

**- ఎంపీడీవో కొండా లక్ష్మణ్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 17 :-ఇచ్చోడ మండలం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో గురువారం రోజున ఎంపీడీవో కొండా లక్ష్మణ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారిని గుర్తించి వారికి కచ్చితంగా ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షల దశల వారీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందులో ఎలాంటి లొసుగులు జరగకుండా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు చర్యలు చేపట్టాలని తెలిపారు .



# గంజాయి కేసులో నిందితులను అరెస్ట్ చేసిన సీఐ భీమేష్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 17 నేరడిగొండ మండలకేంద్రంలోని కుంటాల ఎక్స్ రోడ్డు వద్ద ఒక వ్యక్తి గంజాయి సేవిస్తున్నాడన్న సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికెళ్లి గంజాయి తోపాటు యువకున్ని పట్టుకన్నారు. ఇచ్చోడ సీఐ భీమేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలకేంద్రానికి చెందిన బత్తుల కిరణ్ అనే 20 ఏండ్ల యువకుడు గంజాయి సేవిస్తున్నాడన్న సమాచారం అందింది. అయితే అక్కడికెళ్ళి కిరణ్ ను సోదా చేయగా, అతని వద్ద నుండి 180 గ్రాముల గంజాయి లభ్యం అయ్యింది. యువకున్ని విచారించగా, మండలంలోని ధంస నాయక్ తాండకు చెందిన పెందుర్ లచ్చు అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసానని తెలిపాడు. వెంటనే లచ్చును అదుపులో తీసుకొని, సోదా చేయగా, తను పంట పొలంలో అంతర్గత పంటగా గంజాయి సాగు చేశానని



ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి 290 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని, ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.ం

# నంబాల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రేమ్ చందు


తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17 దండేపల్లి దండేపల్లి మండలంలోని నంబాల,వెల్గనూర్,గూడెం, గ్రామాల లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేసిన లక్షెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చందు ఏపీఎం బ్రహ్మయ్య సీసీ కొమురవెల్లి వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వరి ధాన్యమును తూకం వేగవంతం చేయాలని తెలిపారు మరియు వర్షాలకు రైతులు వరి ధాన్యమును తడవకుండా కాపాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపతి పుష్పలత.గాజుల సత్తయ్య గౌడ్.గోపతి రాకేష్. గోపతి కిషన్. సిసి కొమరవెల్లి. శనిగారపు అంజలి. చొప్పదండి రాయ మల్లమ్మ .పెట్టం కళ్యాణి.



రైతులు స్వయం సహాయక సంఘాల సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,,

# అక్రమంగా మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చిన దేశిదారును విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 17 :- ఆదిలాబాద్ జిల్లా తాంసిమండలంలోని లింగుగూడ గ్రామంలో అక్రమంగా మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చిన దేశిదారును విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆదిలాబాద్ సీఐ రేండ్ల విజేందర్ తెలియజేశారు. ఈనెల 16న రాత్రి ఆదిలాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ కు తరలించిన వారి వివరాలను వెల్లడించారు. లింగ గూడ గ్రామానికి చెందిన ఆత్రం దేవరావుతో పాటు టేకం బర్కత్ రావులు రూ.10 వేల విలువ చేసే 90 మిల్లీ లీటర్ల పరిమాణం గల 280 దేశి దారు మద్యం సీసాలను మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చారన్నారు.వీటిని లింగగూడెం గ్రామంలో రాత్రి విక్రయిస్తున్న సమయంలో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారని తెలియజేశారు. సదరు వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు వారు పేర్కొన్నారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది హనుమంతు శ్రీధర్ పాల్గొన్నారు. కాగా ఎవరైనా



దేశి దారు లేదా నాటు సారా విక్రయాలు చేసినట్లయితే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రైన్ల విజేందర్ తెలిపారు.

# అనాధ శవానికి అంత్యక్రియలు...

బోథ్, ఏప్రిల్ 17,తెలంగాణ పత్రిక బోథ్ మండలం కొత్తపల్లి గ్రామం కి చెందిన మాడవి జల్లు (60) సం, ఇచ్చోడ మండల కేంద్రంలో బిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే బుధవారం రాత్రి ఆకస్మాత్తుగా చనిపోయాడు.పోలీసులు మృత దేహం నీ పోస్టుమార్టం నిమిత్తం బోథ్ ఆసుపత్రి కి తీసుకొని వచ్చారు. మృతుని బంధువులు ఎవరు రాకపోవడం తో మృతదేహం ను ఇచ్చోడ కి చెందిన రిపోటర్ కొత్తూరు లక్ష్మణ్



మానవత దృకథం తో మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొడప నగేష్, ఇచ్చోడ మండల వైస్ ఎంపీపీ కోడప జైలజ (జాక్) కి సమాచారం అందించారు.గురువారం వారు వచ్చి దగ్గర ఉండి మృత దేహం పోస్ట్ మార్టం చేయించి, జేసీబీ సహాయం తో తోవ్వి శవంను పుడ్చడం జరిగింది. మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ సహకారం తో అంత్యక్రియలు పూర్తి చేసారు.

# మహిళా సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

**- పిడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్**

బోథ్, ఏప్రిల్ 17,తెలంగాణ పత్రికఆదిలాబాద్ జిల్లాలో ఆడిట్ సీఆర్పీలకు రెండు రోజుల శిక్షణఆదిలాబాద్ జిల్లా టీటీడీసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్ ఆడిట్ సీఆర్పీలతో మాట్లాడారు. మహిళా స్వయం సహాయక సంఘాల పుస్తకాలను పారదర్శకంగా ఆడిట్ చేయాలని సూచించారు. సంఘాల బలోపేతానికి ప్రభుత్వ పథకాలు, రుణాలపై అవగాహన కల్పించాలని హితవు పలికారు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పిడి డిఆర్డిఓ రాథోడ్ రవీందర్ ఆడిట్ సీఆర్పీలకు మార్గనిర్దేశనం చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల పుస్తకాల ఆడిట్‌ను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి అని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో మహిళా సంఘాలు సరైన విధంగా పుస్తకాలు నిర్వహించకపోవడం వల్ల అవినీతికి అవకాశాలు పెరుగుతాయని, మీలాంటి శిక్షణ పొందిన సీఆర్పీలు సంఘాల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి సంఘానికి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, పంచ సూత్రాలు, బ్యాంకు లావాదేవీలు, రుణాల చెల్లింపు, వడ్డీ లేని రుణాలు, పీఎంఈజీపి, పీఎం ఎఫ్ఎంఈ వంటి పథకాలపై అవగాహన కల్పించాలన్నారు.మహిళలు తమ పేదరికాన్ని అధిగమించేందుకు ఈ సమాచారంతో శక్తివంతులయ్యేలా చూడాలని, క్షేత్రస్థాయిలో జరిగిన లావాదేవీలపై





సరిగా అవగాహన కలిగి సమగ్ర ఆడిట్ నిర్వహించాలన్నారు. మీరు సరైన పనితీరుతో రాణిస్తే భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో కూడా అవకాశాలు పొందగలరని రాథోడ్ చెప్పారు.ఈ శిక్షణలో డిఆర్డిఏ అడిషనల్ ఏపీడీ జాదవ్ గోవిందరావు, ఫైనాన్స్ డీపీఎం బాదావత్ నరేందర్, ఆడిట్ సిబిఐ ఎడిటర్లు గంగాధర్, రాజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు. 17 మండలాల నుంచి వచ్చిన సీఆర్పీలు చివరి రోజు శిక్షణలో భాగస్వాములయ్యారు.

# కాప్రా డివిజన్ లో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం..

**- ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రికకాప్రా ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ధర్మకర్తలు, గురువారం ప్రమాణ స్వీకారం చేశారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తలుగా పొట్టు బాబురావు , పడమటి మల్లారెడ్డి , గుడి సత్యనారాయణ, ఉప్పల వినోద్ కుమార్,ఊర్ల శ్రీధర్ రెడ్డి,బాపది నరేందర్ గౌడ్ ,ప్రమాణ స్వీకారం చేయించారుఈ కార్యక్రమం లో దేవాలయ ఈఓ కృష్ణమాచారి,ఇన్స్పెక్టర్ ప్రణీత్, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి,డివిజన్ అధ్యక్షులు నాగ శేషు,మాజీ కార్పొరేటర్లు



సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి,పావని రెడ్డి,,అంజి రెడ్డి రాఘవ రెడ్డి,కాశెట్టి ప్రసాద్,పెద్ది నాగరాజ్ ,పెద్ది శ్రీనివాస్ ,నాగరాజు భూపాల్ రెడ్డి,అజీజ్ పాల్గొన్నారు

# సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ కేసులను తక్షణమే ఎత్తి వేయాలి

**- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి డిమాండ్,**


**- ఈడీ కార్యాలయం ముందు భారీ ధర్నా,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక) నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్ గాంధీలపై ఈడీ తప్పుడు కేసు నమోదు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మోదీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి, రాజకీయ దృష్టికోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై అక్రమంగా ఈడి కేసులు నమోదు చేయడాన్ని ఖండిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు గురువారం హైదరాబాద్ లోని ఈడి కార్యాలయాన్ని ముట్టడించారు. ఉప్పల్ నియోజకవర్గం నుంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముట్టడికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తప్పుడు కేసు నమోదు చేశారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టుబడులు పెడితే మనీలాండరింగ్ ఎలా




అవుతుందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అమలు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేకే ఈడీ చార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ పేర్లను మోదీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిట్రిక్స్‌కు పాల్పడుతోందని విమర్శించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌గాంధీల పేర్లను ఈడీ చార్జిషీట్‌లో నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు




**- కార్పొరేటర్ బన్నాల**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 17 (తెలంగాణ పత్రికచిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది,డివిజన్లోని చిల్కానగర్ యాదగిరి రేషన్ షాప్ వీధిలో లో స్టాం వాటర్ డ్రైన్స్ మరియు సిసి రోడ్ల కొరకు చిల్కానగర్ మరల మైసమ్మ ఆలయం,మర్రిచెట్టు బొడ్రాయి ప్రాంతంలో స్టాం వాటర్ డ్రైన్ మరియు సిసి రోడ్ల కొరకు సాయిరాం నగర్ కాలనీలో, శ్రీనగర్ కాలనీ ధర్మపురి కాలనీ, రాఘవేందర్ నగర్ కాలనీలో స్టాం వాటర్ డ్రైన్ మరియు సిసి రోడ్ల కొరకు బీరప్ప గడ్డ లక్ష్మీ నరసింహ టెంపుల్ ఆలయం ఎదురుగా, లైబ్రరీ ఎదురుగా, రామాలయం వీధిలో పలు స్టాం వాటర్ డ్రైన్ ల కు మరియు సిసి రోడ్ల కువెంటనే నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం వెనకాల మున్సిపల్ మైదానంలో విషాతాత్ ఎన్క్లేవ్, హైకోర్టు కాలనీ ,అజ్మత్ నగర్, ఆదర్శనగర్ గ్రౌండ్లో, చిల్కానగర్ గుట్ట పైన, బీరప్ప గడ్డ ప్రాంతంలో ఓపెన్ జిమ్ లు ఏర్పాటుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది.జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ పైన వివరించిన అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ఒపిఎస్ పునరుద్ధరణ కోసం పోరాడదాం

గత ఆగస్టులో కేంద్ర మంత్రి వర్గ సమావేశం ఏకీకృత పెన్షన్ పథకాన్ని (యూనిఫైడ్ ఫెన్షన్ స్కీం-యు.పి.ఎస్)ను అమలు చెయ్యాలని తీర్మానించింది. అప్పట్లోనే సిఐటియు ఇది 'మోసపూరిత పథకం' అని విస్పష్టంగా ప్రకటించింది. 2025 జనవరి 25వ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన యు.పి.ఎస్ గెజిట్ నోటిఫికేషన్‌ను పరిశీలిస్తే సిఐటియు నాడు చేసిన ప్రకటన అక్షర సత్యమని రుజువయ్యింది. తాజా గెజిట్ నోటిఫికేషన్‌లోని రెగ్యులేషన్లు చదివితే ఈ పథకం ఎంత మోసపూరితమైనదో అర్థమవుతుంది. ఈ పథకం పూర్తిగా 'స్వయం నిధుల'తో ఏర్పాటవుతుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

**- మందుముల పరమేశ్వర్‌రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 17 (నితెలంగాణ పత్రిక సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జి సౌజన్య 32 వేలు,శ్రీలక్ష్మి 24 వేలు వీరయ్య 45 వేలు ఎస్.కె మదర్ భాష 60 వేలు, చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజవర్గం డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బజాజ్ జగన్నాథ్ గౌడ్, ఆకిటి ఆగం రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, రామంతపూర్ డివిజన్



వర్కింగ్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, బకరం అరుణ్,ఢిల్లీ రాజశేఖర్ రెడ్డి, సత్యనారాయణ ముదిరాజ్, నక్క మల్లి గౌడ్,కుమార్, ప్రశాంత్, రంగుల శేఖర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను తన కూతురు పెళ్లికి ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఏప్రిల్ 17 ( తెలంగాణ పత్రిక ) ఏప్రిల్ 20వ తేదీ ఆదివారం తన కూతురు వివాహానికి రావాల్సిందిగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ( కేటీర్) ను బంజారా హిల్స్ నంది నగర్ లోని వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక నీ అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



# శివాలయ శుభ్రతలో బీజేపీ చొరవ - "గావ్ చలో - బస్తీ చలో"లో భాగంగా సేవా కార్యక్రమం





**- శివాలయం వద్ద శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు**
**- ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొంటున్న బీజేపీ షాద్‌నగఇంచార్జ్ అందే బాబయ్య**
**- శివాలయం ప్రాంగణంలో శుద్ధి కార్యక్రమం నిర్వహిస్తున్న బీజేపీ కార్యకర్తలు**

కొందుర్గ్, ఏప్రిల్ 17:తెలంగాణ పత్రికబీజేపీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న "గావ్ చలో %-% బస్తీ చలో" కార్యక్రమం కింద కొందుర్గ్ మండల కేంద్రంలో శివాలయ శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమానికి బీజేపీ షాద్‌నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య స్వయంగా నేతృత్వం వహించారు.శివాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచేందుకు కార్యకర్తలు కలిసి గుడిని ఊడ్చి, నీళ్లు పోసి శుద్ధి చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తి శ్రద్ధలతో శివుణ్ణి ఆరాధించారు.ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ "సేవా ధర్మమే బీజేపీ ధ్యేయం. దేవస్థానాలను శుభ్రంగా ఉంచడమే కాదు, మన సంస్కృతి పట్ల గౌరవాన్ని ప్రజల్లో నాటే ప్రయత్నమే ఈ కార్యక్రమం లక్ష్యం," అన్నారు.అలాగే, బీజేపీ యువ నాయకుడు ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ %-%ఇలాంటి కార్యక్రమాలు యువతలో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయి. సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తు చేస్తాయి. సేవే మాతోని తత్వంగా బీజేపీ ముందుకు సాగుతోంది," అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కొందుర్గ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఈసరి సత్యం, బోయ శంకర్, కొమరబండ శ్రీశైలం, బోయ కురుమయ్య, యాదగిరి, అర్జున్ మంగలి యాదయ్య, కందికమ్ముల లక్ష్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, పార్టీ కార్యకర్తల నిబద్ధతను ప్రశంసించారు. "శుభ్రతతో పాటు సాంస్కృతిక పునరుత్థానం కోసం బీజేపీ నాయకత్వం నడుం బిగించిందన్న విషయం స్పష్టంగా కనిపిస్తోంది," అని వారు అభిప్రాయపడ్డారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగింపు...

**- బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న వేద పండితులను, గ్రామ పెద్దలను ఘనంగా సన్మానిస్తున్న బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ దంపతులు**
**- ఏక్లాస్ ఖాన్ పేటలో స్వామివారి రథోత్సవానికి హాజరైన భక్తజనం**

కేశంపేట మండలం, ఏక్లాస్ ఖాన్ పేట, ఏప్రిల్ 16(, తెలంగాణ పత్రిక, రాజమోని రవీందర్ గౌడ్)గ్రామ దేవతగా భావించబడే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 12 నుంచి 16వ తేదీ వరకు ఏక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. మహాగణపతి పూజతో ప్రారంభమైన ఉత్సవాలు %-% స్వామివారి ఊరేగింపు, రథోత్సవం, చక్రతీర్థంతో ఘనంగా ముగిశాయి.ఈ ఐదు రోజులపాటు గ్రామం ఆధ్యాత్మికతతో నిండి, వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. గ్రామం అంతటా పండుగ శోభ నెలకొంది.ఈ సందర్భంగా, ఉత్సవాల విజయవంతమైన నిర్వహణలో కీలక పాత్ర పోషించిన వేద పండితులను, దేవాలయ అర్చకులను, గ్రామ పెద్దలను, యువతను బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ దంపతులు ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా వై.



రవీందర్ యాదవ్ మాట్లాడుతూ "ఇలాంటి బ్రహ్మోత్సవాలు గ్రామాల్లో భక్తి భావనను పెంపొందించడమే కాక, మన సంప్రదాయాలను సమర్థవంతంగా భవిష్యత్ తరాలకు అందించే అవకాశంగా నిలుస్తాయి. ప్రతీ యేటా స్వామివారి సేవలో ఈ విధంగానే పాల్గొనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. స్వామివారి ఆశీస్సులతో అందరికి శుభాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను," అని అన్నారు.ఈ వేడుకల్లో భాగంగా భక్తులు, సమీప గ్రామాల ప్రజలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా భక్తి కార్యక్రమాలను ముందుకు నడిపారు. బ్రహ్మోత్సవాల ఘనత పట్ల అందరూ ఆనందం వ్యక్తం చేశారు.

# గాంధీ ఆసుపత్రి లో అమర్ నాథ్ యాత్రికులకు ఫిట్ నెస్ సర్టిఫికెట్ల జారీ

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 17 తెలంగాణ పత్రిక : అమర్ నాథ్ యాత్రకు వెళ్లే వారికి సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో ఫిట్ నెస్ సర్టిఫికెట్లను ఉచితంగా జారీ చేయనున్నట్లు గాంధీ ఆసుపత్రి అధికారులు తెలిపారు. సోమవారం ఏప్రిల్ 21వ తేదీ నుండి ప్రతి సోమ బుధ, శుక్ర వారాలలోఉదయం 10:30 గంటలకు ప్రధాన భవనం,మొదటి అంతస్తులోని మెడికల్ రికార్డ్స్ డిపార్ట్ మెంట్ లో ఈ సర్టిఫికెట్ లుపొందవచ్చు. ఇందుకోసం దరఖాస్తు తో పాటు రక్త పరీక్షలు,ఛాతి ఎక్స్ రే, బ్లడ్ గ్రూపు పరీక్షల రిపోర్ట్ లను తీసుకుని రావాలని, 50 ఏళ్ల వయస్సు పైబడిన వాళ్లు మాత్రం తప్పనిసరిగా రెండు మోకాళ్ళ ఎక్రేలను తీసుకొని రావాలని అధికారులు తెలిపారు.సర్టిఫికెట్ల జారీ కోసం డీఎంఈ పర్యవేక్షణలో డాక్టర్ బి.కిరణ్ (ఆర్థోపెడిక్), డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి (కార్డియాలజీ), డాక్టర్ భానుప్రియ (పల్మానాలజీ), డాక్టర్ కృష్ణ నాయక్ (జనరల్ మెడిసిన్) వైద్యుల బృందం నియమించారని తెలిపారు.

# ఎసిబి వలలో మున్సిపల్ అధికారి

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 17,70 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అధికారి,రూ.70 వేలు లంచం తీసుకుంటూ శేరిలింగంపల్లి జోనల్ మున్సిపల్ కార్యాలయంలో అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ ఏసీబీకి చిక్కారు. శ్రీనివాస్ చార్మినార్ జోన్ ఇన్చార్జిగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. చాంద్రాయణగుట్ట సర్కిల్లో రూ.45 లక్షల మొక్కల కాంట్రాక్టు సంబంధించిన బిల్లులను క్లియర్ చేయడానికి కాంట్రాక్టర్ దగ్గర నుంచి రూ.2,20,000 లంచం డిమాండ్ చచేశారు. రూ.70 వేలు తీసుకుంటూ పట్టుబడ్డారు.



# సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్ పాదయాత్ర

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఏప్రిల్17, శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ బస్తీలలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైనేజీ మరియు పలు సమస్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బస్తిల్లో పలు చోట్ల స్ట్రీట్ లైట్లు లేక చీకట్లో నడవాల్సిన పరిస్థితి నెలకొందని కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి జిఎం బ్రిజేష్, డిజిఎం నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి



రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, గఫర్, సాయికిరణ్ గౌడ్, మహేష్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సత్యనారాయణ, నరసింహ, నర్సింహా రెడ్డి, దస్తగిరి, రజాక్, అలీ, శ్రీనివాస్, అశోక్, రేణు, రమేష్, నాగేశ్వర్రావు, రామకృష్ణ, శేషరావు, ప్రవీణ్, గౌతమ్, గిరిజ, లక్ష్మి, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి నిలయంలో ప్రపంచ హెరిటేజ్ దినోత్సవ వేడుకలు







సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 17 తెలంగాణ పత్రిక : బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ప్రపంచ హెరిటేజ్ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ఈఆర్ వేద కుమార్ మణికొండ, ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ విభాగం అధికారి మధువొటేరి,రెయిన్ వాటర్ ప్రాజెక్టు వ్యవస్థాపకురాలు కల్పనా రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.భారతదేశం సాంస్కృతిక వారసత్వంతో పాటు సాంస్కృతిక విలువలపై ర్యాలీ లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశం యొక్క సాంస్కృతిక వారసత్వం సమిష్టి ప్రయోజనాలను ప్రోత్సహించాలని సూచించారు. తరతరాలుగా సాంస్కృతిక నిశ్చితార్థాన్ని ప్రోత్సహించే శక్తివంతమైన సాంస్కృతిక కేంద్రాలుగా మార్చాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ పాఠశాలలు,కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి నిలయం సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



శంషాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 17 తెలంగాణ పత్రిక..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పెద్ద షాపూర్ గ్రామ పరిధిలో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలియజేసిన వివరాల ప్రకారం ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన రౌతు బిందు గురువారం నాడు తనకు ఎగ్జామ్ ఉండడంతో తన భర్తతో కలిసి ఎగ్జామ్ రాయడానికి మొయినాబాద్ భాస్కర కాలేజీకి వెళ్లి అక్కడ పరీక్ష ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ మార్గమధ్యంలో మామిడి తోట వద్ద ఆగి మామిడి కాయలను అక్కడ



తీసుకోని తిరిగి వచ్చేటప్పుడు కాంపౌండ్ వాల్ పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ వైరు చేతన్ రెడ్డికి ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు ఇట్టి విషయమై తన భార్య శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతి చెందిన చేతన్ రెడ్డి భౌతికగాయాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

# గాంధీ టీజీజీడీఏ జనరల్ కౌన్సిల్ మెంబర్ పోస్టులకు ఎన్నికలు

**- విజయం సాధించిన డాక్టర్ సుభోద్,డాక్టర్ రాజేశ్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 17 తెలంగాణ పత్రిక : తెలంగాణ ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ (టీజీజీడీఏ) సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి యూనిట్ లో ఇటీవల ఖాళీ అయిన రెండు జనరల్ కౌన్సిల్ మెంబర్ (ఒకటి ప్రొఫెసర్ క్యాడర్, మరొకటి అసోసియేట్/అసిస్టెంట్ ప్రొఫెసర్ క్యాడర్ ) పోస్టులకు గురువారం గాంధీ ఆసుపత్రిలో ఎన్నికలు జరిగాయి. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగ్గా, సాయంత్రం ఐదు గంటలకు ఓట్ల లెక్కింపు పూర్తయింది. విజేతలుగా డాక్టర్ సుబోధ్, డాక్టర్రాజేశ్ :ప్రొఫెసర్ క్యాడర్ జనరల్ కౌన్సిల్ మెంబర్ పోస్టు కోసం డాక్టర్ సుబోధ్, డాక్టర్ కృపాల్ సింగ్ లు పోటీపడగా,ప్లాస్టిక్ సర్జరీ డిపార్ట్ మెంట్ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ సుభోద్ విజయం గెలుపొందారు.అసోసియేట్/అసిస్టెంట్ ప్రొఫెసర్ క్యాడర్ జనరల్ కౌన్సిల్ మెంబర్ పోస్టుకు డాక్టర్స్ రాజేశ్,కళ్యాణచక్రవర్తి,కృష్ణానాయక్, లక్ష్మీకాంత్ రెడ్డిలు పోటీ



పడగా,జనరల్ సర్జరీ డాక్టర్ రాజేశ్ గెలిచినట్లు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన డాక్టర్.ఆవుల మురళీధర్ ప్రకటించారు గాంధీ టీజీజీడీఏ గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ భూపేందర్ సింగ్ రాథోడ్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరగ్గా సెక్రటరీ డాక్టర్ అబ్బయ్య, ట్రెజరర్ డాక్టర్ రవి లు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన డాక్టర్ సుభోద్, డాక్టర్ రాజేశ్ లను పలువురు డాక్టర్లు అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు..